ANDHRA BHOOMI SECUNDERABAD Phone No 74003

ఉదయం ★★ Regd: A-394.

ఆంధ్రభూమి

ఎడిటర్ గోరాశాస్త్రి

ఆంధ్ర భూమి చందా రేట్లు

	పోనుద్వారా	స్థానికంగా
సంవత్సరానికి	రు 28-00	రు 23-00
అర్ధ సంవత్సరానికి	రు 15-00	రు. 12-00
మూడు నెలలకు	రు. 8-00	రు 6-20
నెలకు	రు 2-85	రు 2-50

ఆంధ్ర భూమి ప్రకటన రేట్లు

క్లాజియర్ 99 అం॥ వరకు		
కంట్రాక్టు	కాలం అం॥ 13	4-00
100 అం. 12 నెలలు	,,	3-00
కంపెనీలు, సెండరు, కోర్టు వోటీలు	,,	6-00
కంపెనీ అధ్యక్షోపన్యాసాలు	,,	4-00

సంపుటి 2 సంచిక 142 ★ సికిందరాబాద్ 6 3 1962 మంగళవారం ★ 6 పేజీలు: 7 నయా పైసలు

110278

పరస్పర సంప్రతింపులద్వారా కాశ్మీర్ సమస్య పరిష్కారానికి కృషి

ఆంధ్ర ప్రదేశ్ అసెంబ్లీ రద్దు

గవర్నర్ ఉత్తర్వు

హైదరాబాద్ మార్చి 5

ఆంధ్ర ప్రదేశ్ అసెంబ్లీని రద్దు చేస్తూ గవర్నరు ఆదేశించారు.

ఇక ఈ ఎన్నికలలో గెలుపొందిన అభ్యర్థులను ఎలక్షన్ కమీషనర్ అధికార పూర్వకంగా ప్రకటిస్తారు.

జనరల్ ఎన్నికల ఆఖరి ఘట్టం

మణిపూర్ లో నేడే పోలింగ్

ఇంఫాల్, మార్చి 5

మూడవ సాధారణ ఎన్నికలలో చాటుగల పర్యాయం ఆఖరు సారిగా కేంద్ర పాలిత ప్రాంతమైనమణిపూర్ లో రేపే పోలింగ్ జరుగుతుంది.

రెండు పార్లమెంటరీ నియోజక వర్గాలు కేంద్రప్రాంతంలోని 19 నియోజక వర్గాలు 2,68,101 మంది వోటర్లు తమ వోటుహక్కును వినియోగించుకోనున్నారు.

రెండు పార్లమెంటు నియోజక వర్గాలలో కాంగ్రెస్, కమ్యూనిస్టు, సోషలిస్టు అభ్యర్థులలో కలుపుకొని మొత్తం 32మంది పోటీచేస్తున్నారు.

కేంద్ర ప్రాంతంలోని 19 కాన్సిల్ నియోజక వర్గంనుండి 126 మంది అభ్యర్థులు పోటీచేస్తున్నారు. వారిలో కాంగ్రెస్ 19 సోషలిస్టు 13, కమ్యూనిస్టు 19 ప్రజాసోషలిస్టుపార్టీ 11, ఇండిపెండెట్లు 64 ఉన్నారు.

అమెరికా, బ్రిటన్ల అణ్వస్త్ర పరీక్షలు

జపాన్ నిరసన

టోకియో, మార్చి 5

అణ్వస్త్ర పరీక్షలను పునః ప్రారంభించాలని అమెరికా, బ్రిటన్ లు నిర్ణయించి నందుకు జపాన్ నిరసన తెలిపింది

ఈ నిరసన విశాఖాలను జపాన్ విదేశాంగ మంత్రి కొసాకా నేటి మధ్యాహ్నం అమెరికా, బ్రిటన్ రాయబారులకు అందజేశారు.

అమెరికా పసిఫిక్ సముద్రంలోని క్రిస్మస్ దీవిలో వాతావరణంలో జరుపనున్న అణు పరీక్షలవల్ల జపాన్ జాలరులకు ఏదైనా అపాయం జరిగితే, అందుకు నష్ట పరిహారం చెల్లించవలసి ఉంటుందనికూడా ఈ పత్రంలో హెచ్చరించ బడింది.

కరాచీ అధికార వర్గాల ప్రకటన

కరాచి. మార్చి 5

అధినాయకస్థాయిలో కాక ఇతరస్థాయిలో కాశ్మీర్ సమస్యపై భారత. పాకిస్తాన్ ఉభయపక్షాలు సంప్రదింపులు కొనసాగించడానికి అనువైన పరిస్థితులపై పరిశీలనలు జరుగుతున్నట్టు అధికార వర్గాలద్వారా నేడిక్కడ తెలియవచ్చింది.

భారతదేశం సందర్శించ వలసిందని రెండవ పర్యాయం ప్రధాని చేసిన ఆహ్వానాన్ని అయూబ్‌కు అందజేసిన అనంతరం రెండురోజులలోగా పాకిస్తాన్‌లో ఇండియన్ హైకమీషనర్ శ్రీ రాజేశ్వరదయాల్ కరాచీ ప్రభుత్వ విదేశాంగ మంత్రి మంజూర్ ఖాదిర్‌తో సమావేశ మయ్యారు. ఈ సమావేశంలోని అంతరార్థం అదేనని భావిస్తున్నాను. అధికార మంత్రి వర్గాల స్థాయిలో ఉన్నతస్థాయిలో సంప్రదింపులు జరగాలనే సమస్యపై పాకిస్తాన్ వైఖరి గాంభీర్యమైన అనంతరం, మరో పర్యాయం శ్రీ రాజేశ్వర్ దయాల్ ఖాదిర్‌ను కలువవచ్చు. ఈ సమావేసం ఒకవారంరోజుల లోపుగానే సంభవమని భావిస్తున్నారు.

భద్రతామండలిలో ఈ సమస్య పరిష్కారం కాకుండా ఉండేందుకై తిరిగి అయూబ్‌ను ఆహ్వానించే ఎత్తును భారత దేశం పన్నినదనే అభిప్రాయాన్ని అభిజ్ఞవర్గాలవారు ఖండించారు.

సమితిలో మరోపర్యాయం ఈ సమస్య చర్చకు వస్తుందేమోనన్నభయం భారతదేశానికి అవసరంలేదని సమస్యా పరిష్కారంలో ఇంకా విలంబనం జరుగుతుందేమోననీ, ఉభయదేశాల సంబంధాలకూ మరింత విఘాతం ఏర్పడుతుందేమోనని మాత్రమే ఇండియా భయపడుతున్నట్టు ఈ వర్గాలవారుఅన్నారు.

డ్రైవర్ లేకుండానే నడిచే రైళ్ళు

మాస్కో, మార్చి 5

మాస్కో భూగర్భ రైల్వేలో డ్రైవరు లేకుండానే ఒక రైలు నడ్పుబడుతున్నది. బండిని నడపటానికి ఎలక్ట్రానిక్ కంప్యూటింగ్ యంత్రం ఉపయోగింపబడుతున్నది.

మాస్కో భూగర్భ రైల్వే అధ్యక్షుడు అలెగ్జాండర్ నోవాఖత్స్కీ యీవిషయాన్ని తెలియజేస్తూ ముందుగా ప్రయాణికులు లేనిబండి డ్రైవర్ లేకుండా నడ్పుబడిందని చెప్పారు. బండిని ఎలక్ట్రానిక్ యంత్రం అనుకున్న గమ్యానికి ఉద్దేశించిన చోట్ల ఆపుతూ సక్రమంగా నడిపింది.

శ్రీ థానుపిళ్ళే ఆరోగ్యం

ఆందోళన చెందనవసరంలేదని డాక్టర్ల ప్రకటన

త్రిచూర్, మార్చి 5

రాయి దెబ్బతగిలిన ఫలితంగా కొమ్ముపై గాయానికి గురయిన కేరళ ముఖ్యమంత్రి శ్రీ పట్టం థాను పిళ్ళాకు నేటి మధ్యాహ్నం జిల్లా ఆసుపత్రిలో ఎక్స్-రే తీశారు.

ఆందోళనపడవలసిన అవసరం లేదని డాక్టర్లు తెలిపారు.

లెజిస్లేచర్ కాంగ్రెస్‌పార్టీ విచారం

కేరళ లెజిస్లేచర్ కాంగ్రెస్‌పార్టీ నేడు సమావేశమై ఈ దుర్ఘటన పట్ల విచారం ప్రకటించింది.

ఈ దుష్కార్యకు పాల్పడ్డవారిపై తీవ్రమైన చర్యలు తీసుకోవాలని ప్రభుత్వాన్ని అభ్యర్థించారు

ఈ సమావేశానికి ఉప ముఖ్యమంత్రి శ్రీ ఆర్. శంకర్ అధ్యక్షత వహించారు.

విభేదాలను విస్మరించి అభ్యుదయం కోసం కృషి చేయాలి

కాంగ్రెస్ వాదులకు మొరార్జీ హితవు

అహమ్మదాబాద్, మార్చి 5

విదేశాలను విడనాడి ప్రజాభ్యుదయానికి ఐక్యతతో కృషి చేయాలని గుజరాత్ కాంగ్రెస్ వారికి కేంద్ర ఆర్థిక మంత్రి శ్రీ మొరార్జీ దేశాయ్ ఉద్బోధించారు.

బయటి ప్రమాదమేమీ లేకున్నప్పటికీ సంస్థలో అంతః కలహాలే తనకు చాలా బాధ కలిగిస్తున్నాయని ప్రదేశ్ కాంగ్రెస్ సర్వసభ్య సమావేశంలో ప్రసంగిస్తూ శ్రీ దేశాయ్ అన్నారు.



రాష్ట్ర వ్యవసాయ మంత్రి శ్రీ యన్. రామచంద్రారెడ్డి నాల్గవ దక్షిణ ప్రాంత భూసార పరీక్షకుల సమావేశాన్ని ప్రారంభిస్తున్న దృశ్యం

అధికోత్పత్తికి సాంద్ర వ్యవసాయమే మార్గం

భూసార పరీక్షకుల సమావేశాన్ని ప్రారంభిస్తూ రాష్ట్రమంత్రి శ్రీ యన్. రామచంద్రారెడ్డి అభిభాషణ

హైదరాబాదు, మార్చి 5

ప్రాంతీయ భూసార రక్షణ శాఖోద్యోగుల సమావేశం హైదరాబాదులో నేడు ప్రారంభమైనది. వ్యవసాయశాఖా మంత్రి శ్రీ ఎన్. రామచంద్రారెడ్డి ఈ సమావేశాన్ని ప్రారంభించారు ఈసమావేశానికి మద్రాస్, మైసూరు, కేరళ మహారాష్ట్ర, గుజరాత్ రాష్ట్రాల ప్రతినిధులు, డా॥ గిల్‌బర్డ్ ఆర్‌మేరు, డా॥ రాయ్ ఎల్, డొనాహు మున్నగు వారు హాజరయ్యారు

ఆహార పదార్థాల అభివృద్ధికి యీ సమావేశం చాలా తోడ్పడుతుంది. వ్యవసాయదారులకు చాపలిసి ఎరువు మున్నగు విషయాలలో ప్రభుత్వం తీసుకుంటున్న విధానాలు తెలపడం ప్రభుత్వం చేసే రదుపాయాలను వారు పొందే మార్గాలను చెప్పి, అవి పంటల అభివృద్ధికి తోడ్పడేట్టు చూడడం చాలా అవసరమని. ఖ్వార్ లోనే పశ్చిమ గోదావరి జిల్లాలో పోర్టు వ్యవస్థాపకులతో భూసార పరిపాలనా కేంద్రం స్థాపించవచ్చునని శ్రీ రామచంద్రారెడ్డి చెప్పారు

ఇంకా - రాష్ట్ర ప్రదేశాలలో పొగాకు పంటలు సక్రమంగా పూపొందటం లేదని, భూసార విషయాలు తెలుసుకోకుండా యిటువంటి పంటలు వేయడంవలన నష్టం వాటిల్లు నుందని అంటుకు, ఏషంట ఎండిపోవడాని కైనా ముందుగా ఆ భూసార విషయాలు ఆమూలాగ్రంగా తెలుసుకోవడం అత్యవసరమనీ, అట్టి అవకాశాన్ని ప్రభుత్వం ఏర్పాటు చేస్తోందని వీటిని రైతులు సద్వినియోగం చేసుకుంటారని ఆశిస్తున్నామని శ్రీ మంత్రి తెలియజేశారు

దేశం మొత్తంమీద యిటువంటివి 24 కేంద్రాలు ప్రభుత్వంవారు పెట్టారని అందులో మూడు యీ రాష్ట్రంలో వున్నాయని వ్యవసాయశాఖ డైరెక్టరు శ్రీ విశ్వనాథరెడ్డి చెప్పారు.

దక్షిణాది రాష్ట్రాలలోని కేంద్రాల అభివృద్ధిని గూర్చి డా॥ యస్. పి. దత్తా వివరించారు

తాజావార్తలు

అల్జీర్స్, మార్చి 5

అల్జీరియాలో 5 వేల మంది యూరోపియన్ ప్రదర్శకులకు, పోలీసులకు నేడు జరిగిన కొట్లాటలో పెక్కుమంది మరణించినట్టు తెలుస్తున్నది.

అల్జీర్స్‌లో 200 పైగా బాంబు పేలుళ్ళు

17 మంది యూరోపియనుల అరెస్టు

అల్జీర్స్, మార్చి 5

అల్జీరియాలో నేటి ఉదయం 200 పైగా బాంబులు పేలాయి. ఈ సందర్భంలో 17 మంది యూరోపియనులను అరెస్టు చేశారు.

పోలీసులపై కాల్పులు జరపబడినవి నన్నంచేసిన సందర్భంలో 13 మందిని అరెస్టుచేశారు. ఉదయమువారు పెట్రోలు బాంబులతో పోలీసులపై కాల్పులు జరపగా అవి పోలీసులకు తగిలకుండా మొదటి వారులో వారికి తగిలాయి.

గాంబుల ప్రయోగ ప్రాంతంలోని ముస్లిం మహిళలు గంట పైకప్పులపైకి ఎక్కి గందరగోళాన్ని యూరోపియనులు వారలకు కేకలు "పిపు,పిపు" అని అరిచారు. పురుషులు యూరోపియన్ కారులపై కాల్పులు జరిపారు

రహస్య సైనికోద్యమం దాగుడిమూతల్ముస్లిం గృహంలోకి లాక్కెళ్ళి సరిపెట్టారు కానీ ఎట్టి ప్రాణనష్టమూంభవించలేదు.

కాంగ్రెస్ అధ్యక్షపదవికి తిరిగి శ్రీమతి ఇందిరా గాంధీ?

వచ్చేనెలలో ఢిల్లీలో ఎ. ఐ. సి. సి. సమావేశం ఏర్పాటు సంభవం

న్యూఢిల్లీ మార్చి 5

శ్రీ సంజీవరెడ్డి స్థానే నూతనాధ్యక్షుని ఎన్నికకై, అఖిలభారత కాంగ్రెస్ సంఘసమావేశం వచ్చేనెలలో ఇక్కడ జరుగవచ్చు పార్టీ అధ్యక్షుడు శ్రీ సంజీవరెడ్డి ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి పదవి చేపట్టనున్నందున ఈ ఎన్నికసమస్య ఉత్పన్నమయింది

[illegible] శ్రీ సంజీవరెడ్డి [illegible] హైదరాబాదు [illegible] యత్నాలు [illegible] ఈనెల 8న [illegible] శ్రీమతి ఇందిరాగాంధీ చేపట్టవచ్చునని ఎ.ఐ.సి.సి పర్యవేక్షకులు [illegible] శ్రీమతి ఇందిరాగాంధీ [illegible] కాంగ్రెస్ అధ్యక్షురాలు [illegible] ఉన్నవిషయం పాఠకులకు విదితమే.

నెల్లూరు సమీపంలో యాత్రీకుల వాన్ పడిపోగా ముగ్గురి మృతి

నెల్లూరు, మార్చి 5

శ్రీశైల యాత్రికులు [illegible] వెడుతుండగా నెల్లూరుకు యిరవై అయిదు కిల్లో దూరంలో వున్న [illegible] వద్ద ఆ వ్యాన్ పడిపోగా అయిదుగురు స్త్రీలు, ముగ్గురు పురుషులు [illegible] వారిని సమీపపు కావలి ఆసుపత్రిలో ప్రవేశపెట్టారు అందు [illegible] గాయాలు విపరీతంగా తగలడం వలన [illegible] పోయింది.

వ్యాన్‌లో పదహారు మంది ప్రయాణం చేస్తున్నారు. [illegible] యెక్కువైనందు పాడైపోవడం వలన [illegible] సంభవించింది

ప్రయాణీకులు యాత్రకు వెళ్లడం [illegible] వచ్చేసారు. గాయాలు తగిలినవారు కావలి ఆస్పత్రిలో చికిత్స పొందుతున్నారు.

గోవా డయ్యూ డామన్‌ల పాలనకు ఆర్డినెన్సు జారీ- రాష్ట్రపతి ప్రకటన

న్యూఢిల్లీ, మార్చి 5

కేంద్ర పాలిత ప్రాంతాలై గోవా, డయ్యూ డామన్లలో పాలనా నిర్వహణకు తత్సంబంధమైన వివిధవ్యవహారాలకు అవకాశాన్ని కల్పించే ఒక ఆర్డినెన్సును రాష్ట్రపతి ఈ రోజున జారీచేశారు.

'1962వ సంవత్సరపు గోవా డయ్యూ డామన్ల (పరిపాలన)ఆర్డినెన్స్' అనే పేరుతో దీన్ని పిలుస్తారు. ఈ ఆర్డినెన్సు తక్షణం అమలులోకి వస్తుంది.

ఆర్డినెన్స్ పూర్తి పాఠం

1961 వ సంవత్సరం డిసెంబరు 20వ తేదీన గోవా, డామన్, డయ్యూ ప్రాంతాలను తిరిగిభారత భూభాగంలో విలీనం చేయడం జరిగింది. భారత రాజ్యాంగంలోని ఒకటవ అంశం, మూడవ షెడ్యూలులోని నిబంధనలను అనుసరించి, భారత భూభాగంలో ఆప్రాంతాలు విలీనమైనట్టు ధృవీకృతమైనది

ఇందువల్ల పైపేర్కొన్న ప్రాంతాల పరిపాలనా నిర్వహణకు తగు సదుపాయాలు చేకూర్చడం జరిగింది.

ప్రస్తుతం పార్లమెంటు సమావేశం జరగక పోయినప్పటికీ, వర్తమాన స్థితిగతుల దృష్ట్యా, పరిపాలనా నిర్వహణకు అవశ్యకమైన తక్షణ చర్యకు అధ్యక్షులు పైకొనడం జరిగింది

భారత రాజ్యాంగంలోని 123 అంశం ఒకటవ షెడ్యూలు ప్రకారం నిర్దేశించిన అధికారాన్ని అనుసరించి ఈ క్రింది ఆర్డినెన్సును అధ్యక్షులు జారీ చేశారు

(1) 'గోవా, డామన్, డయ్యూ పరిపాలనా) ఆర్డినెన్స్. 1962' గా ఈ ఆర్డినెన్స్ పిలువబడుతుంది,

(2) తక్షణమే ఈ ఆర్డినెన్స్ అమలులోకి వస్తుంది.

2. ఈ ఆర్డినెన్స్‌లోని పదాలకు నిర్వచనలు.

(ఎ) "పరిపాలన" అనగా గోవా, డామన్, డయ్యూ పరిపాలనా నిర్వాహకుడని అర్థము,

(బి) "నియామకమైన దినము" అనగా 1961, డిసెంబరు 20వ తేదీ.

(సి) "గోవా, డామన్, డయ్యూ" అనగా కేంద్రపాలిత పాంత్రీయయిన గోవా, డామన్, డయ్యూ.

(3) గోవా, డామన్, డయ్యూ ప్రాంతాల పరిపాలనకై మామూలుగా కేంద్ర ప్రభుత్వం ఏమైనా మార్పులు చేసే వరకూ, ఈ ఆర్డినెన్స్ జారీకాక ముందు ఉన్న, మేజిస్ట్రేటు మొదలైన ఉద్యోగాలలో చట్టపరిజ్ఞానం పనిచేస్తున్న వారు తమ తమ ఉద్యోగాలలో కొనసాగుతారు. ప్రస్తుతం పనిచేస్తున్న అధికారం కేంద్ర ప్రభుత్వానికి చెందుతుంది

6. గోవా, డామన్, డయ్యూలకు సంబంధించిన చట్టాలకు భంగకరకాకుండా కోర్టులు తక్కిన అధికారులు చట్టాలను రూపొందించవచ్చు

7. (1) ఈ ఆర్డినెన్స్ అమలులోకి రాకపూర్వంగాని, నిర్దిష్ట దినానంతరంగాని, గోవా డామన్ డయ్యూలలో శాంతి భద్రతలను నెలకొల్పడానికి ప్రభుత్వ నిర్వహణకు పరిపాలకుని ఆదేశాల మేరకు సివిల్, మిలిటరీ అధికారులు, చర్యలు తీసుకోవచ్చు

(2) గోవా, డామన్, డయ్యూలలో ఏ ప్రాంతంలోగాని శాంతి భద్రతలను నెలకొల్పే ఉద్దేశంతోను, ప్రభుత్వాన్ని చక్కగా నిర్వహించే ఉద్దేశంతోనూ పరిపాలకుని ఆదేశాల మేరకు చర్యలు తీసుకునే సివిల్, మిలిటరీ అధికారులపైగాని, తక్కిన అధికారులపైగాని కోర్టులలో సివిల్ క్రిమినల్ సూట్లు దాఖలు చేయకూడదు.

8 (1) ఈ ఆర్డినెన్స్ అమలు జరపడంలోఏదైనా ఇబ్బందులు ఎదురైతే, వాటిని పరిష్కరించేందుకు కేంద్ర ప్రభుత్వం మరికొన్ని ప్రత్యాదనలు చేయవచ్చు

అయితే నిర్దేశిత దినం నుంచి రెండు సంవత్సరాల అనంతరం ఈ ప్రతిపాదనలు చేయరాదు.

(2) పై సెక్షన్ మేరకు జారీ చేసిన వుత్తరువు నిర్దేశించిన తేది అనంతరం వెంటనే అమలులోకి వస్తుంది.

పార్టీ నాయకులుగా తిరిగి ముగ్గురు ముఖ్యమంత్రులు

చవాన్. జీవరాజ్ మెహతా, సుఖాడియా

బొంబాయి, మార్చి 5

మహారాష్ట్ర నూతన లెజిస్లేచర్ కాంగ్రెస్ పార్టీ నాయకుడుగా ముఖ్యమంత్రి శ్రీ వై. బి. చవాన్ నేడిక్కడ జరిగిన సమావేశంలో ఏకగ్రీవంగా ఎన్నికైనారు

త్వరలోనే సాధారణ ఎన్నికలలో రాష్ట్ర అసెంబ్లీకి ఎన్నికైన కాంగ్రెస్ సభ్యులు నేడక్కడ సమావేశమైనారు.

మహారాష్ట్ర ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ అధ్యక్షుడు డాక్టర్ జి. బి. ఖేడ్కార్ శ్రీ చవాన్ నేరు ప్రతిపాదించగా బి.పి.పి.సి. అధ్యక్షుడు శ్రీ బి.యమ్. యాగ్నికే బలపరచారు,

కాన్సిల్ హాలులో జరిగిన ఈ సమావేశానికి మహారాష్ట్ర కమ్యూనిటీ మన్ల శాఖమంత్రి శ్రీ యమ్. యస్. కన్నమేవాలు అధ్యక్షత వహించారు

మహారాష్ట్ర విద్యామంత్రి శ్రీ డి. యస్. దేశాయ్, రెవెన్యూమంత్రి శ్రీ ని. పి పట్నాయక్ లెజిస్లేచర్ కాంగ్రెసుపార్టి ఛీఫ్‌విప్ శ్రీ యస్. వి ఖాదర్కే, తదితర సభ్యులు సమావేశంలో ప్రసంగిస్తూ నాయకుడుగా ఎన్నికైన శ్రీ చవాన్‌ను అభినందించారు

చవాన్ ప్రసంగం

సాధారణ ఎన్నికలలో అభివృద్ధి నిరోధక మతోన్మాదశక్తులు పూర్తిగా చిత్తు అయినవనీ, జనసంఘం, స్వతంత్రపార్టీలకు ఎన్నికలలో జరిగిన శృంగభంగానికి మహారాష్ట్ర గర్వించవచ్చునని ఈ సమావేశంలో ప్రసంగిస్తూ శ్రీ చవాన్ అన్నారు

పార్టీ దసయింటు వర్క్షాప్ జేసిన విశ్వాసానికి తగ్గట్టుగా సర్వశక్తులా కృషిచేయగలనని శ్రీ చవాన్ హామీ ఇచ్చారు.

తన సహచరులలో కొందరి ఓటమి విచారం ప్రకటిస్తూ దేశసేవ చేయటానికి పార్లమెంటరీ రంగ మొక్కటే మార్గం కాదని శ్రీ చవాన్ అన్నారు.

మంత్రివర్గం రాజీనామా

తమ మంత్రివర్గం రాజీనామాను ముఖ్యమంత్రి శ్రీ చవాన్ నేడు రాష్ట్ర గవర్నర్ శ్రీ శ్రీ ప్రకాశకు సమర్పించారు.

నూతన మంత్రివర్గం అధికారాన్ని స్వీకరించేవరకు పరిపాలనను నిర్వహించవలసిందిగా గవర్నర్ కోరగా శ్రీ చవాన్ అంగీకరించారు.

నూతన లెజిస్లేచర్ కాంగ్రెస్ పార్టీ నాయకుడుగా ఎన్నికైన వెంటనే శ్రీ చవాన్ గవర్నర్ నివాసానికి వెళ్ళారు. శ్రీ చవాన్ ఏర్పాటు చేయనున్న నూతన మంత్రివర్గం ఈ వారంలోనే అధికారంలోకి వస్తుంది

మోహన్ లాల్ సుఖాడియా ఎన్నిక

జయపూర్, మార్చి 5

రాజస్థాన్ ముఖ్యమంత్రి శ్రీ మోహన్‌లాల్ సుఖాడియా నూతన కాంగ్రెస్ లెజిస్లేచర్ పార్టీ నాయకుడుగా నేడు ఏకగ్రీవంగా ఎన్నికైనారు.

డాక్టర్ జీవరాజ్ మెహతా ఏకగ్రీవ ఎన్నిక

అహమ్మదాబాద్, మార్చి 5

గుజరాత్ ముఖ్యమంత్రి డాక్టర్ జీవరాజ్ మెహతా కొత్తకాంగ్రెస్ లెజిస్లేచర్ పార్టీ నాయకుడుగా తిరిగి ఏకగ్రీవంగా ఎన్నికైనారు.

విరాయుధీకరణ చర్చలు

బ్రిటన్ అమెరికాల ప్రతిపాదనకు రష్యా సమ్మతి

విదేశాంగ మంత్రుల చర్చలతో జినీవా సమావేశం ప్రారంభం

లండన్, మార్చి 5

జినీవాలో జరుగనున్న నిరాయుధీకరణ సమావేశం విదేశాంగ మంత్రుల స్థాయిలో ప్రారంభం కావలెనన్న అమెరికా బ్రిటన్‌ల ప్రతిపాదనను సోవియట్ యూనియన్ అంగీకరించిందని బ్రిటిష్ ప్రధాని మాక్మిలన్ నేడు ఇక్కడ ప్రకటించారు.

అధినాయకుల సభలో నిరాయుధీకరణ చర్చలు ప్రారంభం చేయాలనే పట్టును రష్యా విడనాడినట్లేనని కూడా శ్రీ మాక్మిలన్ తన ప్రకటనలో పేర్కొన్నారు.

బ్రిటన్, అమెరికా రష్యాల విదేశాంగ మంత్రులు త్వరలోనే తిరివాలో సమావేశం కావాలన్న ప్రతిపాదనను కూడా సోవియట్ యూనియన్ అంగీకరించిందని ఆయన తెలిపారు.

పంచాంగం

మంగళవారం
6—3—1962

శ్రీ ప్లవ సంవత్సర మాఘ బహుళ అమావాస్య సాయంత్రం 4-1 వరకు, శతభిషం పగలు 12-47 వరకు తర్వాత సాయంత్రం 6-23 మొదలు 7-47 వరకు అమావాస్య తిథి.

వ్యాపారస్తులకు — వెండి బంగారాలు మంచి ప్రవృత్తి. నూలు తేనె, నూనె దినుసులు నిలకడ. పసుపు, బెల్లం మంచి. ధాన్యాలు అపరాలు మార్పులుండవు

రైతులకు — మామూలు వ్యవసాయపు పనులు చూసుకొనుట మంచిది. నూతన పనులు ప్రారంభించుటకు మంచిది. కాదు.

మంచి చెడ్డలు — ప్రయాణాలకు, గృహములు మారుటకు, గవర్నమెంటు సంబంధించిన పనులకు, వృత్తి వ్యాపారాలకు, ఇతరులకు హామీలుండుటకు, స్పెక్యులేషన్‌కు మంచిది కాదు. నీటి వల్ల ఎల్లప్పుడు నీటి వల్ల ప్రమాదములు, గాయములు తగులకుండా జాగ్రత్త పడండి.

అదృష్ట సంఖ్యలు -3-8-9

ఆంధ్ర భూమి

మంగళవారం, మార్చి 6 1962

శ్రీ సంజీవరెడ్డిగారి గురుతర బాధ్యత

శ్రీ నీలం సంజీవరెడ్డిగారు నేడు హైదరాబాదు రాకతో, ఎన్నికల అధ్యాయం తరువాతి అధ్యాయం ప్రారంభమవుతున్నది అనగా కొత్త మంత్రి వర్గ నిర్మాణం రెండు సంవత్సరాల క్రితం కాంగ్రెస్ అధ్యక్ష బాధ్యత సహించడం కోసం ముఖ్యమంత్రి పదవి వదలుకున్న సంజీవరెడ్డిగారు, నేడు తిరిగి స్వరాష్ట్రానికి చేరుకున్నారు అధిష్ఠాన వర్గపు సలహాపై తిరిగి ముఖ్యమంత్రి పదవిని చేపట్టనున్నారు

కాంగ్రెస్ పార్టీ పరంగా, రాష్ట్ర రాజకీయాల సుస్థిరత పరంగా. ఏ విధంగా చూసినా రెడ్డిగారి నాయకత్వ స్వీకారం వాంఛనీయమూ, అత్యంతావశ్యకమూనవలి లోగడ ముఖ్యమంత్రిగా సంజీవరెడ్డిగారు నిరంకుశంగా ప్రవర్తించేవారని కొందరు విమర్శించినా సర్వమంగళగుణ సంపూర్ణుడి కుండవలసిన పరిపూర్ణత ఆయనలో లేదని కొందరు ఆదర్శ ప్రాయంగా నిట్టూర్చినా, ఆయన ముఖ్యమంత్రి హయాంలో ప్రజాస్వామ్య యంత్రాంగంలోగాని కాంగ్రెస్ పార్టీలోగాని ఒక సుస్థిరత ఉండేదని ఆయన ప్రత్యర్థులు, సమీక్షకులు సైతం అంగీకరిస్తారు.

కడచిన రెండేళ్లలో శ్రీసంజీవయ్యగారి మంత్రివర్గం సాధించినదేమీ లేకపోగా, మురాలతో. అంతర్గత కలహాలతో కాంగ్రెస్ పార్టీని బలహీనపరచి ప్రభుత్వాయంత్రాంగాన్ని చాలావరకూ నడలించివేసిందనె చెప్పాలి రెండేళ్ళ కీచులాటల ప్రభావం ఎన్నికలలో కాంగ్రెస్ పార్టీపై బాగా ఉన్నదని రుజువయింది అసెంబ్లీలో కాంగ్రెస్ పార్టీ సంఖ్య 176కి దిగిపోయింది తగ్గుదలకు యితర కారణాలు కూడా ఉన్నాయి కాంగ్రెస్ పార్టీలోని ముతాతత్వాలు, వాటిని మించిన కుల తత్వాలు యివన్నీ విజృంభించి కాంగ్రెస్ అభ్యర్థుల ఓటమికి కాంగ్రెస్‌వారే కారకులయారు గుంటూరు జిల్లాలో లోక్‌సభ స్థానానికి నిలబడ్డ ఒక ప్రముఖ కాంగ్రెస్ నాయకుడు, పార్లమెంటు ఓటు తనకు వేయవలసిందనీ, ఆ పార్లమెంటు నియోజకవర్గంలోని అసెంబ్లీ స్థానాల ఓట్లు మాత్రం తన కులస్థులయిన అభ్యర్థులకు మాత్రమే-వారు స్వతంత్ర పార్టీ లేక కమ్యూనిస్టు పార్టీ లభ్యర్థులైనా సరే-వేయవలసిందని ప్రచారంచేసిన సంగతి అందరికీ తెలిసిన బహిరంగ రహస్యమే కాంగ్రెస్ పార్టీకూ యిటువంటి నాయకులే అధికం.

మెజారిటీ లభించినా, సంఖ్యాబలం తగ్గిపోయింది. అటు ప్రతిపక్షాలవారి సంఖ్యాబలం హెచ్చింది సంఖ్యాపరంగానే కాక కమ్యూనిస్టు పార్టీలోనూ, ఇండిపెండెంట్లు లౌనుగట్టివ్యక్తులుకొందరు ఎన్నికయి వచ్చారు. అలాగే కాంగ్రెస్ పార్టీలో కొందరు ప్రముఖులు చిత్తుగా ఓడిపోయారు.

పిటన్నింటినీ మించి ప్రముఖ నాయకులు శ్రీ తెన్నేటి విశ్వనాథంగారు ప్రతిపక్షంలో కూర్చుంటున్నారు

ఇన్ని పరిణామాల రీత్యా యిప్పట్టులో శ్రీ సంజీవరెడ్డిగారి బలమైన నాయకత్వం లేకపోతే కాంగ్రెస్ పార్టీకి చాలా అపకారం. ఆ సత్యాన్ని శ్రీ సంజీవయ్య ప్రభృతులకు స్పష్టీకరించి అధిష్ఠానవర్గం అర్థనదేన సకాల నిర్ణయశక్తినీ. విజ్ఞతనూ ప్రదర్శించింది అంతవరకూ బాగానే ఉంది కాని శ్రీ సంజీవరెడ్డిగారుకూడా పాత పద్ధతులలో కాక కొత్త పరిణామాలను ఎదుర్కొనడానికి కొత్త రీతులలో ఆలోచించవలసి ఉంది

రాష్ట్రానికిప్పుడు ఎటువంటి మంత్రివర్గం కావాలి? మంత్రివర్గంలోకి ఎవరెవర్ని తీసుకొవాలి?—అనేవి శ్రీ సంజీవరెడ్డిగారు జాగ్రత్తగా అతి బాధ్యతాయుతంగా ఆలోచించవలసిన అంశాలు నిర్ణయాలు తీసుకోవడంలో: మంత్రులను ఎన్నుకోవడంలో పాత పద్ధతులకు స్వస్తి చెప్పడం అత్యవసరం కుల ప్రాతినిధ్యం, ప్రాంతీయ, ప్రాంతీధ్యం, అవి మాత్రమే గీటురాళ్లు కాకూడదు.

అభిజ్ఞ వర్గాలలో అప్పుడే ఎన్నెన్నో కించదంతులు వినవస్తున్నవి సంజీవయ్యగారి మంత్రివర్గంలోని వారంతా (ఎన్నికలలో ఓడినవారు మినహాయించి) రెడ్డిగారి మంత్రివర్గంలో ఉంటారని ఒక ఊహాగానం సంతోషం అవశ్యం ఉండవలసిందే కాని—వారిలో ఒకరిద్దరి మంత్రిత్వ రికారు గురించి యోగ్యత, అర్హతల గురించి రెడ్డిగారు దూరంగా ఆలోచించవలసి ఉంది అలాగే స్పీకరు పదవికీ, మంత్రి పదవులకూ. కృష్ణా జిల్లాలోని కొందరు ప్రముఖుల పేర్లు వినవస్తున్నవి ఈలాంటి వదంతులలోంచి మళ్లీ మతాతత్వాలూ, ఆశ్రితపక్షపాతాలే తొంగి చూస్తున్నవిగాని అర్హతలూ యోగ్యతలూ కానరావడం లేదు. అదే ప్రకారం నిర్ణయాలు జరిగితే, కాంగ్రెస్. మరింత బలహీనపడి ప్రజలలో అసంతృప్తి ఎక్కువవుతుంది

అలాకాక, శ్రీ సంజీవరెడ్డిగారు ఎట్టి ప్రలోభాలకూ లొనుగాక కొన్ని వర్గాలను సంతృప్తి పరచడంకోసం కాక. ఆయన సహజమైన ధైర్యంతో వ్యవహరించి యోగ్యతనుబట్టి అర్హతనుబట్టి మంత్రులను ఎన్నుకుంటే రాష్ట్ర పరిపాలనలోనూ కాంగ్రెస్ పార్టీలోనూ కొత్త అధ్యాయాన్ని తెరిచి రాష్ట్రాన్ని పురోగమన పథంలో నడిపించగలరు

బందరుపద్ద బస్సు బోల్తా పదిమందికి గాయాలు

(బందరు, మార్చి 5)

ఒక బస్సు రద్దుమైళ్ళ దగ్గర బోల్తా పడ్డ సంగతి తెలిసిన జాతీయ రహదారిపై ప్రయాణించే ప్రయాణీకులు జాగ్రత్త వహించగలరు.

శాశ్వతంగా యుద్ధ నివారణకే నిరాయుధీకరణ పథకం

(ఒక రాజకీయ విశ్లేషణ)

మద్రాసు, మార్చి 5

సాధారణ సమగ్ర నిరాయుధీకరణకు అమెరికా ఏండ్ల తరబడిగా జరిగిన నిరాయుధీకరణ సమాలోచనల గుణపాఠాలద్వారా సంతరించుకొన్న అనుభవాల ఆధారంగా నిర్మాణాత్మక కార్యక్రమాన్ని ప్రతిపాదించింది.

మార్చి 14 నుంచి జెనీవాలో జరగబోయే 18 రాజ్యాల నిరాయుధీకరణ సమావేశంలో అమెరికా వైఖరి దీన్ని ఆధారంచేసుకొని ఏర్పడుతుంది.

ప్రెసిడెంట్ కెన్నెడీ 1961 సెప్టెంబరులో ఈ కార్యక్రమాన్ని ప్రతిపాదించారు

ఈ కార్యక్రమ లక్ష్యం యుద్ధ భయం లేని శాంతి ప్రపంచ సాధనం.

నిరాయుధీకరణ పద్ధతులు సమస్థాయిలోనూ వారీగానూ, ప్రతి దశలో కట్టుదిట్టమైన తనిఖీలు, పరిశీలనలతో కూడిన కంట్రోళ్ల లోనూ ఉండాలనే ప్రాతిపదికతో రూపొందించబడిన కార్యక్రమమిది.

దశల వారీగా ఆయుధాల సైన్యాల తగ్గింపు, అంతర్జాతీయ తనిఖీలు కంట్రోళ్ల కొసం, ఒక వ్యవస్థ నిర్మాణం దేశాలలో సాయుధ దళాలను తగ్గింపు జరిగే కొలది శాంతిని కాపాడే సమితి యంత్రాంగాన్ని పటిష్టం చేయటం, ఈ కార్యక్రమ లక్ష్యం

సాధారణ సమగ్ర నిరాయుధీకరణ సాధించటానికి అమెరికా ఈ క్రింది కార్యక్రమాన్ని ప్రతిపాదించింది.

1 అంతరంగిక భద్రత,సమితి శాంతి దళాలకు మినహా అన్ని దేశాల సాయుధ దళాలను రద్దుచేయటం

2. సమితి శాంతి దళాలకు అంతరంగిక భద్రతకు అవసరమైనంత మేరకు మినహా-మూకుమ్మడిగా జనాన్ని చంపే మారణాయుధాలు, వాటి రవాణా సాధనాలు సహా అన్ని రకాల ఆయుధాల నిల్వలను అన్ని దేశాలలో విధ్వంసం చేయటం

3. దేశాలమధ్య వివాదాలపరిష్కారానికి సమితి యంత్రాలకు స్వంత శాంతి రక్షణకు అవసరమైనంత అంతర్జాతీయ దళంఏర్పరచను అంతర్జాతీయ దళాలను క్రమబద్ధంగా అమలు జరిగేటట్లు చూసే వ్యవస్థ ఒకదాన్ని స్థాపించటం.

4 నిరాయుధీకరణ ఒప్పందాలు అందరూ మన్నించేటట్లు చేయడానికి సమితి ఆధ్వర్యాన కట్టుదిట్టమైన అంతర్జాతీయ నిరాయుధీకరణ సంస్థన స్థాపన

నిరాయుధీకరణ చర్చలలో పాల్గొనే దేశాలు పాటించదగు సాధారణ సూత్రాలను ఈ పథకంలో పొందుపరచబడినది. ఆ సూత్రాలు ఇవి

(1) ప్రపంచ దేశాలు అయుధ విసర్జన చేస్తుండగా అంతర్జాతీయ భద్రతకు దేశాల మధ్య వివాదాల పరిష్కారానికి సమితిని పటిష్టం చేయాలి

(2) నిరాయుధీకరణ-సమస్థాయిలో దశల వారీగా, రక్షణ చర్యలతో-సాధ్యమైన శీఘ్రంగా కొనసాగాలి

(3) అంగీకరించబడిన కాలంలోనే ప్రతి చర్య అమలు జరగాలి. ఒక దశ నుంచి మరొక దశకు వెళ్లటానికి మధ్య కాలంలో అందుకు సంబంధించిన అన్ని చర్యలు, భద్రతలు, తనిఖీలు పూర్తి కావాలి.

(4) ఆయా దేశాలు అనుకొన్న కాల పరిమితిలో ఒప్పందాలను అమలు జరుపుతున్నది లేనిదీ తనిఖీ పరిశీలన ద్వారా తెలియాలి. ఏ దశలో ఎంత వరకు ఆయుధ విసర్జన జరగాలో చెప్పాలన్నీ అందుకు సంబంధించిన ఒప్పందాలను తు. చ. తప్పకుండా పాటించాలి

(5) నిరాయుధీకరణ ఏదేశపు భద్రతకూ భంగం కలిగే విధంగా ఉండరాదు.

ఈ కార్యక్రమం ప్రకారం మూడు దశలలో ఆయుధ విసర్జన జరగాలి. ఈ లోగా అంతర్జాతీయ వ్యవస్థలను పటిష్టం చేసుకోవాలి.

1 మొదటి దశ అణ్వాయుధ పరీక్షల నిషేధం,అణువిచ్ఛిత్తిక పదార్థాల ఉత్పత్తి ఆపుచేయటం కీలక ప్రాంతాలకు అణ్వాయుధాల రవాణా నిలిపివేయటం

2 ఆయుధం సాయుధ దళాలతగ్గింపు, అంతరిక్షాన్ని శాంతిప్రయోజనాలకు వినియోగించుకోవాలి

3 సమితి శాంతిరక్షణవ్యవస్థను పటిష్టం చేయటం నిరాయుధీకరణ చర్చల పరిశీలనను అంతర్జాతీయ నిరాయుధీకరణ సంస్థ స్థాపన.

4 ఈ సంస్థ రాజ్యాలు జెదిరింపులు కట్టిపెట్టాలి బల ప్రయోగాలకు స్వస్తి చెప్పాలి. ఆ విధంగా అంతర్జాతీయ ఉద్రిక్తతలు సమసి పోయేట్లు చేయాలి భారపాటునగానీ అభోహాలవల్ల గానీ జరిగే పరిమాణాలకు అకస్మిక దాడులకు అవకాశాలను లేకుండా చేయాలి,

రెండవ దశలో తీసుకోవలే చర్యల ద్వారా ప్రపంచాన్ని యుద్ధ విముక్తం చేయాలి. ఆ చర్యలు ఇవి.

(1) సాయుధ దళాలను ఇంకా తగ్గించడం

(2) ఐక్యరాజ్య సమితి అధ్వర్యాన వివాదాలను శాంతి యుతంగా పరిష్కరించే పద్ధతులను ఇంకా అభివృద్ధి-పరచటం.

(3) రసాయనిక, క్రిమి, రేడియో ధార్మిక ఆయుధాల ఉత్పత్తిని మానివేయడం.

(4) సైనిక స్థావరాలు ఎక్కువుడున్నా వెరే వాటిని విడగొట్టి వేయిడం. లేదా శాంతియుత కార్యాలకు వినియోగించడం.

మూడవదశలో ప్రపంచదేశాలు ఈ క్రింది చర్యలు తీసుకోవాలి

(1) అంతరంగిక శాంతిభద్రతలకు రక్షణకు మాత్రమే అణ్వాయుధాలు కాక ఇతర ఆయుధాలను, సైన్యాలను అవసరమైనంతవరకే అట్టిపెట్టుకోవాలి,

(2) సమితి అధ్వర్యాన సర్వసమగ్రమైన శాంతిసేనను ప్రపంచ దేశాలు బలపరిచి, తమవంతుకు సైనికులనుపంపాలి

(3) ఆయుధాల ఉత్పత్తిని చాలా వరకు నిషేధించి, పరిమితికి మించి ఉన్నవాటిని నాశనమైనా చెయాలి.

లేదా శాంతియుత కార్యాలకు మార్చాలి

(4) సమితి శాంతి స్థాపక సామర్థ్యాలను తగినంగా పెంచి అన్ని దేశాలు తమ విధులను సక్రమంగా నిర్వర్తించాలి తద్వారంగా నిరాయుధీకృత ప్రపంచంలో శాంతి ఉన్నదని, విధేయాలు న్యాయంగా పరిపాలనం ఆపుతాయనీ అందరికీ ధైర్యం కలిగేలాగ ప్రపంచ దేశాలు తమ నిధులు నిర్వర్తించాలి.

'నిగూఢకమ్యూనిస్టునని నేనారోపణ నిరాధారం

(O)

ప్రత్యర్థుల విమర్శలకు కేంద్ర రక్షణ మంత్రి శ్రీ కృష్ణమీనన్ సమాధానం

బొంబాయి, మార్చి 5

కేంద్రరక్షణశాఖామంత్రి (శ్రీ వి. కె. కృష్ణమీనన్‌కు ఉత్తర బొంబాయి నియోజకవర్గంనుండి దిగ్విజయం పొందిన సందర్భమున శివాజీపార్కులో గ్రహ్మాండమైన సన్మాన సభ గావింపబడెను

ఆసందర్భమున శ్రీ మీనన్ మాట్లాడుతూ తాను నిగూఢ కమ్యూనిస్టునని పెద్ద దుమారం లేవదీసారు కొందరు నిజంగా అటువంటి వాడే అయితే తాను యీ ప్రపంచాన్ని అంతా ఒక్కసారి పూ పేడాడ్డానని అన్నారు

శ్రీ మీనన్ గెలుపు భారతదేశాన్నే గాక, యితర దేశాల్నికూడా ఆకర్షించిందని ప్రధాని నెహ్రూ పంపించిన సందేశంలో తెలియజేశారు

ఇంకా కాంగ్రెసు ఆశయాలకి కార్యక్రమాలకి ఈ దిగ్విజయమే నిదర్శనం అని శ్రీ నెహ్రూ తెలియజేశారు

తాను నిగూఢ కమ్యూనిస్టునో, లేక భారతప్రభుత్వ సిద్ధాంతాలను ఆచరించే వాడినో మన్న ఎన్నికలలో జరిగిన ఓటర్లే నిర్ణయించారనీ. ప్రభుత్వం దేశాభివృద్ధి కార్యక్రమాలకు సహకరించిన ప్రతి కొందరి స్వార్థపరులకు అనుకూలంగా లేరనీ దీన్ని ప్రోత్సహిస్తుకూడదనీ కూడ శ్రీ మీనన్ విశదీకరించారు.

భారతదేశం ఏ ఒక సైనిక కూటానికి సంబంధించినది కాదు. అటువంటి దమైనా జరిగిన మరుక్షణం దేశం తన స్వాతంత్ర్యాన్ని పదులుకోవలసివస్తుంది. సైనికకూటం చుట్టుల్లోని ప్రభుత్వం యుద్ధ మార్గాలపలికిలైతే వుంటారు అంటూ అనర్థ కారిదేశాలకి తీస్తుంది కొందరు తమ పార్టీకోసమే యిటువంటి మాట్లాడుతూ అపలంభిస్తూంటారు. ఏగా భారతదేశానికి సన్నిహితులెవ్వరూ లేరని కొందరంటూవుంటారు అది పట్టి అబద్ధం. భారతదేశం సైనికకూటంలో చేరకుండా, తొలగివుండటంవలన అలా అనుకోవడం జరుగుతోంది. అంతేగాక అలాంటి కూటమితో చేయికలిపివుంటే, మనంరూపా పదోపరాయిదేస్థుల ప్రశ్నమాలకి గురి అయివుండేవాళ్ళం అని మీనన్ అన్నారు

ఈమధ్య ఉత్తర బొంబాయిలో జరిగిన ఎన్నికల ప్రచారసందర్భంలోనూ ఉత్తర సరిహద్దులనాక్రమించిన చైనా వారిని తొలగివామ్మని ప్రభుత్వం ఎట్టి ప్రయత్నం చేయలేదని కొందరవడి ఎట్టి చర్యను తీసుకోకూడదని శ్రీ మీనన్ చెప్పారు

భారతదేశ ఆశయ సిద్ధాంతాలన్నీ పురాతనం నుండి వాటిరూపొయిన చరిత్రమీదనే నడుస్తున్నాయి కాని విదేశీయ సిద్ధాంతాలను ఆచరించవలసిన అగత్యం మనదేశానికిలేదని శ్రీ మీనన్ చెప్పారు

రష్యా జనాభాలో నాలుగవ వంతు విద్యార్థులేనట

మాస్కో, మార్చి 5

సోవియట్ దేశ విద్యారంగంలో బ్రహ్మాండమైన అభివృద్ధి సాధింపబడిందని "ప్రవ్దా" నేడు హర్షించింది సోవియట్ ప్రజలలో ప్రతి నలుగురిలో ఒకరు విద్యార్థిగానున్నారు. కార్మికులలో సాంకేతికం పనిట్టి వ్యవసాయ రైతులలో 93 శాతం, సామాన్యులు విద్యను పొందారు. విజ్ఞానం సరిగా లేకపోయినట్లయితే ఈ కాలంలో సోషలిస్టు యంత్రాలను నడపటం సాధ్యంకాదని సోవియట్ ప్రజలు బాగా గుర్తిస్తున్నారు అందువల్ల కోటాను కోట్ల కార్మికులకూ, కార్యాలయోద్యోగులకూ, సమిష్టి వ్యవసాయ రైతులకూ విద్యార్థులు అత్యవసరమవుతున్నది దేశంలో ఉంటూనే సాయంకాలం ఉన్నత విద్యలను పొందటానికి దేశమంతటా విద్యా సంస్థలు ఉన్నాయి.

ఇప్పుడు గ్రామాలు అర్ధ ప్రజలు మంచి పనులు చేసుకుంటూనే విద్యాభ్యాసాన్ని పొందుతున్నారు. వారిలో పదిలక్షలమంది సాయం సమయ ఉన్నత విద్యాసంస్థలు, సాంకేతిక పారశాలలలో చదువుకొంటున్నారు గత సంవత్సరం సాయంకాల పారశాలలలో విద్యాభ్యాసాన్ని పొందిన వారిలో మూడవవంతు మంది గమ్మ పనులను విడిచిపెట్టకుండా చదువుకొన్నారు. విద్యను పాస్తవ పరిచయంతో సమన్వయ పరిచేందుకు నిరంతరం సోవియట్ దేశ కమ్యూనిస్టుపార్టీ కృషి జరుపుతున్నది.

పర్థమానదేశాల పారిశ్రామికాభివృద్ధికి రష్యా సహాయం

మాస్కో మార్చి, 5

బడుగుదేశాలకు సోవియట్ దేశం చేస్తున్న సహాయం యొక్క ప్రాముఖ్యాన్ని గురించి తెలియజేస్తూ షతలోవ్ అనే ఒక రచయిత "అంతర్జాతీయ వ్యవహారాలు" అన్న పత్రికలో ఒక వ్యాసాన్ని వ్రాసకటించారు ఆసియా, ఆఫ్రికా, లాటిన్ అమెరికాలో సోవియట్ దేశ సహాయంతో 380 పారిశ్రామిక యంత్రాగారాలు, విద్యుత్ కేంద్రాలు. ఇతర ప్రాజెక్టులు నిర్మింపబడుతున్నాయి. ఇవి ఆయా దేశాల జాతీయార్థికరంగాభివృద్ధికి యెంతయినా దోహదం చేస్తాయి. ఉదాహరణకు, బర్మా అనబ్బురిపబ్లిక్‌కు సోవియట్ దేశం చేస్తున్న సహాయం ఐక్య అరబ్ రిపబ్లిక్ పంచవర్ష ప్రణాళికకు విదేశాలనుండి వస్తున్న సహాయంలో సగం ఉన్నది. భారతదేశంలో తృతీయ పంచవర్ష ప్రణాళికకు విదేశాలనుండి వస్తున్న సహాయంలో 16 శాతం సోవియట్ దేశంనుండే వస్తున్నది.

సోవియట్ దేశం దుగుదేశాల జాతీయ పరిశ్రమల విస్తృతీకరణకు సహాయం చేస్తున్నది దుగుదేశాల ప్రభుత్వ రంగాలో అధ్యయనంగా దోహదం చేస్తున్నది దుగుదేశాలలోని విదేశ గుత్త సంస్థలు ఆయా దేశాల ప్రజలకు రంగాలకు అభివృద్ధి చెందడానికి ప్రయత్నం చేస్తుంటాయి

దుగుదేశాలకు అమెరికా చేస్తున్న సహాయంలో అమెరికాలో నిల్వలు వస్తువులన్ని సరఫరా చేయడమున్నాయని మిత్రలోపి తెలియజేస్తున్నారు

అమెరికా రేస్తున్న సహాయంలో అరకొర భాగం సహాయం చేస్తున్న, దేశాల్లో సైనిక స్థావరాల నిర్మాణానికి ఆయుధాల సరఫరాకీ, సైనిక రియాయతలను ప్రోత్సహించటానికి ఖర్చు చేసే వినియోగింపబడుతున్నది. "సహాయం" లన్ని ముసుగులో అమెరికా పిల్లలు లో ప్రభుత్వాన్ని పర్యవేక్షిస్తున్న వ్యక్తులకూ, సంస్థలకూ మద్దతునిస్తున్నది. ఇరాన్, జార్డాన్ దక్షిణ వియత్నామ్, దక్షిణ కొరియా లాంటి మొదలైన చాలా దేశాల్లో అమెరికా నను చెప్పినట్లు వినే ప్రభుత్వాలు అధికారంలో ఉండటానికి లోటాను కోట్ల డాలర్లను ఖర్చుపెడుతున్నది.

చరిత్రలో ప్రప్రథమం అన్నట్లుగా సోవియట్ దేశమూ, యితర సోషలిస్టు దేశాలూ దుగుదేశాలలో విశిష్టమైన సమానత్వంగల పద్ధతిలో సంబంధాలను స్థాపించుకొన్నాయి. తత్ఫలితంగా పారిశ్రామికీకరణకూ సహాయం చేస్తున్నది

అల్జీరియాలో ఇటలీ జర్నలిస్టు అపూర్వ సాహసం

శ్వేతజాతి రహస్యోద్యమం బెదరింపును తృణీకరించినసంఘటన

ఆల్జీరియర్స్, మార్చి 5

ఆల్జీరియా పదలి వెళ్ళుట మో లేదు మ్మణం వాలు గావటమో అండ మార్గాలంటూ శ్వేతజాతి రహస్యస్థైర్యోద్యమం పంపిన బెదరింపు బంటిగా ప్రతిఘటించి నిలచిన ఇటాలియన్ విలేఖరిని కాపాడే నిమిత్తం 30 మంది ప్రజలు ఫ్రెంచి, అమెరికన్ జర్నలిస్టులు రక్షణ శ్రేణిగా ఆయన పరివేష్టించి అపూర్వ సంఘటన నిన్న ఇక్కడ జరిగింది.

ఇలీ అయోర్నా అనే మిలాన్ పత్రిక విలేఖరి అయిన సిలోలాకాలాన్సా మోలో నిన్న ఈ బెదరింపును పాటించకుండానే నిర్భయంగా ఫ్రెంచి ప్రభుత్వ ప్రధానాధికారి పర్యాటు చేసిన విలేఖరుల గోష్ఠికి వెళ్ళి సురక్షితంగా తన నివాసానికి తిరిగివెళ్ళాడు ఇటలీకి తిరిగి వెళ్ళవలసిందని ఫ్రెంచి ప్రభుత్వ ప్రధానాగారి కారి సూచించినందు ఇవ్వటికే 11 మంది ఇటాలియన్ విలేఖరులు స్వదేశానికి వెళ్ళిపోయారు. కారాసి యోలో మాత్రం ఆందుకు అంగీకరించ. రోము కొక చోటుమారుస్తూ ఇక్కడే ఉండాలని సంకల్పించినట్టు తెలిపాడు.

ఓ ఎ యస్. బెదరింపుపై దర్యాప్తు జరుగుతున్నది

ఇక్కడ ఉండి పోగాలాపాయాలకు లోను కావద్దని విదేశాలలోని పత్రికలు తమ విలేకరులకు తెలిపినవి.

న్యూయార్క్ వీధుల్లో 2000 మంది ప్రజల ఊరేగింపు

(O)

తెన్నెడీ అణ్వస్త్ర పరీక్షల ప్రకటనకు నిరసన

న్యూయార్క్, మార్చి 4

అణ్వస్త్ర పాటవ పరీక్షలను అమెరికా తిరిగి కొనసాగిస్తుందని అధ్యక్షుడు కెన్నెడీ చేసిన ప్రకటనపట్ల నిరసన తెలియజేస్తూ రెండు వేల మంది జరిపిన ప్రదర్శన మూలంగా నిన్న టైమ్ స్క్వేర్‌లో అశాంత పరిస్థితులు ఏర్పడ్డాయి.

పోలీసులు ప్రదర్శకులలో 45 మందిని పోలీసు వ్యానులలో ఎక్కించి తీసుకు వెళ్ళారు

ప్రదర్శకులలో చాలామంది కాకపోకలకు ఆటంకం కలిగేవిధంగా రోడ్డుపై బైఠాయింపు సమ్మె చేశారు. ప్రదర్శకులను చదరగొట్టేందుకు పోలీసులు వారిని వెంబడించగా కకావికలంగా ప్రదర్శన జరుపవలసినన్న తమ ఉద్దేశం మరచి "స్టాప్", "నిగ్గు" అని అరచారు.

హైదరాబాదు, మార్చి 5

ఆంధ్రప్రదేశ్ మార్వాడీ సమ్మేళనం నిన్న శ్రీ రామకిషన్ దూత్ అధ్యక్షతన జరిగింది రాష్ట్రపతి వార్షిక సమ్మేళన సమావేశం హైదరాబాదులో మే నెలలో జరిపించాలని నిర్ణయించబడింది

అమెరికన్ శాంతి దళ కృషి సమీక్ష

వాషింగ్టన్, మార్చి 5

అమెరికన్ శాంతి దళం ఒక సంవత్సరానికి పూర్వం ఒక భావం మాత్రం. కాని ఈ ఒక్క సంవత్సరంలోనే అది వర్ధమాన సంస్థగా రూపొంది ఇప్పుడు 700 మంది స్వచ్ఛంద. స్వార్థరహిత కార్యకర్తలతో 12 దేశాల అభివృద్ధి ఉద్యమాలకు చేయూత ఇచ్చే నిర్మాణాత్మక కృషి చేస్తున్నది.

మార్చి 1 వ తేదీన ఈ శాంతి దళం తొలి వార్షికోత్సవం జరిగింది 1961 మార్చి 1వ తేదీన కెన్నెడీ జారీ చేసిన ఉత్తర్వుద్వారా ఈ అపూర్వ స్వచ్ఛంద సంస్థ ఉద్భవించింది

ఈ ఒక్క సంవత్సరంలోనే దీనిలో పని చేయటానికి 16,800 మందికి పైగా అమెరికన్లు ఐచ్ఛికంగా ముందుకు వచ్చారు. దాదాపు 700 మంది సుశిక్షితులైన స్వచ్ఛంద కార్యకర్తలు ప్రస్తుతం, ఇండియా, ఘనా, నైజీరియా, టాంగనికా నిరాలిఝోన్, పాకిస్తాన్, ఫిలిప్పీన్సు. సెంట్రలూనియా చిలీ, కొలంబియా, మలయా, తాయిలాండ్ దేశాలలో పని చేస్తున్నారు

ఇంకా 25 దేశాలలో శాంతిదళం కార్యకర్తలకు కార్యక్రమాలు ఏర్పాటు చేయబడుతున్నవి. 1963 జూన్ చివరి నాటికి మరి 1600 మంది కార్యకర్తలు శిక్షణ పొందుతుంటారు ఈ కొత్త అభ్యర్థులతో సహా మరి మంది టీచర్లు, విద్యార్థులు ఈ విద్యా సంవత్సరం పూర్తి కాగానే విరమించి వచ్చి శిక్షణ తరగతులలో చేరతారు.

ఈ శాంతిదళం కార్యకర్తలు ఏ వర్ధమాన దేశంలో పని చేయగోరతారో ఆ దేశానికి అవసరమైన నైపుణ్యం ఉన్నవారై ఉండాలి వీటిలో విద్య వ్యవసాయం,ప్రజారోగ్యం, ఇంజనీయరింగ్ నిర్మాణాలు, సామాజికాభివృద్ధి వంటి రంగాలు ముఖ్యమైనవని వర్ధమాన దేశాలవారు కోరారు ఈ కార్యకర్తలకు సాధారణంగా అమెరికాలో శిక్షణ వారాలు శిక్షణ ఉంటుంది. తరువాత 28 రోజులు పోర్టోరీకోలోని ఒక శిక్షణ శిబిరంలో వీరికి శిక్షణ గడుపుతారు తరువాత వారు పని చేయబోయే దేశంలో 4 వారాలు స్థానిక పరిస్థితులు అలవాట్లు ఆచారాలు గురించి పరిచయం చేస్తారు

సంగీత నాటక అకాడమీ కళాకారుల విదేశయాత్ర

హైదరాబాద్, మార్చి 5

సిద్ధేంద్ర కళాక్షేత్రం, కెడవాడ వారు కూచిపూడి నాట్య ఆహార్యకొనడానికి గాను ఐదువేల రూపాయలు యివ్వడానికి మంజూరుచేసినట్టు, విదేశ కళాయాత్రకు సంగీతంలో శ్రీ బాలమురళీకృష్ణ. వాయిద్యాలకి శ్రీయుతులు ఉమయి శంకరశాస్త్రి (వీణ) చ్వాంగ్ వెంకటస్వామి నాయుడు (వీణలు) శ్రీ షేక్ దావూద్ (తబలా) శ్రీ జి. ఎం. ఖాన్ (సారంగి) నాట్యానికి శ్రీ నటరాజ రామకృష్ణ కుమారి యామిని కృష్ణమూర్తి నాట్యానికి శ్రీయుతులు స్థానం నరసింహారావు, వి. సోహన్ స్వామి వి శ్రీరామ శాస్త్రి, అనటి నాగేశ్వరరావు వారల పేర్లను సూచించారు

దేశాభివృద్ధికి సాంకేతిక విద్య మూలాధారం

వరంగల్ పాలిటెక్నిక్ సాంస్కృతి కోత్సవాలలో శ్రీ కృష్ణారెడ్డి అభిభాషణ

(ఆంధ్రభూమి ప్రతినిధి)

వరంగల్, మార్చి 5

ఈ నెల 3వ తేదీన వరంగల్ ప్రభుత్వ పాలిటెక్నిక్ పాఠశాల సాంస్కృతి కోత్సవాలలో అధ్యక్షవిన్యాసం చేస్తూ వరంగల్ ప్రాంతీయ పి. డబ్ల్యు. డి. సూపరింటెండింగ్ ఇంజనీరు శ్రీ కృష్ణారెడ్డి ఆంధ్రరాష్ట్రంలో నీటి వసరులు, సౌకర్యాలు, రోడ్డు రవాణా సౌకర్యాలున్నా పారిశ్రామికరంగా వృద్ధి చెందక పోవటానికి కారణం పరిశ్రమలకు తగినంత విద్యుచ్ఛక్తి సరఫరా ఉత్పత్తి లేకపోవటమే నని అన్నారు ప్రస్తుతం రాష్ట్రంలో 3 మిలియన్ల కిలోవాట్లు విద్యుచ్ఛక్తి ఉత్పత్తి. అయినా సగటున మనకి 13 మూనిట్లు వస్తున్నదనీ, అయితే మద్రాస్ మైసూర్ మరియు బొంబాయి రాష్ట్రాలలో వరుసగా 33, 38 మరియు 61 యూనిట్లని అన్నారు

గ్రామీణ విద్యుచ్ఛక్తి సరఫరా విషయంలో మాట్లాడుతూ ఇంతవరకు మొత్తం రాష్ట్రంలో ఉన్న 26,450 గ్రామాలకు 2066 గ్రామాలలో విద్యుచ్ఛక్తి సెలలొల్పబడిందన్నారు. మాచుఖండ, సుందరభద్ర మరియు యితర హైడ్రో ఎలక్ట్రిక్ ప్రాజెక్టులలో 20 లక్షల కిలోవాట్ల విద్యుచ్ఛక్తి ఉత్పత్తి పాలున్నా దీనిలో భాగం పొరుగు రాష్ట్రాలవారికి పోతున్నది. పొరుగు రాష్ట్రాలలో పవర్ హౌసులు ఉండటం వలన వారు పెట్టి ఇబ్బందులుకూడా కొంతవరకు మన విద్యుత్ సరఫరాకు ఆటంకం కలుగుతున్నవన్నారు.

ఈ పరిస్థితులలో ప్రభుత్వం అధికంగా విద్యుత్‌ను రాష్ట్రంలో ఉత్పత్తి చేయుటకు ఎగువ సీలేరు హైడ్రో ఎలక్ట్రిక్ ప్రాజెక్టు నిర్మాణానికి పూ

ఆకాశవాణి

బుధవారం
7 3 62

హైదరాబాద్-ఎ

405 4 మీ (640 కిలోసై)

ఉ॥ 6-30 సుప్రభాత్ 6 35 భక్తి రంజని (విజయవాడ నుండి రిలే) 6 55 కార్యక్రమ వివరణ 7-00 తెలుగులో వార్తలు 7-15 సంగీతశిక్షణ 7-30 ఎస్. ఎస్. శ్రీనివాసన్: వేణువు 8-00 ఆంగ్లమునవార్తలు 8-15 హిందీలో వార్తలు 8-30 టి. టి. సీత 9-30 ప్రసార సమాప్తి.

మ॥ 12-30 కార్మికులకార్యక్రమము (విజయవాడ నుండిరిలే) 1-00రంగలక్ష్మి 1-50 తెలుగులో వార్తలు 2-00 సుగంధసంగీత్ 2-10 ఉర్దూలో వార్తలు 2-20 హైదరాబాదు వివరణ 2-30వాతావరణ సూచ; ప్రసార సమాప్తి.

సా॥ 6-00 స్థానిక ప్రకటనలు 6-05 ప్రాంతీయ వార్తలు 6-15 కదంబ కార్యక్రమ (ఉర్దూ) 7-00 తెలుగులో వార్తలు 7-15 ఆదాన్ ప్రదాన్ 7-30 అక్బర్ రంగస్థలనాటిక 9-00ఆంగ్లమున వార్తలు 9-15 ఉర్దూలో వార్తలు 9-30 ఆంధ్రప్రదేశ్ సంగీతం 11-00 వాతావరణ సూచన, ప్రసార సమాప్తి.

హైదరాబాద్ - బి

60.12 మీ (4990 కిలోసై)

ఉ॥ 6-30 హైదరాబాదు ఎ వరె 7-45 ప్రసార సమాప్తి.

42.02 మీ (7140 కిలోసై)

8-00 హైదరాబాద్ ఎ వరె 9-30 ప్రసార సమాప్తి.

42.02 మీ (7140 కిలోసై)

ఉ॥ 8-00 హైదరాబాద్ ఎ వరె 8-30 భారికళ (విజయవాడ నుండి రిలే) 8-00 సుగ్రీవ పట్టాభిషేకం 4-00 వాతావరణ సూచ, ప్రసార సమాప్తి.

60.12 మీ (4990 కిలోసై)

సా॥ 6-00 హైదరాబాద్ ఎ వరె 6-15 గ్రామస్థుల కార్యక్రమము 7-00 తెలుగులో వార్తలు 7-15 గ్రామస్థుల కార్యక్రమము 7-30 హైదరాబాద్ ఎ వరె 9-15 అన్నమాచార్య కీర్తనలు: 9-30 హైదరాబాద్ ఎ వరె 10-00 వాతావరణ సూచన, ప్రసార సమాప్తి.

విజయవాడ

357.1 మీ (840 కిలోసై)

ఉ॥ 6-30 శుభోదయం 6-35 భక్తి రంజని 6-55 ప్రసార తరంగిణి 7-00 తెలుగులో వార్తలు 7-15 సంగీత శిక్షణ 7 30 హైదరాబాద్ ఎ వరె 8-00 ఆంగ్లమున వార్తలు 8-15 హిందీలో వార్తలు 8-30 హైదరాబాదు ఎ వరె 9 30 ప్రసారసమాప్తి.

మ॥ 11-30 రాష్ట్రగానము 11-40 అఖిలభారత సంగీతం 12-10 ప్రతాప రుద్రమదేవి 12-30 కార్మికులకార్యక్రమము 1-00 మహిళా సమాజం (హైదరాబాద్ నుండి రిలే) 1-30 విశ్వవిద్యాలయాలకు 1-50 తెలుగులో వార్తలు 2-00 సుగ్రీవ పట్టాభిషేకము (హైదరాబాదు నుండి రిలే) 4-00వాతావరణ సూచనప్రసార సమాప్తి.

సా॥ 6-00 స్థానిక ప్రకటనలు 6-05 ప్రాంతీయ వార్తలు 6-15 గ్రామస్థుల కార్యక్రమము 7-00 తెలుగులో వార్తలు 7-15 గ్రామస్థుల కార్యక్రమము 7-30 హైదరాబాదు ఎ వరె 9-00 ఆంగ్లమున వార్తలు 9-15 జానపదగేయాలు (హైదరాబాద్ నుండి రిలే) 10 30 వాతావరణ సూచన, ప్రసారసమాప్తి

ఆల్జీరియాలో తిరిగి దౌర్జన్యాల ప్రజ్వలనం

(ఆ)

రెండురోజులలోనే 71 మంది ముస్లిములతో సహా 102 మంది మరణం మరి 161 మందికి గాయాలు

అల్జీయర్స్, మార్చి 5

శుక్రవారం ఉదయం నుంచి నిన్న సాయంత్రం వరకు అల్జీరియా వివిధ ప్రాంతాలలో జరిగిన దౌర్జన్య చర్యలలో 71 మంది ముస్లింలు, 31 మంది ఇతరులు మరణించటం, మరి 161 మంది గాయపడటం జరిగింది

ఈసంఘటనలలో కత్తులు, తుపాకులు బాంబులు ఉపయోగించటం జరిగింది. పశ్చిమ అల్జీరియా లోని మెర్స్-ఎల్- కెబీరి రేవు పట్టణం అత్యాచారాలు మిన్నుముట్టినవి. అల్జీయర్స్ కాస్బాలో తిరుగుబాటు దారులకు, ప్రభుత్వ బలాలకు మధ్య బాహాటంగా కాల్పులు జరిగినవి.

— శ్వేతజాతి రహస్యోద్యమానికి చెందిన సాయుధ ముఠాలు దొంగతనాలు, బ్యాంకులు, వాణిజ్య సంస్థలు, పైనికి ఆయుధాగారాలను లూటీ చేసి 1,34,000 తుపాకులు నగదును, ఆయుధాలను, రేడియో ప్రసార యంత్రాన్ని చేజిక్కించుకొని పారిపోయారు.

అల్జీర్స్ నగరంలో ఫ్రెంచి ప్రభుత్వ ప్రతినిధి కార్యాలయంపై ఈ ముఠాలు ప్లాస్టిక్ బాంబులు ప్రయోగించటం వల్ల రహస్య పోలీసు శాఖ ఫైళ్ళు దగ్ధమైపోయాయి.

నిరాడంబరత్వం అత్యంత ప్రధానం

ఉపరాష్ట్రపతి డాక్టర్ రాధాకృష్ణ అభిభాషణ

రాజ్‌పూరా, మార్చి 5

సర్వోదయ గ్రామీణ అభివృద్ధి కార్యక్రమాల యాజమాన్యమున రెండు సంవత్సరాల క్రితం రాజ్‌పూరాలో కస్తూరిబా గ్రామీణ సంస్థను డాక్టర్ రాజేంద్ర ప్రసాద్ గారు ప్రారంభోత్సవం చేశారు. అందు నిర్మించిన వసతి గృహాలకి నిన్న డా॥ రాధాకృష్ణన్ ప్రారంభోత్సవం చేస్తూ, ప్రజలు నిరాడంబరత్వాన్ని, క్రమశిక్షణను అలవర్చుకోవాలని నొక్కి వక్కాణించారు.

ఇంకా యిటువంటి సంస్థలు సామాన్య ప్రజలయొక్క జీవితాభివృద్ధికి పనికి వచ్చే ఆర్థికాభివృద్ధికి కార్యాచరణ విధానాలకు ప్రాధాన్యం యివ్వాలని, ధనికబీదల మధ్యవున్న తారతమ్యాలను అణగద్రొక్కాలని శ్రీ రాధాకృష్ణన్ అన్నారు.

గ్రామోద్యోగ సంస్థల ద్వారానే సాంఘిక, ఆర్థిక వ్యవస్థలో మార్పు తీసుకురాగలదని సర్వోదయ నాయకులు శ్రీ కాకా కలేల్‌కర్ చెప్పారు

భారత ఉపాధ్యక్షులకు పంజాబ్ ముఖ్యమంత్రి శ్రీ సర్దార్ కైరాన్ స్వాగతం యిచ్చారు.

అంతర్జాతీయ మహిళా దినోత్సవం

మాస్కో, మార్చి 5

మార్చి 8వ తేదిన జరుగబోయే అంతర్జాతీయ మహిళా దినోత్సవ సందర్భంగా అంతర్జాతీయ ప్రజాస్వామ్య మహిళా సమాఖ్య ఒక ప్రకటనను జారీ చేసింది. సమాఖ్య అధ్యక్షురాలు యూజినీకాటన్ సంతకంలో గల ఈ ప్రకటనలో అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా ప్రపంచ వరిష్ఠ వ్యాప్తంగా ఉన్న మహిళల నందర్నీ అభినందించారు.

ఈ సంవత్సరం మార్చి 8వ తేదీ అనేక దేశాలలో మహిళా దినోత్సవంగా జరుపబడుతుంది. నిరాయుధీకరణకోసం ప్రపంచ శాంతిని పటుతరం చేయటం కోసం అంతర్జాతీయ ప్రజాస్వామ్య మహిళా సమాఖ్య తీసుకొంటున్న చర్యల విజయానికి ఇది దోహదం చేస్తుంది.

రష్యాలో లక్షకుపైగా ప్రాజెక్టుల నిర్మాణం

మాస్కో, మార్చి 5

సోవియట్ దేశంలో ప్రస్తుతం 100,000కు పైగా ప్రాజెక్టులు నిర్మాణంలో ఉన్నాయి.

ఒక్క ఈ సంవత్సరంలోనే పందపెద్ద ప్రాథమిక యంత్రాగారాలు నాలుగు ప్లాన్ట్ ఫర్నెస్‌లు, పడు ఓపెన్ హార్త్ బర్నెస్‌లు,ఐదు రోలింగ్ మిల్లులు ఎనిమిది కోక్ ఓవన్ బ్యాటరీలు నిర్మింపబడుతాయి. ముడి ఇనుము గనుల కెపాసిటీ 34 మిలియన్ టన్నులకూ,విద్యుత్ కేంద్రాల కెపాసిటీ 8.9 మిలియన్ కిలోవాట్లకూ, సిమెంట్ యంత్రాగారాల కెపాసిటీ 8 మిలియన్ టన్నులకూ పెంచబడుతుంది.

ఈ విషయాలను గురించి ప్రకటిస్తూ, "ప్రవ్దా" ఈనాడు దేశంలో రెండు వారాల్లో ప్రథమ పంచవర్ష ప్రణాళిక మొదటి సంవత్సరంలో వెచ్చించబడినంత మొత్తం వెచ్చింపబడుతున్నదని తెలియజేసింది. సోవియట్ దేశంలో నేడు జాతీయ ఆదాయంలో ఐదవవంతు కేపిటల్ నిర్మాణాల కోసం ఖర్చుచేయబడుతున్నది.

1951 మొదలుకొని 1960 వరకు గడిచిన మధ్య కాలంలో పది సంవత్సరాల్లో సోవియట్ దేశంలో కేపిటల్ పెట్టుబడులు 331 శాతం పెచ్చాయి. కాని ఇదేకాలంలో అమెరికాలో కేపిటల్ పెట్టుబడులు 22 శాతం మాత్రమే పెరిగాయి. 1959 మొదలుకొని సోవియట్ దేశంలో పారిశ్రామిక రంగంలోనూ, వ్యవసాయరంగంలోనూ, అమెరికాలో కంటే ఎక్కువగా కేపిటల్ పెట్టుబడులు పెట్టబడ్డాయి. కేపిటల్ పెట్టుబడుల్లో 40 శాతం సోవియట్ దేశపు తూర్పు ప్రాంతాల్లో వెచ్చింపబడుతున్నది. మరియాభైశాతం ఫాత యంత్రాగారాలను విస్తృతీకరించటానికి వెచ్చించబడుతున్నది.

సోవియట్ దేశంలో సోవియట్ పరిపాలనా కాలంలో 37,270 పెద్ద పారిశ్రామిక యంత్రాగారాలు, అనేక మధ్యరకం,చిన్నరకం యంత్రాగారాలు నిర్మింపబడ్డాయి. అదా ఇరవైయారు వేల కిలోమీటర్ల పొడవు కొత్త రైల్వే మార్గాలు వేయబడ్డాయి. 65,000 కిలోమీటర్ల పొడవు పాత రైల్వే పునర్నిర్మింపబడింది.

గత నాలుగు సంవత్సరాల్లో సోవియట్ దేశం మొత్తం 19 బ్లాస్ట్ ఫర్నెస్‌లు నిర్మింపబడ్డాయి. వాటిలో నాలుగు బ్లాస్ట్ ఫర్నెస్‌లు ప్రపంచం అంతట్లోకి పెద్దవి.1959లో నిర్మింపబడిన ఏడు బ్లాస్ట్ ఫర్నెస్సులే విస్తీర్ణాన్నుబట్టి ప్రపంచంలోని మొత్తం బ్లాస్ట్ ఫర్నెస్‌లు ఉత్పత్తి చేస్తూ వచ్చినంత దుర్కు ఇనుమును ఉత్పత్తి చేస్తున్నాయి.

రాబోయే ఇరవై సంవత్సరాల్లో దాదాపు రెండు బ్రిలియన్ డూబుళ్ళ మొత్తం కేపిటల్ పెట్టుబడులు పెచ్చింపబడుతుందని "ప్రవ్దా" తెలియజేస్తున్నది. దేశంలో గృహనిర్మాణాల పరిశ్రమ బ్రహ్మాండంగా అభివృద్ధి చేయబడుతున్నది. గృహనిర్మాణ పరిశ్రమలో ప్రస్తుతం రెండు లక్షలమంది పనిచేస్తున్నారు వారిలో మూడవవంతు మంది సాంకేతిక సాంకేతిక, ఉన్నత విద్యను పొందారు.

ఈ నెల 1వ తేదీన హైద్రాబాద్‌లోని ప్రభుత్వ బేసిక్ ట్రైనింగ్ స్కూల్ లో "స్త్రీవిద్య" అనే అంశంపై చర్చా గోష్ఠిని రాష్ట్ర విద్యాశాఖ మంత్రి శ్రీ పట్టాభిరామారావు ప్రారంభించినప్పటి దృశ్యం

కవి పండితుడు 'శ్రీపాద'

ఆంధ్రగీర్వాణ భాషలు రెండింట అసమానపండితులై బహు గ్రంథములు రచించి ప్రశస్తి కెక్కిన ఆధునికాంధ్ర విద్వత్కవి పుంగవులలో కీ.శే. శ్రీపాద కృష్ణమూర్తి గారగ్రగణ్యులు. వారు కేవల కవి పండితులు మాత్రమే కాక యవధానులై, యుభయ భాషలందు బెక్కుచోట్ల అష్టశతావధానములొనర్చి అఖండములైన సత్కార గౌరవములంది యుండిరి. శ్రీనాథకవి సార్వభౌమునివలె కనకాభిషేకమును, ఆంధ్ర కవితా పితామహునివలె గండపెండేరమును పొంది ఆంధ్రదేశమునసేకాక యావచ్ఛాతత దేశమునను కీర్తిగాంచి మించిరి, వారు కీర్తిశేషులగువరకూ ఆంధ్రప్రదేశ ప్రభుత్వస్థాన ఫీఠమలంకరించి, అంతము వఱకు కవితావ్యాసంగమొనరించుచు ఆంధ్రదేశీయుల నలరించి యుండిరి, లాక్షణికులు కవితాహేతుగుణములు మూడును వారి యందు పూర్వసమ్మేళన మందినవి.వారు తాము సత్కారముల నందుటతో,దృష్టి పొందక శక్తికిమించి కూడనితరులను సత్కరించుచు, దాతృతౌదార్యములకు నిధులై, షట్కర్మనిరతులై పూర్ణపురుషాయుషము ననుభవింపజాలిన సుకృతాత్ములు జీవితములో వలెనే కవిత్వమునందును సంప్రదాయము నుజ్జగింపరుండుట వారి యాదర్శము. వారెంత పండితులో అంత కవులు, ఎంత దానపాత్రులో అంత దాతలు, ఎంత లౌకికులో అంత నిష్ఠాపరులు. కవిత్వమునకు చాందసత్వమునకును పొందు పొసగదను సామాన్యాభిప్రాయమునకు వారపవాదము. సత్య విషయములన్న దాని నున్నట్లు నిర్భయముగా వెల్లడించుటలో వారికి వారే సాటి వారి వల్కుదారుణా ఖండల శక్తిమత్కల్యమైనను నిందుమనంబు నవ్య నవనీత సమానము.

బహుగ్రంథ కర్త

శ్రీ శాస్త్రిలుగారు రచించిన గ్రంథముల సంఖ్య సుమారు రెండు వందలుండును. అందు పెక్కు ముద్రితములైనవి. వారు పురాణములు రచించిరి. పద్య ప్రబంధములు ప్రకటించిరి. నాటకములు నిర్మించిరి. బహు గ్రంథములు రచించినవారు పలువురుండవచ్చును.కాని శ్రీ శాస్త్రిలవారి పేరు విన్నంతనే ఎవ్వరికైనా విస్మయాక్రాంతులు కానర్పునది. వారు భారత భాగవత రామాయణములు మూడింటి నొక్క చేతిమీదుగా రచించి ప్రకటించుట ఇవిగాక వారు గణేశ పురాణమును కూడా సంతరించియుండిరట. ఈ గ్రంథములన్నింటిని పరిశీలించినవారికి కవితాధార అప్రయత్న సిద్ధమైయనర్గళమైయలరాలెనని తోపక మానదు. ఆంధ్ర వాఙ్మయము నందే కాదు. ఏ వాఙ్మయమందైనను ఇన్ని గ్రంథములు రచించిన వారిసంఖ్య చాల అల్పమై యుండును.

భారత ప్రీతి

వ్యాసరచిత భారతామ్నాయమును కవిత్రయము వారును, భాగవత పురాణమును బమ్మెర పోతనామాత్యుడును ఆధ్రీకరించి యుండిరి. ఆంధ్రీకరణము అన్న పేరేకాని నిజముగా వారి రచనలు స్వతంత్ర పద్యములే. కవిత్రయము వారు సంస్కృత భారతమునను వదించినప్పుడు దర్శకత్వ నిమ్నోధ్వరకములైన భాగములు పెక్కింటిని పరిహరించి దాని పరిమాణము నించుక తగ్గించిరి. పోతనామాత్యుడు సహజ భక్తికి వశుడై కూడ జతచేసి దాని పరిమాణము పెంచుక పెంచియుండెను. ఈ విధముగా వారి రచనలత్యంత రసబంధురము లయ్యెను మూలమును యథాతథముగా గమనగించిన దేవతామాహాత్మ్యములు కావు.వారిని పరికించునప్పుడు వ్యాసుని పగవారుని శాప సంపదలోనూ తెలుగు కవిపుంగవుల ఆత్మీయుని కూడ పరిశీలించి హృదయనీయులు హత్తుకొనక మానరు. శ్రీ శాస్త్రిలవారు సంస్కృతము తెలియని తెలుగు పాఠకులకు వ్యాసుని భారత భాగవతామృతములను దయాతథముగా నవనీతమునుటకై ఈయనుపాదములకు పూని యుండిరి. కవిత్రయము వారి భారతముపుడగా మరల భారతాంధ్రీకరణ జేయుటని తలంచువారి నుద్దేశించి శ్రీ శాస్త్రిలవారు....

కన్నయ తిక్కనాది కవిసార్వుల
కన్నను మిన్నగాదె తెలుగు
గున్నుదుపంగలాడ నడికుండు నునే
నవినాదు. గ్రంథమం
దున్నెరసులో కొలంతలును దోచు
నటంచునున్నాడు, పెండియుం
బన్నుటభారతేష్టనను బట్టిన
వావల మందుసెంచుడీ.
అని సమాధానము చెప్పియున్నారు.

భారతము పై వారికి గల ప్రీతి అబాల్య సిద్ధమైనది. వారి జనకులు వారి కయిదారేండ్ల ప్రాయము వచ్చినప్పటి నుండియు భారతము పురాణముగా చదివి, యందలి కథలు వారికి బోధించుచుండిరట. ఇదియే వారికి భారతంపై నత్యంతప్రీతి జనించుటకు హేతువై వారిని యథా మూలాంధ్రీకరణమునకు ప్రేరేచినది.

రచనారీతి

సంస్కృత భారతమును మూలానుసారముగా తెనిగించుటకు యత్నించిన వారింకను ఇర్వురుముగురు కలరు. కాని వారందలి కొన్ని భాగముల ననువదింపజాలిరేకాని పూర్తిగా ననువాదము చేయజాలరైరి. అందుచే సంస్కృత భారతమునకు శ్రీ శాస్త్రిలవారి అనువాద మొక్కటే సమగ్రమైన యథామూల పద్యాంధ్రీకరణము. వారి ఆంధ్రీకరణ విధానమునుసూచించుటకై ఒక్క ఉదాహరణ.

రచన

డి. వెంకటావధాని

నాస్యచ్ఛిద్రంపరం పశ్యేచ్ఛిద్రేణ పరమన్వయాత్
గుహ్యేష్కార్మ ఇవాంగాని రక్షేద్విపర మాత్మనహా॥

ఇది ఆది పర్వమున కణికుడు ధృతరాష్ట్రునకు నీతి బోధించిన ఘట్టములో నిది దినిని నన్నయ——.

అమలినమతి నాత్మచ్ఛిద్రముల నన్యు
లెఱుంగకుండఁ దానన్యచ్ఛి
ద్రములిమ్ముగ నెఱుఁగుచు దేశము
గాలమునెఱిగి మిత్రసంపన్నుండై.

అని స్వతంత్రముగా తెనిగించెను. శ్రీ శాస్త్రిలుగారు.

తన ఛిద్రములెఱుఁగింపకొరుని
ఛిద్రములెఱుఁగి కార్య
రూఢి మెలగుచున్

అమ్మనుజేంద్రుడు రాజ్యాంగములను గూర్మమురీతిలోన డాపగవలయున్.

అని యథామూలముగా నాంధ్రీకరించి యుండిరి.

శ్రీ శాస్త్రిలవారి యనువాదమున కవిత్రయము వారివేళాక శ్రీనాథులగు పూర్వకవులయి పోలికల గడుగున గోచరించుచుండును. "నిండు మనంబు నవ్యనవనీత సమాన" మిత్యాదిగా గల నన్నయ పద్యమును శాస్త్రిల వారు రచించిన ఈ క్రింది పద్యముతో పోల్చి చూచిన ఈ విషయము స్పష్టమగును.

ధరణీ దేవుని మానసంబు
నవనీత ప్రాయముంబల్కు బంధుర
ధారానిశితాసిమల్యమిది
రెండున్ రాజవంశం బిసన్
బరికింపన్ విపరీత సుందరను
శాపంబుం దొలంగింప భూ
సురవంశాగ్రణి నేర్చు, నేరఁడు
మహీశంబెట్టి వాఁడే నియన్

అట్టి శ్రీ శాస్త్రిగారు సభా పర్వమున వ్రాసిన"సకలోపవన వృక్ష సంశోభితంబులు దీర్ఘికామలసరో దీపితము" లను పీఠపద్యమును చదువునపుడు "మరీచి ధూళీపాళి పరిచితంబులు మాడి బంధాశ్మలవణ పాడిందమము" లిత్యాదిగా గల శ్రీ నాథుని కాశీ ఖండము నందలి పీఠము స్మృతికి వచ్చితిరును. శ్రీ శాస్త్రిగారు కోడొకరో మృదు మధుర సంస్కృత సమాసములను గుంపించియు, కొందొకరో తేటతెలుగు పలుకుల పొలుపులులికించియు, కొందొకరో పోతనవలె నను ప్రాసాద్య లంకారములు ప్రయోగించియు భారతానువాదమును లాక్షణికమైన భాషలో అనర్గళమైన ధారతో పదివరకు గద్య జేయముగా వారించిరి. "గన్న విద్దల కన్న మిన్నగా ప్రజలెన్ని పన్నెంచి నన్న లోకోన్నతుండ"మ ఆదిసర్వమందలి పీఠము వారి వృత్తాను ప్రాస ప్రయోగమునకు జాత్యాణము,

దైత్యుల్ నిత్య పరాక్రమ క్రమల సద్దైర్యాతి శౌర్యంబునం బ్రత్యాలీఢ సబ్రహ్మలై సగితిరత్న ప్రాత హేమచ్ఛటా ప్రత్యావారవిహారి భూతిసమరవ్యాపారులై పోడనా దిత్యుల్ సద్యోర్య ముదక్కి దైర్యము చెడన్దిక్కుల్ విలోకించుచున్

గరుడోపాఖ్యానమునకు ముందున్న దేవదానవ యుద్ధవర్ణన లోని ఈ పద్య మోజోభరితమై వీర రసమును ఉచితముగా పోషించుచున్నది. ఇట్లే శ్రీ శాస్త్రిగారు శృంగార కరుణా దృష్టస్వ రసములను గూడ సుచిత పదప్రయోగ సమంచితములగు పద్యములతో మనోహరముగా పోషించియుండిరి. శ్రీ శాస్త్రిలవారి వారాంధ్రీకరణ విధానమే భాగవత రామాయణములందు కనిపించును.

ఋణము చిలువ

గౌతమీ మహాత్మ్యము, సత్యనారాయణో పాఖ్యానము, గజానన విజయము. సావిత్రి చరిత్రము మున్నగునవి. శ్రీ శాస్త్రిలవారి ఇతర పద్య రచనలలో ముఖ్యములైనవి. ఇవి యన్నియు మృదు ప్రయోగమునకును, నిర్దుష్టమైన భాషకును, కుంటులేని ధారాశుద్ధికిని పట్టుకొమ్మలు యాజ్ఞవల్క్య చరిత్రమును. భారమందలిభ గవద్గీతా సనత్సుజాతీ యాధ్యాయ వాదములను శ్రీ గారి తత్త్వ విద్యా పరిజ్ఞానమునకును, దురవగాహములైన తాత్త్విక విషయములను కూడ సుబోధముగా వివరించు ప్రజ్ఞకును తార్కాణములు మరణమునకు ముందు శ్రీ శాస్త్రిగారు రాష్ట్రపతి శ్రీ రాజేంద్ర ప్రసాదు జీవితమును గూర్చి రచించిన సంస్కృత కావ్యము వారి సంస్కృత భాషాపాండితికిని. ఉభయ కావ్యరచనా ప్రౌఢకిని నిదర్శనము. శాస్త్రిగారికి పూర్వ కవి సత్తములలో శ్రీనాథుడున్న ప్రీతి మెండు. వారొకప్పుడు చెప్పిన"గౌతమీ మాహాత్మ్యకర్త కంఠము జుట్టుకొని యుండెనేకదా ఋణము చిలువ" అని సీస పద్యమిందుకు తార్కాణము.

నాటకకర్త

శ్రీ శాస్త్రిగారు వేణీ సంహార నాటకమును సంస్కృతము నుండి అనువదించుటయే గాక పెక్కు స్వతంత్ర నాటకములను కూడ నిర్మించియుండిరి. అందు కలభాషిణి, భోజరాజ విజయము, శ్రీనాథకవి రాజీయము, బొబ్బిలియుద్ధ నాటకము ముఖ్యములైనవి. వీనిలో వీరరస ప్రధానమైన బొబ్బిలి యుద్ధనాటకము పలుసార్లు ప్రఖ్యాత నటీనట వర్గములచే రంగమున ప్రదర్శింపబడి పలువురు సామాజికుల నానందపరవశులజేసినదని, ఇందు వీరకరుణ రసములను పోషించు పట్టను పాత్రల శీలములను చిత్రించువట్లను, సన్నివేశములకు తగినట్లు రసస్ఫోరకముగా పద్యములను రచించుపట్లను శ్రీ శాస్త్రిగారు చూపిన ప్రతిభ ప్రశంసనీయమైనది. శ్రీ నాథ కవి రాజీయమున నాకవి సార్వభౌముఁడు డిడిమునోడించి కనకాభిషేక గౌరవ మొందిన ఘట్టమును శ్రీ శాస్త్రిగారు సరసముగా వర్ణించియుండిరి.

విమర్శకులు

సంస్కృత కవి జీవితములు, తెనాలి రామకృష్ణ చరిత్రము కాళిదాస విలాసము మున్నగునవి శ్రీ శాస్త్రిగారి వచన రచనలు. బ్రహ్మానందమనునది వారు రచించిన అచ్చ తెనుగు కావ్యము శాస్త్రిగారు కవులై కావ్యములు రచించుటతో నూరకుండక కళానిధి అను ముద్రణాలయమును స్థాపించి, మూడు నాలుగు పత్రికలను కూడ నడిపియుండిరి. కౌతమి, వజ్రాయుధము. మూసవనేవ, పంచేమాతరం అనునవి వారు రచించిన విమర్శలు పెక్కిందు ముద్రితములైనవి. గ్రంథములకే కాక గ్రంథకర్తలను కూడ దుయ్యబట్టునవగుటచే వారి విమర్శలలో తీవ్రత నాలు కొంత హెచ్చుగా కనిపించును.

అవధానం

అవధాన సందర్భములలో శ్రీ శాస్త్రిలవారు ప్రదర్శించిన సమయస్ఫూర్తి. పాండిత్యము మెచ్చదగినవి. వారు వంగదేశమందలి మయూర పట్టణమునకేగి అటు సంస్కృతనగరమున అవధాన మొనరించి ఆ సంస్థానాధీశుని సత్కారములందుజాలిరి. వారి సమస్యా పూరణములు రమ్యములుగా నుండును. "కుశిం కుమారేకరే పరిలునాతి పంచారసమ" వజ్రాణమలంకరించి వనితకుచయుగళ" అను సమస్య అను నాను పూరించిన క్రమమందుకు తార్కాణము

సహజౌదార్యం

శ్రీ శాస్త్రిలవారికి వారి శిష్యుడు చూడామణియైన చళ్ళపిళ్ళకవి బహిరంగ సభలో గండపెండేరమును తొడిగిన సందర్భమున శ్రీ శాస్త్రిలవారు నాకిరిచ్చిన గండపెండేరమిలన్ నా స్వత్వ మెవాటికిం
గాకుండున్ మిగులేమ ప్రాణములలో
నన్నిట్టు నందాక నా
జాలాల్యిలపిల్ల పట్టి లేదకుండున్
దని నాంధ్రాన
ప్రాశాస్త్యంబును యీనివర్తిటి వసింప
జేయు స్వంతంబుగన్ -

అనిచెప్పి తమ సహజ ఔదార్యమును వెల్లడించిరి. శ్రీ శాస్త్రిగారి వ్యక్తిత్వము చాలా గొప్పది కవిత్వము, పాండిత్యము దయదుర్గుణ నిరసనము. స్వాతంత్ర్యము వియమము మున్నగు విరుద్ధము లనుకొనబడు గుణములేక త్రవుంజీవించి యావర్భవించిన పుణ్యమూర్తి ఆయన.

(వాణి సౌజన్యంతో)

సోషలిస్టు వ్యవస్థలో ప్రజల విశ్వాసానికి తార్కాణం

(ఆ)

ఎన్నికలఫలితాలపై కేంద్ర హోంమంత్రి శ్రీ శాస్త్రివ్యాఖ్య

న్యూఢిల్లీ, మార్చి 5

ఢిల్లీ పరిషత్ కాంగ్రెసుకమిటీ వారి యాజమాన్యమున జరిగిన బహిరంగ సభలో కేంద్ర హోంమంత్రి శ్రీ లాల్ బహదూర్ శాస్త్రి పుపన్యసిస్తూ- "మొన్నటి ఎన్నికల్లో కాంగ్రెసు సంస్థయేతరిగి అధికారంలోకిరాగలిగింది. అంటే, పరిజానికానికి సాంఘిక వ్యవస్థాపనమీద, పరిజాస్వామ్య సిద్ధాంతాల మీద వున్న నమ్మకాన్ని తెలియజేస్తోంది పరిజాస్వామ్యపు రోజుల్లో వ్యక్తులప్రాధాన్యతకన్న, సక్రమ కార్యకలాపాలను ఆచరించే పార్టీలకే ప్రాముఖ్యత యివ్వబడుతుంది. అట్టి ఆశయాలు గల పార్టీని గుర్తించే ప్రజలు ఎన్నుకోవడం జరుగుతుంది. అలాంటి సంస్థకే అన్ని విధాలా ప్రజలు బలం చేకూరుస్తున్నారన్న విషయంలో ఎట్టి సందేహం లేదు.

ఇక వెనుకటి రాజా హోదావాసన గలవాళ్లు ఎవరైనా వుంటే, వారు వ్యక్తిగతంగా భోగాలనుఅనుభవించడం ఎవరికి అభ్యంతరం వుండదు. కాని, వారంతా కలసి ఒకపార్టీగా తయారైతే మాత్రం ప్రజాభివృద్ధికి నిరోధకం కలుగచేస్తుందనడంలో ఎంత మాత్రం సందేహం లేదు.

దేశాభివృద్ధికి శక్తియుతమైన సక్రమ వ్యతిరేక పార్టీ వుండడం చాలా అవసరం. కాని, యిప్పుడు ఆ పచ్చే పార్టీలు ఎలాంటివీ అనే సందేహం కలుగుతోంది.

ప్రజల మత ప్రాబల్యాన్ని అనుకరించి ఏర్పాటైనది జనసంఘం. అది దేశంలో వైషమ్యాలను లేవదీసి, చీలికలు చేస్తుంది అని శ్రీ లాల్ బహదూర్ శాస్త్రి చెప్పారు,

ద్రవిడ మొన్నేటకజగం లాంటి పార్టీలను వుద్దేశించి అట్టి పార్టీలకు ప్రజలు తమఓటు విలువను గూర్చి, సద్వినియోగాన్ని గూర్చితగినంత శ్రద్ధతీసుకోకుండా ఓట్లు వేసినట్టు కనబడుతుంది కమ్యూనిస్టు స్వతంత్ర పార్టీలు అన్యోన్యంగా చేతులు కలుపుకొనుండడం ఆశ్చర్యకరమైన విషయం ఆర్థికాభివృద్ధి కార్యక్రమాల సంగతి ఎమీ తెలుసుకోకుండా కొన్ని పార్టీలు వెర్రికేకలు వేస్తున్నాయి అటువంటి పార్టీలనుప్రోత్సహిస్తే దేశంబలహీనత చెందుతుంది కొందరు ఎన్నికల ప్రచార సందర్భంలో ఎంత తప్పుడు ప్రోపగాండాలో ప్రజానీకానికి తెలియనిది కాదు. యదార్థాల్ని కప్పిపుచ్చి, అసత్య ప్రచారాలు చేసారు కొందరు. ఎట్టి అసత్య, అసందర్భ బొమ్మలతో సహా ప్రచారం జరిగిందో అందరికీ తెలిసిన విషయమే.

అట్టి అక్రమ విధానాలను అరికట్టే విధానం ప్రభుత్వం తర్వలోనే అలోచిస్తుంది. ప్రజల కష్టాసుఖాలను గుర్తించి, ఎట్టి నిర్ణయాలు వారికి సంతృప్తిని యిస్తాయో అట్టి వాటిని ప్రభుత్వం ఆలోచించి, ఆచరిస్తుందని శ్రీ శాస్త్రి వివరించారు.

సోవియట్ రష్యాలో రైల్వే రవాణా

మాస్కో, మార్చి 5

గతసంవత్సరం సోవియట్ రైల్వేలు జరిపిన రవాణా ఒక ట్రిలియన్ 564 బిలియన్ టన్నులలో మీటర్లు ఈ మొత్తం అమెరికాలోకంటే రెండింతలు యెక్కువ; ప్రపంచంలో జరుగుతున్న రవాణాలో 40 శాతం.

ఈ వివరాలు నేడు "గోమ్సోమోల్స్కాయా ప్రవ్దా" లో సోవియట్ దేశ రవాణాశాఖ మంత్రి బోరిస్ బెస్పేవ్ చేత యివ్వబడ్డాయి.

ప్రస్తుతం సోవియట్ దేశంలో బ్రిటన్, ఇటలీలలో జరుగుతున్న దానికంటె యెక్కువగా వస్తువుల రవాణా జరుగుతున్నదని రవాణాశాఖా మంత్రి తెలియజేశారు. 1960 నాటికల్లా సోవియట్ దేశంలో వస్తువుల రవాణా మూడింతలకు పెరుగుతుంది. ప్రయాణీకుల రవాణాకూడా బాగా పెరుగుతుంది.

కాంగ్రెస్ అభ్యర్థులను ఓడించిన వారిని పార్టీలో చేరనివ్వరాదు

(ఆ)

అధిష్ఠాన వర్గానికి శ్రీ అనంత శయనం అయ్యంగార్ సూచన

తిరుపతి, మార్చి 5

ఈ మధ్య జరిగిన ఎన్నికలలో కాంగ్రెస్ అభ్యర్థులను ఓడించిన అండిపెండెంటు అభ్యర్థులను కాంగ్రెస్ వంచకులని వ్యకూడదని లోకసభాధ్యక్షులు శ్రీ ఎం. అనంత శయనం అయ్యంగారు కాంగ్రెసు అధిష్ఠాన వర్గంవారికి తెలియజేసారు.

పై విషయాన్ని యిటీవల తిరుపతిలో శ్రీ అయ్యంగారు ఎన్నికల సందర్భమున జరిగిన సన్నాహసభలో తెలిపారు.

మొన్న జరిగిన ఎన్నికలు రాజకీయ విభేదలకన్న, జాతిపై బహుమ్యాలను పురస్కరించుకుని జరుగుట చేతనే కాంగ్రెసు కొన్ని నియోజక వర్గాలలో అపజయం పొందవలసి వచ్చిందనీ, ఎన్నికల ముందు పరిస్థితి కన్నా ఎక్కువగా ప్రజలే తగు అభ్యర్థి పేర్లను సూచించడం మంచిదనీ, అన్నివర్గాలవారికి కాంగ్రెసు సంస్థ ఒక్కటే రక్షక ప్రదమైనదనీ శ్రీ అయ్యంగారు తెలిపారు.

"పాక్ రాజ్యాంగం సాహసయుతమైన యత్నమట"

—*—

ఛస్టర్ బౌల్స్ వ్యాఖ్య

న్యూఢిల్లీ, మార్చి 5

పాకిస్తాన్ నూతన రాజ్య

అగ్నిదేవుని సైతం గడగడలాడించే ఫైర్ ఇంజన్

(అగ్నిమాపకదళ వారోత్సవాల సందర్భంగా ఆ దళం సత్యులు ఆర్తరక్షణలో ప్రాణాలనుసైతం ఒడ్డిచేసే మహత్తర సేవను వివరించే వ్యాసాన్ని ప్రచురిస్తున్నాము)

గణగణ గంట మోగిస్తూ ఎటునో మోటారు కారు అదిపై ఆరోడ్డుపైన శరవేగంగా పరుగిడుతుంటే, అదే ఫైర్ ఇంజన్. పూర్వకాలపు, యూనాని, సైనికులు వాడినవంటి టోపీలు పెట్టుకొని ఎంత టీవిగా, గంభీరంగా కూర్చున్నారో చూడండి ఆదళంవారు. అది అలా వెళ్ళుతుంటే చూచుటకుఎంత వినోదంగా ఉండంటారా,అదే పొరబాటు.అదీ ఎందుకు వెళ్ళుతుందో తెలిసే, వినోదానికి బదులు మనకు విచారమే కలుగుతుంది ఫైర్ ఇంజన్ ఫైర్ స్టేషన్ నుండి ప్రమాదస్థలానికి వెళ్ళుటకు ముందు ఎంతో గర్జింధం జరిగి ఉంటుంది. అదేమిటో బహుశ మీకు తెలుసునను కుంటాను. ఏమీ? వివరంగా తెలియదంటారా. ఇంత ఆశ్చర్య అయితే ఎట్లా చెప్పండి ఆశ్చర్యయే అనర్థాలకు మూలం అగ్నిమాపక దళం వారు వర్షికి సంవత్సరం, అగ్నిమాపక హారోత్సవాలు భారత దేశమంతటా జరుపుతూ అగ్నిమాపకాన్ని గురించిఎన్నో విషయాలు తెల్పుతారు కదా? అనావసరమని మీరు వింటూ లేరా? లేక వినికూడా మరచి పోయినారా? దీనిలో ఏదైనా మీరు చేసేది పొరపాటే నని నా ఉద్దేశం అయినా ఫరవాలేదు. ఈ సంవత్సరం కూడా అగ్నిమాపక వారోత్సవాలు అప్పుడే ఆరంభమయ్యాయి. ఈ వారం పొడుగునా వర్షికి "ఫైర్ స్టేషన్"లో ఏదో ఒక కార్యక్రమము జరుగుతూనే ఉంటుంది. నాతో రండి ఆదగ్గర ఉన్న "స్టేషన్"కు వెళ్లుదాము అదే స్టేషన్, అక్కడ ఏదో ఉపన్యాసం జరుగుతుంది. వినండి. సోదరులారా అగ్నిమాపకాన్ని గురించి తెలుసుకొనుటకు ముందు, అగ్నిని గురించి కొంత తెలుసుకొనుట మంచిది. పూర్వకాలం నుండి ఎన్నో జాతుల వారు అగ్నిని దేవుడని పూజిస్తున్నారు అర్యులు అగ్నికి అటపట్టు నైన సూర్య దేవుని పూజిస్తారు. పారసి జాతి వారు కేవలం అగ్నినే పూజిస్తారు. దేశాల్లో, పురాణాల్లో అగ్ని దేవుని గురించి ఎంతయో చెప్పబడి యున్నది, యజ్ఞ యాగాది క్రతువులల్లో అగ్నికే ఎక్కువ ప్రాముఖ్యం.పూర్వమానవుడు అగ్నిని, పూజించి భక్తితో వశపరచుకునే ప్రయత్నం చేసినాడు. నేటి మానవుడు తన శక్తియుక్తులచే వశపరచుకోజూచుచున్నాడు. అగ్ని యొక్క శక్తి అపారమైనది. అనాతమైనదని నశింప చేయజాలనివస్తు వేదియు లేదు. అందులో అగ్నినిసర్వభక్షకుడు డంటాము. అగ్ని లేని చోటుకూడా దాని. చివరకుతనకుపరిరోధియైన సముద్రుని గర్భమందు కూడా ఇడజాగ్ని 'రూపంలోదాగి యున్నది. అగ్నిలేనిదే స్పష్టికి కదలికే ఉండదు, ఆగిపోతుంది అగ్నియే చైతన్యము. అది మహత్తర శక్తిని అదుపులో పెట్టుకొనుటలో చాలా వరకు కృతకృత్యుడై, నీలైనంతవరకు ఇంకా లోగతీయాలని ప్రయత్నము చేసే మానవుని శక్తి మాత్రి మేమంత తక్కువది కాదు. జిల్లాడీన్ మంత్రి దివ్యశక్తితో కొండంత రాతినుణ్ణి వశంలో పెట్టుకున్నట్లు, మానవుడుకూడా ఎన్నో పరిశోధనలు, ప్రయోగాలు జరిపి అగ్నివంటి మహాశక్తిని సంపూర్ణంగా వశీకృతం చేసుకోవాలని ప్రయత్నిస్తున్నాడు.

ఇది యంత్ర యుగమంటే చాలదు అణుశక్తి యుగమనాలి. నేడు చాలా పరకు యంత్రాలు అణుశక్తిచే నడుస్తున్నవి. మానవుడు ఇంతటితో ఆగక ప్రకృతినే తన గుప్పిట్లో పెట్టుకోవాలని అవిశ్రాంతకృషి చేస్తున్నాడు. మానవుల అదృష్టాన్ని ప్రభావితం చేసే గ్రహాల అదృష్టం నేడు మానవుని దయాదాక్షిణ్యాలపైన ఆధారపడి ఉన్నది.

ఇతర శాఖలలో సాగినంత ప్రగతి, అగ్నిమాపక శాఖలో జరుగలేదనే చెప్పాలి. శాస్త్రవేత్తలు దీనిని గమనించి యీ శాఖను కూడా అభివృద్ధి చేయుచున్నారు. ఇంజనీయర్లే కాక సాధులంతా కూడా దీని ప్రాముఖ్యతను గుర్తించి, తగు విధంగా ముందడుగు వేయకపోతే ప్రగతి దుర్గతిపాలు కాగలదు, చెప్పే యీ విషయాలను ఒక చెవితోవిని రెండవ చెవితో వదలివేసిన ప్రయోజన ముండదు. ప్రగతి మాత్రం కాబాలి బాధ్యతలు వద్దనుట మూర్ఖత్వమౌతుంది. బండిప్రయాణం కంటె విమాన ప్రయాణంలో ప్రమాదమెక్కువగా నున్నది. అట్లని విమానప్రయాణం మానుకుంటున్నామా?

ఇది ఇంతటితోవదలి అసలు విషయానికొస్తాను. అగ్ని ఉత్పత్తి కరబూడువస్తువులుండుట అత్యవసరము. 1. ఉష్ణోగ్రత 2. వాయువు 3. కాలే వస్తువు, ఈ మూడు అవసరమున్న కాళ్ళలో కలిస్తేనే అగ్ని పుడుతుంది. వీటిలో, ఒకవస్తువును అంటే, గాలినే కాని ఉష్ణాన్నే కాని, కాలేవస్తువునే కాని వేరు చేసిన నిప్పుఉండదు. ఆరిపోతుంది. ఇలా రేమాకు మూడేమూడు ముఖ్య లక్ష్యాలున్నవి. ప్రథమం, ప్రాణరక్షణ, రెండవది ఆస్తిరక్షణ మూడవది అగ్నిని ఆర్పుట.

ఒక 'ఫైర్ ఇంజన్' 'స్టేషన్' నుండి ప్రమాద స్థలానికి చేరాలంటే మీ సహకారమెంతో అవసరం. ప్రమాదం కలిగిన వెంటనే టెలిఫోన్ ద్వారానైన, లేక ఇంకే విధంగానైనా దగ్గరలోఉన్న స్టేషన్‌కు సమాచారం పంపుట, వీలైనంత త్వరగా అడ్రస్ ఇచ్చుట, చౌరస్తావద్ద ఒక మనిషినిలిపి, వచ్చే ఫైర్ ఇంజన్‌కు సరియైన మార్గదర్శకత్వం చేయుట, ఇవి మీరు ఎంతో నేర్పుతో చేయవలసి ఉంటుంది. అప్పుడే ఫైర్ ఇంజన్ సమయానికి ప్రమాద స్థలానికిచేరి అగ్నిని ఆర్పగలుగుతుంది. లేనిచో అంతా కాలికూలిన తర్వాత ఫైర్ సర్వీసువారు వచ్చారనే అన్యాయమైన అపవాదు మా నెత్తిన మీరేరుద్దుతారు. పిలుపు అందగానే ఏ మాత్రం ఆలస్యం చేయకుండా చెప్పులు బద్దలయేటట్లు గంట మోగిస్తూ ఫైర్ ఇంజన్ ప్రమాద స్థలానికి వెళ్లుతుంది. గంట మోగించడంలో ఎన్నో ఉద్దేశాలున్నవి. అందులో రెండు మాత్రమే మీకు తెల్పుతారు. గంట మోగించడం, హోటళ్ళల్లో టీ తాగేవాళ్ళు, ఇండ్లల్లో కూర్చున్న వాళ్లందరూ రోడ్డుపైకి రావాలనికాదు, రోడ్డుపైన ఎవ్వరైనాఉంటే తప్పుకొని ఇంజన్‌కు దారి ఇవ్వమని దాని ఉద్దేశం. సంవత్సరాల తరబడిగా యీ విషయాలు తెలిపిన పొరులే ఎంతో ఆశ్చర్యగా ప్రవర్తిస్తారు. ముఖ్యంగా మారు మూలల నుండి, సందుగొందుల్లోనుండిపైకిల్లపైన కార్లపైన వచ్చేవారు, గంటానాదం ఖబర్ దార్ అని చెబుతుంటే వినికూడా అశ్రద్ధగా మైన్ రోడ్డుపైకి వచ్చేస్తారు. అప్పుడు నేరుగా, వేగంగా ఇంజన్‌ను పరుగెత్తించే డ్రైవరును ఈ హటాదాగమనం చికాకు పరుస్తుంది. వారిని కాపాడే ఉద్దేశంతో ఎటో ఒక వైపుకు ఇంజను తిప్పుతాడు అప్పుడే ప్రమాదం సంభవిస్తుంది. మొన్నటి ముషీరాబాద్‌లో జరిగిన ప్రమాదాన్ని గురించి బహుశః మీకు తెలిసియే ఉంటుంది. అది కేవలం ఒక నిర్లక్ష్యపు పొరుడు చెసిన పొరపాటు వల్లనే కలిగింది. మామాటలను శ్రద్ధగా విని వాటిని అమలులో పెట్టిన ఇటువంటి ఆపత్తులు జరుగనేరవు. ఇంజన్ కూడా సమయానికి ప్రమాద స్థలం చేరగలుగుతుంది. రెండవ ఉద్దేశం. ఈ గంటానాదం ఈశ్వతళంఖారావ మోయన్నట్లు అగ్నిని చిక్కుకుని చచ్చుటకు సిద్ధపడియ్యే వారికి ధైర్యాన్ని కలిగిస్తుంది. ఫైర్ సర్వీసు వాళ్లు వస్తున్నారు ఎట్లాగైనా నన్ను బయటకు తీస్తారనే ఆశకలిగి ఉడికిపోయ్యే తన శక్తులను సమకూర్చుకుని తన ఉనికిని తెల్పే చివర ప్రయత్నం చేసి కృతకృత్యుడౌతాడు ప్రమాదాన్ని తెలుపుటలో ఏమాత్రం జాప్యం పనికి రాదు. కాలేది నాయిల్లు కాదుకదా అనుకోకూడదు. ఇకముందు కాలేది నీ యిల్లు కూడా కావచ్చు.

కార్లలో ఉన్నపిట్రోల్ టాంకులకు దగ్గరగా నిప్పుపుల్ల వెలిగించ కూడదని మేము చెనిపిల్లు కట్టుకొని చెబుతాము. దానికి ఎంతో మంది నవ్వుతారు. మేము ఎన్నో ఏండ్ల నుండి అలాచెస్తున్నాము. ఇంతవరకు ఎలాంటి ప్రమాదము కలుగలేదు అని అంటారు. దురదృష్ట వశాత్తు ఎప్పుడైనా పెట్రోల్ ఆవిరి ఎక్కువగా ఉండి వాతావరణ ఉష్ణము మండే దశకు వచ్చి యుండెనా పెద్ద ప్రేలుడు సంభవిస్తుంది. ఆ పొరపాటు చేసిన వారు తన పొరపాటుపై పశ్చాత్తాప పడుటకు కూడా మిగిలియుండరు. అందుకే అంటారు చేతులు కాలిన తరువాత ఆకులు పట్టుకున్న లాభం లేదని. ముందు జాగ్రత్త ఎల్లప్పటికి మంచిది. సిగరెట్టు బీడీలు ముట్టించుటకై అగ్గిపుల్ల వెలిగించి, పారవేసే టప్పుడు చూడకుండానే కిటికీలోనుండో లేక ప్రకకులలో అశ్రద్ధగా, నిర్లక్ష్యంగా పారవేస్తు అదొక స్టైలుగా అనుకుంటారు. ఇది సర్వసామాన్యంగా జరిగే విషయం. ప్రమాదవశాత్తు అపుల్ల ఏండు గడ్డిపైననో, లేక గుడ్డపీలికపైననో పడెనా, అది అంటుకుని పెద్ద పెద్ద పరిమాణాలకు దారితీయవచ్చు. అగ్గిపుల్లకు తలభాగం ఉండి కాలి మెదకు లేదు దాని తలను వాడేటప్పుడు మన మెదడును కాస్తంత ఉపయోగిస్తే ఎన్నో ప్రమాదాలు తగ్గిపోతాయి.

అదుపులో ఉన్న అగ్ని మనకు సేవ చేస్తుంది. అదుపు తప్పెనా మనల్నే మ్రింగివేస్తుంది, కాబట్టి హామూలు నిప్పు మిరుగుడును కూడా తుదరంగా తలపవద్దు. ప్రపంచంలో జరిగిన పెద్దఅగ్నిప్రమాదాలు చిన్న మిరుగుడుల్లో సంభవించినవి. అగ్ని సేవకుడుగా చాలా మంచివాడు కాని, యజమానిగా చాలా చెడ్డవాడు, పూర్వము దుర్యోధనుడు, పాండవులను లక్కఇంట్లోపెట్టి కాల్చి చంపదలచినప్పుడు,పాండవులు ఒకసొరంగంద్వారా ప్రమాదంలోనుండ బయటపడతారు. అంటె ఆరోజుల్లోకూడా అగ్నిప్రమాదాలనుండి బయటపడే మార్గాలు ముందే యోచించిపెట్టుకునే వారన్న మాట. కాని నేటి నవనాగరికతా ప్రపంచంలోనున్న మనము అలా

అమెరికన్ వ్యోమగామి జాన్‌గ్లెన్ తొదసీయాన దృశ్యాలు

అంతరిక్షంలోకి తాను పయనించే సాధనమైన మెర్క్యురీ అట్లాస్ వాహనం పైకి జాన్‌గ్లెన్ ఎక్కుతున్న దృశ్యం



అంతరిక్షయాన ప్రత్యక్ష దృశ్యాలను, శబ్దాలను తీసిన చిత్రం

జాన్‌గ్లెన్ తొదసీ విహారానికి బయలుదేరేముందు తీసిన చిత్రం



కేప్ కానావెరాల్‌లోని రోదసి ఉపగ్రహాల ప్రయోగ వేదికపై మెర్క్యురీ అట్లాస్ అంతరిక్ష నౌకముందు జాన్‌గ్లెన్ నిలుచుని ఉన్న దృశ్యం

అమెరికన్ వ్యోమగామి. ఆయన సతి, పిల్లలు

లెజిస్లేచర్ కాంగ్రెస్ పార్టీ నాయకుల ఎన్నిక సమస్య

బీహార్, మైసూర్‌లో పోటీతప్పని పరిస్థితి

న్యూఢిల్లీ, మార్చి 5

మధ్యప్రదేశ్ శాసన సభా పక్ష నాయకుని ఎన్నిక విషయంలో రాష్ట్ర కాంగ్రెస్ నాయకులతో తాను జరిపిన చర్చలను గురించి, భోపాల్ నుంచి నిన్న ఇక్కడకు వచ్చిన శ్రీ యయన్. ధేబర్ నేడు ప్రధాని నెహ్రూతో కూ చేయము, ఏకొత్త ఇంట్లోనైనా ఉండవలసివచ్చిన, దొంగలురాకుండ బందోబస్తు ఉన్నదా లేదా చూస్తాము, కాని అగ్ని దొరకుండ, ఒకవేళ చొరబడినా మనకు బయటపడే మార్గాల ఏర్పాటు ఉన్నదా లేదా చూడము. దొంగలంటె ఉన్నంత భయము మనకు అగ్ని అంటె లేదు.

ఏకష్టమువచ్చినా ప్రజలకే కదా? వచ్చేది. వర్షాకాలంలో వరదలబాధ, వేసవిలో అగ్నిబాధ. చలికాలంలో శీతవాయువుల బాధ, ఈ బాధల నివారణకై ప్రభుత్వమెంతో ప్రయత్నం చేస్తుంది. దానికి మీరంతా కూడా చేదోడు వాదోడువతేనే ప్రభుత్వంకృషి ఫలించేడేశం పూర్తి బాగుతుంది.

చలికాలం సెలవు తీసుకుంటుంది. వేసవి ఆసన్నమౌతుంది. నిప్పంటుకున్న తర్వాత నీటికై నుయ్యి త్రవ్వినట్లు కాకుండ, దీపముండగానే ఇల్లు చక్కబెట్టుకొనుట మంచిది. మన కగుపించకుండా దాగియుండి, వేసవిలో విజృంభించాలని ఎదురుచూచే శత్రువును, నిర్జించే ప్రయత్న మిప్పటి నుండే ప్రారంభించుట మంచిది. సర్వసన్నద్ధత ఎప్పుడూ శ్రేయస్కరమే, ఫైర్ స్టేషన్ లేని ప్రతి గ్రామం నుండి కొంత మంది యువకులను దగ్గరలో ఉన్న ఫైర్ స్టేషన్‌కు పంపించి అగ్ని ప్రమాదాల నెదుర్కొనుటకు, మరియు అదుపుకు కావలసిన ట్రైనింగ్ ఇప్పించుట ఎంతో అవసరము. ఒక ఊరిలోకి మకూచికమే గాని, గత్తదేకాని వచ్చిన ప్రజలంతా ఏకమై రోగమనే ఆ శత్రువును పారదోలుతారు అట్లాగే అంతాకలిసి అగ్ని ప్రమాదమనే శత్రువు తమ గ్రామంలోకి రాకుండా ప్రయత్నం చేయాలి. అగ్నివల్ల కలిగే నష్టము జాతీయ నష్టము కాబట్టి ప్రజలంతా దీనిబాధ్యతై మన జాతీయ సంపత్తి ఈ ప్రబల శత్రువుకు ఆహుతి కాకుండా చూచి దేశాభ్యుదయానికి తోడ్పడతారని ఆశిస్తున్నాను.

చూచారా ఎంత మంచి విషయాలు తెల్పినారో? వీటినైనా మరవకుండా జ్ఞప్తికుంచుకొని అమలులో పెట్టండి. లేకున్న హారిక్రమ అంతా వెలిమిలో పెల్పిన వెన్న కాగలదు. ఇకవెడతాను.

సంజీవరెడ్డికితెలియచేశారు.

ఎన్నికలలో ఓడిపోయిన మధ్యప్రదేశ్ ముఖ్యమంత్రి శ్రీ డాక్టరు కైలాస్‌నాథ్ కట్జూ తిరిగి ఎన్నికలలో పోటీ చేయడానికి నిరాకరించారు.

నాయకుని ఎన్నికకై ఈ నెల 7 న జరగనున్న మధ్యప్రదేశ్ కాంగ్రెస్ లెజిస్లేచర్ పార్టీ సమావేశాన్ని పర్యవేక్షించ వలసినదిగా శ్రీ ధేబర్‌ను అధిష్ఠాన వర్గం అభ్యర్థించినది.

బీహార్, రాజస్థాన్ కాంగ్రెస్ లెజిస్లేచర్ పార్టీ సమావేశాలను నిర్వహించడానికై ఎ. ఐ. సి. సి. ప్రతినిధులుగా కేంద్ర ఎన్నికల సంఘ సభ్యుడు శ్రీ అతుల్య ఘోష్, కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి శ్రీ జి. రాజగోపాల్‌ను నియమించారు. బీహార్ రాష్ట్ర కాంగ్రెస్ లెజిస్లేచర్ పార్టీ నాయకుని ఎన్నిక ఈ నెల 7 న, రాజస్థాన్ లెజిస్లేచర్ పార్టీ నాయకుని ఎన్నిక రేపు జరుగుతుంది.

ప్రధాని నెహ్రూతో చర్చలు జరిపి బీహార్ ముఖ్యమంత్రి శ్రీ బినోదానంద ఝా నేడు పాట్నా తిరిగి వెళ్ళారు.

ప్రధాని నెహ్రూ, శ్రీ లాల్ బహదూర్ శాస్త్రులతోనూ, అధిష్ఠాన వర్గంతోనూ సంప్రదింపులు జరిపి ఉత్తర ప్రదేశ్ ముఖ్యమంత్రి శ్రీ సి. బి. గుప్తా నిన్న రాత్రి లక్నో తిరిగి వెళ్తున్నారు.

కాంగ్రెస్‌లోని ప్రత్యర్థి వర్గాల నన్నిటిని ఏకత్రాటిపైకి తెచ్చేందుకు మంత్రివర్గ విస్తరణకు శ్రీ గుప్తా పూనుకొంటున్నట్లు విశ్వసనీయ వర్గాల ద్వారా తెలుస్తున్నది.

బీహార్ మంత్రివర్గ రాజీనామా ఆమోదం

ముఖ్యమంత్రి శ్రీ బినోదానందఝా అందజేసిన తన మంత్రివర్గ పునరాజీనామాను బీహార్ గవర్నర్ జాకీర్ హుస్సేన్ ఆమోదించారు.

నూతన ప్రభుత్వం ఏర్పడేంతవరకూ ప్రస్తుత మంత్రి వర్గాన్నే కొనసాగించమని గవర్నర్ అభ్యర్థించారు.

నున్నట్టు తెలుస్తున్నది.

ప్రత్యర్థి వర్గంవారు శ్రీ ఝాతో శ్రీ కృష్ణవల్లభ సహాయ పోటీ పెట్టడానికై ప్రచారం సాగిస్తున్నారు.

శ్రీ ఝా తిరిగి ఢిల్లీ పయనం

ఢిల్లీనుంచి పాట్నాకు బయలు దేరిలక్నో చేరిన బీహార్ ముఖ్యమంత్రి శ్రీ ఝా, వాతావరణం సరిగా లేకపోవడం తిరిగి ఢిల్లీ వెళ్ళనున్నట్టు తెలుస్తున్నది.

శ్రీ ఝా పాట్నాకు రేపు రావచ్చని తెలుస్తున్నది.

మైసూర్ శాసనసభ పక్ష నాయకుని ఎన్నికలో పోటి అనివార్యం

మైసూర్ కాంగ్రెస్ లెజిస్లేచర్ పార్టీ నాయకుని ఎన్నిక సమస్యను ఎట్టి వివాదం లేకుండా సంస్కారిద్దామని అధిష్ఠాన వర్గం చేసిన యత్నం విఫలమయింది.

రాష్ట్ర కాంగ్రెస్ అధ్యక్షుడు శ్రీ నిజలింగప్ప, ముఖ్యమంత్రి శ్రీ వి. డి. జట్టి ఉభయులూ కేంద్ర హోం మంత్రి శ్రీ లాల్ బహదూర్ శాస్త్రితో గత రాత్రి సంయుక్తంగా సంప్రదింపులు జరిపారు ఈ సంప్రదింపుల సమయంలో కాంగ్రెస్ అధ్యక్షుడు శ్రీ సంజీవరెడ్డి కూడా ఉన్నారు.

నూతన కాంగ్రెస్ అసెంబ్లీ పార్టీలో మెజారిటీ సంపాదించిన శ్రీ నిజలింగప్ప పత్రికా విలేకరులతో ముచ్చటిస్తూ, ఈ వివాదంలో రాజీ ప్రసక్తి ఏ మాత్రమూ లేదన్నారు. ఈ నెల 8న జరగనున్న మైసూర్ కాంగ్రెస్ లెజిస్లేచర్ పార్టీ నాయకుని ఎన్నికకు ఒక ప్రతినిధిని పంపి తమ తమ బలాబలాలను తెలుసుకోవలసినదని తాను కాంగ్రెస్ అధ్యక్షుని అభ్యర్థించినట్లుకూడా ఆయన తెలిపారు.

ఈ పోటీలో తాను నిలబడే విషయాన్ని కాంగ్రెస్ అధిష్ఠాన వర్గం నిర్ణయించాలన్నారు. ఎన్నికలలో ఓడిపోయాననే దాలిస్తే, ఈ ఎన్నికలలో తాను పోటీ చేయగూడదనేట్లయితే, ప్రస్తుతానికి ఆ వర్గంలోని మరొకరిని నిలుపగలనని శ్రీ నిజలింగప్ప తెలిపారు.

నేడక్కడకు చేరిన శ్రీ జట్టి ప్రధాని నెహ్రూతోనూ, కాంగ్రెస్ అధ్యక్షుడితోనూ చర్చలు జరిపారు.

కాంగ్రెస్ లెజిస్లేచర్ పార్టీ వారు కొత్త ఎన్నికలలో పోటీ చేయడానికి ఓడిపోయిన అభ్యర్థికి అనుకూలంగా అధిష్ఠానవర్గంచర్యతీసుకోదనివిశ్వసనీయ వర్గాల ద్వారా తెలుస్తున్నది.

ఈ వివాదం సమస్య పరిష్కారానికాలాలు పరిశీలించేందుకై త్వరలో ఒక సీనియర్ కాంగ్రెస్ నాయకుని అధిష్ఠాన వర్గం బెంగళూరు పంపగలదని తెలుస్తున్నది,

శ్రీ సంజీవరెడ్డి నాయకత్వం హర్షదాయకం

శ్రీ జి కోటయ్య ప్రకటన

ఏలూరు, మార్చి 5

ఈ తరుణములో ఆంధ్రరాష్ట్రమునకు శ్రీ నీలం సంజీవరెడ్డిగారి నాయకత్వం అత్యవసరమని ఆంధ్రరాష్ట్ర జాతీయ కేసీసీ కాంగ్రెస్ ప్రధానకార్యదర్శి శ్రీజి. కోటయ్య యీ విధముగా ప్రకటన చేయుచున్నారు:

"శ్రీ సంజీవరెడ్డిగారు రాష్ట్రరాజకీయములను విడచి అఖిల భారత కాంగ్రెస్ అధ్యక్ష పదవి అలంకరించిన నాటినుండి మన రాష్ట్రములో అధికారము కొరకు ఏర్పడిన కీచులాటలో ప్రజలినము తా రాజకీయములపల్ల కాంగ్రెసు సంస్థ కొంత బలహీనపడిన దని ఒప్పుకొనక తప్పదు.

ఇటీవల ఒక కాంగ్రెసు శాసన సభ్యుడు పార్లమెంటరీ విధానమునకు భిన్నముగా రాష్ట్ర శాసన సభలో కాంగ్రెసు మంత్రిగారిపై విమర్శలేవ నెత్తుట ద్వారా చెలరేగిన వాదోపవాదములు సభానాయకత్వములోని లోపమును తెలియజేయుటకు ఒకమచ్చుతునక వంటిదనుట అతిశయోక్తిగాదు ఈ వాదోప వాదములు కాంగ్రెసు పార్టీని దుయ్యబట్టుటకు ప్రతిపక్షములకు మంచి అవకాశం కలిగినది.

ప్రతి పక్ష సభ్యులు ఎక్కువగానున్న యీ నూతన శాసన సభలో సమర్థుడైన సభానాయకుడు లేనిచో కొద్దిపాటి మేజారిటీలోవున్న కాంగ్రెసు పార్టీ ప్రతిపక్ష సభ్యులచేతిలో కట్టుకొనుట కొంచెం కష్టం కాకపోదు.

ఇట్టి తరుణంలో సమర్థులైన శ్రీ సంజీవరెడ్డిగారికిసభానాయకత్వంయిచ్చుట చాలా ఉత్తమమైన మార్గం శ్రీ సంజీవరెడ్డిగారి నాయకత్వం హర్షదాయకం".

ముఖ్యమంత్రి కైరాన్ నియోజక వర్గంలో తిరిగి పోలింగ్

జరపవలసిందిగా ప్రతిపక్షాల అభ్యర్థన

అమృత్‌సర్, మార్చి 5

పంజాబులోని వివిధ ప్రతిపక్ష పార్టీల ప్రతినిధుల సమావేశ మొకటి మాస్టర్ తారాసింగ్ యింట్లో జరిగింది.

శాసన సభకు ఎన్నికైన ముఖ్యమంత్రి ప్రతాప్ సింగ్ కైరాన్ నియోజక వర్గం సర్‌హాలాలో పోలింగ్ తిరిగి జరగాలని ఈ సమావేశంలో పాల్గొన్న వారు డిమాండ్ చేస్తున్నారు.

విద్యార్థుల నీతిబాహ్య చర్యల నివారణ

(౧)

యూనివర్శిటీలకు ప్రత్యేకాధికారాలు ఉండాలి

శ్రీ బి. పి. సిన్హా సూచన

బెంగళూరు, మార్చి 5

విద్యార్థులలోనీతి బాహ్యమైనప్రవర్తన అరికట్టేందుకు విశ్వవిద్యాలయాలు సమర్థవంతమైన చర్యలు తమ విధానాలను రూపొందించు కోవాలని భారత రాష్ట్రపతి న్యాయమూర్తి శ్రీ బి. పి. సిన్హా ఈ రోజు యిక్కడ జరిగిన విశ్వవిద్యాలయ మొదటి స్నాతకోత్సవంలో ప్రసంగిస్తూ సూచించారు.

ఇటీవల సంవత్సరములలో విశ్వవిద్యాలయాలకు విద్యార్థులలో తీవ్రస్వభావం పేరుకొందని ఇదివరకటి రోజులలో విద్యలో కాని, ఆటలలో కాని నీమగ్నులను చేయక పోవటం వల్ల నేనని శ్రీ సిన్హా పేర్కొన్నారు.

ఈ వేళలో పాల్గొనే విద్యార్థులు తమ అపరాధాలకు పశ్చాత్తాప పడేటట్లు చేయుటకు కాలేజీల నుండి కాని, పాఠశాలల నుండి కాని వారికొక నియమిత కాలంవరకుతొలగించాలనివిశ్వవిద్యాలయ పట్టభద్రులైనా ఒక అక్రమచర్యలో కాని నేరంలోకాని పాల్గొన్నట్లున్యాయస్థానం నిర్ణయించే పక్షంలో అతనికి డిగ్రీని విశ్వవిద్యాలయాధికారులు వశపరుచుకొని ఆ విషయం అందరికీ తెలియజేసే అధికారులుకూడా విశ్వవిద్యాలయాలకు ఉండాలని శ్రీ సిన్హా సూచించారు.

పట్టభద్రులకు డిగ్రీ ప్రదానం చేసేటప్పుడు వారు ప్రసంగాలలోగానీ చర్యలలో గానీ తను కివ్వబడిన డిగ్రీకి అర్హులనే ఋజువు చేసుకొంటారని, డిగ్రీ యిచ్చేటప్పుడు విశ్వవిద్యాలయ ఉపాధ్యక్షులు కాంక్షిస్తారని కూడా శ్రీ సిన్హా పేర్కొన్నారు.

ఈ పవిత్ర ప్రమాణమే మౌనంగానైనా, డిగ్రీ గ్రహీత స్థిరసంకల్పంతో విశ్వవిద్యాలయానికి యిస్తాడని, అందువలన ఆ ప్రమాణాన్ని దక్కించుకొనినాడు వారు స్వీకరించిన డిగ్రీకి అర్హులు కాజాలరని శ్రీ సిన్హా పేర్కొన్నారు. కళాశాలలో, ఉన్నతపాఠశాలలో ఏటికి ఏడు విద్యార్థులసంఖ్య పెరుగుతున్న ఈ రోజుల్లో క్రమశిక్షణ పెంపొందించటానికి కఠిన శాసనములతో ఎట్టి సమర్థులైన క్రమశిక్షితులైన అధ్యాపకులు కూడా అవసరమని భారత న్యాయమూర్తి పేర్కొన్నారు, అందువలన అధ్యాపకులకు ఎక్కువ మొత్తం వర్తి పలం చెల్లించబడేవరకు తగినంతమంది ఈ వృత్తిని అవలంబించక , కుప్పవ ప్రతిఫలం పొందే మరొక వృత్తిలోకి పోతారని శ్రీ సిన్హా అన్నారు.

విశ్వవిద్యాలయాలను సమర్థవంతంగా నిర్వహించుటకు అధిక సంఖ్యలో అధికోపరిపాలనపై సుశిక్షితులైన అధ్యాపకులు ఏర్పాటు ఎంతైనా అవసరమని, ఇకపోతే ప్రస్తుత శిక్షణాలయాలలో శిక్షణ పొందాలనుకొనే పదిమందిలో ఒకరికి మాత్రమే స్థలం దొరుకుతున్నదని. అందువలన విద్యాలయాలు సుశిక్షితులైన అధ్యాపకులను పొందగలిగే అవకాశం లేకపోతున్నదని శ్రీ సిన్హా పేర్కొన్నారు.

భారతదేశానికి మార్చినెలలో మిడుతల ప్రమాదం

లండన్, మార్చి 5

వాయవ్య పాకిస్థాన్, భారత దేశంలోని కొన్ని జిల్లాలలో మార్చినెలలో మిడుతల తెగద సంభవించే ప్రమాదం ఉన్నదని లండన్‌లోని ఎడారి మిడుతల సమాచార కేంద్రం హెచ్చరిస్తోంది. ఇరాన్, అరేబియాలనుంచి ఏప్రిల్‌లో పాకిస్థాన్: భారత దేశాలకు మిడుతలు విపరీతంగా వచ్చే ప్రమాదం కనిపిస్తున్నది.

క్యూబాలో అమెరికా నౌకా స్థావరం

దీర్ఘకాల ఒప్పందంపల్ల దత్తమైనట్టు వాషింగ్టన్ ప్రకటన

వాషింగ్టన్, మార్చి 5

క్యూబాలోని గ్వాంటనామో నౌకా స్థావరంపై అమెరికా హక్కులు దీర్ఘకాలంగా ఉభయ దేశాల మధ్యనున్న ఒడంబడికల ఫలితంగా సంక్రమించినట్టివి. పరస్పర అంగీకారంతో మాత్రమె ఈ ఒడంబడికలను సవరించవలసి ఉంటుందని విదేశాంగ శాఖ సమాచారాధికారి లింకన్ వైట్ తెల్పారు.

ఈ నౌకా స్థావరాన్ని విరమించవలసిందిగా క్యూబా ప్రధాని ఫిడెల్ కాస్ట్రో, తీసుకోటానికి చూస్తున్నట్టు వచ్చినవార్తలనుగురించిఅడిగినదానికి శ్రీ వైట్ మంగళవారంనాడు పై విధంగా తెల్పారు.

శ్రీ వైట్ పత్రికల వారితో అన్నారు.

"గ్వాంటనామో నౌకా స్థావరం విషయంలో అమెరికాప్రభుత్వ వైఖరిని పలు సందర్భాలలో స్పష్టంగా చెప్పటం జరిగింది. అయినా దాని సారాంశాన్ని మరొకసారి చెబుతున్నాను.

"గ్వాంటనామో స్థావరం క్యూబాతో చేసుకొన్న అంతర్జాతీయ ఒడంబడికల ప్రాతిపదికగా అమెరికాకు కొన్ని స్పష్టమైన హక్కులు ఉన్నవి ఆ హక్కుల చెల్లుబడి విషయంలో ఎలాంటి వివాదమూ లేదు. అమెరికా క్యూబాల పరస్పర అంగీకారం మీద మాత్రమే ఈ ఒప్పందాలను రద్దుచేసుకోటానికి గాని, మార్చుకోటానికి గాని వీలుంటుంది".

అణ్వస్త్ర పరీక్షల నిషేధంపై అమెరికా, బ్రిటన్ల కొత్త ప్రతిపాదన

లండన్, మార్చి 5

ఆయుధవిసర్జనపై జనీవాలో జరుగనున్న సమావేశంలో, కొంతవరకు సవరించిన పర్యవేక్షణ ఏర్పాట్లతో అణ్వస్త్ర పరిశోధనలవిషయం అమెరికా బ్రిటన్ దేశాలు సోవియట్ రష్యాకు ప్రతిపాదించనున్నట్లు విశ్వసనీయవర్గాల ద్వారా తెలుస్తున్నది. ఈ ప్రతిపాదన పాశ్చాత్య రాజ్యాలలో సంప్రదించిన విమ్మట గతవారం వాషింగ్‌టన్‌లో రూపొందించినట్లు తెలుస్తున్నది.

నిన్న వాషింగ్‌టన్ నుండి తిరిగి వచ్చిన విదేశాంగశాఖమంత్రి జోసెఫ్ గాట్మెర్ ఇటలీ కెనడాల ప్రతినిధులు కూడా ఈ సమావేశంలో పాల్గొన్నట్లు తెలుస్తున్నది.

ఏప్రిల్ ఆఖరులోగా రష్యా అణ్వస్త్ర పరీక్షల నిషేధానికి బప్పు ఒప్పకపోయినట్లయితే తిరిగి వాతావరణంలో అణ్వస్త్ర పరీక్షలు ప్రారంభిస్తామని అమెరికా అధ్యక్షుడు కెన్నెడీ చేసిన ప్రకటన దృష్ట్యా అణ్వస్త్ర పరీక్

"అవిద్య ఉన్నంత కాలం 'వార్తాస్వేచ్ఛ' అర్థరహితం"

ప్రధాని నెహ్రూ అభిభాషణ

న్యూఢిల్లీ, మార్చి 5

వార్తా స్వాతంత్ర్యంపై గత రెండు వారాలుగా ఇక్కడ జరుగుతున్న గోష్ఠిలో నేటి కడపటి రోజున ప్రధాని నెహ్రూ ప్రసంగిస్తూ విద్యాభివృద్ధి జరగని పరిస్థితిలో 'వార్తాస్వాతంత్ర్యం' అనేపదం కేవలం అర్థరహితమని అభిభాషించారు.

ప్రచార సాధనంగా ఇది ఉపయోగపడుతుందనీ, అయితే స్వార్థానికి దీనిని వినియోగించుకొంటే మాత్రం ప్రమాదకరమనీ హెచ్చరించారు.

ఈ గోష్ఠికి అధ్యక్షత వహించిన శ్రీ ఎ. కె. సేన్ ప్రసంగిస్తూ, మితిగ తాస్వేచ్ఛా ప్రవంచంలోపలికి భారత దేశంలో కూడా వార్తా స్వాతంత్ర్యానికి అధిక ప్రాముఖ్య మున్నదన్నారు.

నేటి ఉదయం జరిగిన కార్యక్రమాల పరిశీలన సమావేశం మూడు గంటల పాటు జరిగింది. వార్తా స్వాతంత్ర్యంలో ప్రభుత్వ వైఖరి, ప్రచురణకర్త - యాజమాన్యవర్గ సంబంధాలు, జర్నలిస్ట్ వృత్తిలో ఉన్న వారి పాత్ర, పాఠకుని పాత్ర, జర్నలిజం ప్రమాణాలు మొదలైన వాటిపై మూడు రిపోర్టులను ఆమోదించారు.

జమ్మూలో నేషనల్ కాన్ఫరెన్స్ పార్టీకి 59 స్థానాలు లభ్యం

జమ్మూ, మార్చి 5

జమ్మూ కాశ్మీర్‌లో ఇంతవరకు ప్రకటించిన 60 స్థానాల పలితాలలో నేషనల్ కాన్ఫరెన్స్‌కు 59 స్థానాలు లభించాయి.

ప్రతిపక్ష పార్టీ అయిన ప్రజాపరిషత్‌కు ఒక్క స్థానం మాత్రమే లభించింది.

తిరుగుబాటు కాంగ్రెస్ వాదులకు సంస్థలో తిరిగి ప్రవేశం దొరకదు

భారతకాంగ్రెస్ ప్రధానకార్యదర్శి సాదిక్ అలీ పునరుద్ఘాటన

న్యూఢిల్లీ, మార్చి 5

కాంగ్రెసుసంస్థనుండి వెళ్లి అధికార అభ్యర్థులలో పోటీచేసి నెగ్గిన తిరుగుబాటు కాంగ్రెస్ వాదులకు సంస్థలో పునః ప్రవేశం అంగీకరింపబడదని అఖిల భారత కాంగ్రెస్ కార్యదర్శి సాదిక్ అలీ నేడు పునరుద్ఘాటించారు.

కాంగ్రెసు పూర్తి మెజారిటీ సంపాయించుకొనలేకపోయిన మధ్యప్రదేశ్, రాజస్థాన్ రాష్ట్రాలలో ఎన్నికలలో గెలిచిన తిరుగుబాటు కాంగ్రెసువాదులను కొందరిని తిరిగి సంస్థలో చేర్చుకుంటారా అని పత్రికావిలేఖరులు అడిగిన ఒక ప్రశ్నకు సమాధానమిస్తూ శ్రీ సాదిక్ అలీ పైవిధంగా పేర్కొన్నారు

కైరాన్ ఎన్నిక అక్రమం

ఈ నెల 18 వ తేదీ నిరసనదినం

జరుపాలని ప్రతిపక్ష నిర్ణయం

న్యూఢిల్లీ, మార్చి 5

ఈరోజు ఇక్కడ జరిగిన పంజాబు రాష్ట్ర వివిధ ప్రతిపక్షాల సమావేశంలో పంజాబ్ అంతటా మార్చి 18 వ తేదీ నిరసనదినంగాజరిపి ముఖ్యమంత్రిప్రతాప్ సింగ్ కైరాన్ ఎన్నికలో అవకతవకలు జరిగినవన్న ఆరోపణల వైపు ప్రజల దృష్టిని కేంద్రీకరించాలని నిర్ణయించారు

అకాలీదళ్, కమ్యూనిస్టు, సోషలిస్టు పార్టీల ప్రతినిధులు పాల్గొన్న ఈ సమావేశంలో ఆమోదించబడిన తీర్మానంలో ప్రతాప్‌సింగ్ కైరాన్ 34 వోట్ల మెజారిటీతో ఎన్నికైన సర్‌సాహనిమోజకవర్గంలో తిరిగి పోలింగ్ నిర్వహించాలని. విషయం వెంటనే దర్యాప్తు జరుగాలని పేర్కొనడినది.

వర్తమాన ఆర్థిక సంవత్సరంలో అదనపు పద్దులు

కేరళ అసెంబ్లీ ఆమోదం

ట్రివేండ్రం, మార్చి 5

1961-62వ ఆర్థిక సంవత్సరానికి రు. 5.648 కోట్ల అదనపు పద్దులను కేరళ ప్రభుత్వం నేడు ఆమోదించినది.

గుజరాత్ పి.సి.సి. అధ్యక్ష పదవి

శ్రీ త్రిభువన్ దాస్‌పటేల్ ఎన్నిక

అహమ్మదాబాద్, మార్చి 5

ఈరోజు ఇక్కడ సమావేశమైన గుజరాత్ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ సభ్యులు, అధ్యక్షుడు శ్రీ రాకూరు భాయ్ దేశాయ్ రాజీనామాను ఆమోదించి, త్రిభువన్ దాస్ పటేల్‌ను నూతనాధ్యక్షుడుగా ఎన్నుకొన్నారు. యితను గైరా జిల్లాకుచెందిన ప్రముఖ కాంగ్రెస్ నాయకుడు

జనరల్ ఎన్నికలలో శాసన సభకు పోటీ చేసి ఓడిపోయిన రాకూర్ భాయ్ దేశాయ్, ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ కార్యదర్శికి తమ రాజీనామాను ఫిబ్రవరి 19న పంపారు. ఆ లేఖ ఈ రోజు జరిగిన సర్వసభ్య సమావేశంలో చర్చకు వచ్చింది

శ్రీయుతులు మొరార్జీ దేశాయ్, గుల్జారీ లాల్ నందా, యు. యన్. ఢేబర్, కందూభాయ్ దేశాయ్ ప్రభృతులు కూడా ఈ సమావేశంలో పాల్గొన్నారు. శ్రీ రాకూర్ భాయ్ దేశాయ్ రాజీనామా ఆమోదాన్ని దొల్కాజిల్లాకు చెందిన భుదాన్ భాయ్ రాకూర్ మాత్రమే వ్యతిరేకించారు.

జపాన్‌కు హాలండ్ హామీ

పశ్చిమ ఇరియన్‌కు దక్షిణ దళాల తరలింపు విషయంలో

టోకియో, మార్చి 5

హాలండ్ సేనలను జపాన్ మీదుగా పశ్చిమ ఇరియన్‌కు తరలించడంలో జపాన్‌కు ఏమాత్రం ఇబ్బందిని కలిగించదని హాలండ్ విదేశాంగ శాఖామంత్రి జోసఫ్ లన్స్ నేడు హామీ నిచ్చారు.

జపాన్ విదేశాంగ శాఖామంత్రి కొసాకా నేటి ఉదయం గైముబోలో హాలండ్ విదేశాంగ శాఖామంత్రితో చర్చలు జరిపారు.

పశ్చిమ ఇరియన్ సమస్యను శాంతియుతంగా పరిష్కరించు కునేందుకు హాలండ్ శీఘ్రకృషి చేస్తున్నదని హాలండ్ విదేశాంగ శాఖామంత్రి పునరుద్ఘాటించినట్లు కొసాకా తెలిపారు.

సాధారణ దుస్తులు ధరించిన హాలండ్ సేనలను జపాన్ మీదుగా తరలించినందుకు ఇండోనీషియా నిరసన తెలిపింది. జపాన్ ప్రజలు కూడా ఆందోళన చెందారు

హాలండ్ విదేశాంగ శాఖామంత్రి అమెరికా అధికారులతో చర్చలు జరిపి నేటి ఉదయం ఇక్కడికి వచ్చారు. రేపు ఇక్కడ ప్రారంభం కానున్న పసిఫిక్ కమిషన్ సమావేశానికి ఆయన హాజరవుతారు.

ప్రణాళికాంతానికి అదనంగా 70.38000 కిలోవాట్ల విద్యుచ్ఛక్తి

ఉన్నతాధికారుల అచనా

న్యూఢిల్లీ, మార్చి 5

మూడవ ప్రణాళికలో చేర్చిన విద్యుచ్ఛక్తి పథకాలవల్ల దేశంలో 1965-66 వ సంవత్సరంనాటికి 70 లక్షల 35 వేల కిలోవాట్లు అదనంగా ఉత్పత్తి కాగలదని ఉన్నతాధికారుల సంఘం అంచనా వేసింది.

ఈ ఉత్పత్తి మూడవ ప్రణాళికలో ఆసించినదానికంటె 890000 కిలోవాట్లు అధికం.

కేంద్ర ప్రభుత్వం నియమించిన ఈ ప్రత్యేక సంఘంలో కేంద్ర ఇరిగేషన్, విద్యుచ్ఛక్తి శాఖ జాయింట్ కార్యదర్శి శ్రీ పి. పి. అగర్వాల్, సిటిపారుదల విద్యుచ్ఛక్తి కమిషన్ సభ్యుడు శ్రీ కె. పి. ఎస్. నాయర్, ప్లానింగ్ కమిషన్ [ఇరిగేషన్] సలహాదారుడు శ్రీ బల్వంత్‌సింగ్ సభ్యులుగాఉన్నారు.

విద్యుచ్ఛక్తిని ఉత్పత్తి చేయగల పథకాలను రాష్ట్ర ప్రభుత్వాలు కూడా రూపొందించాలని ఎప్పటి కప్పుడు రాష్ట్ర ప్రభుత్వాలు నమీంచాలని, నాల్గవ ప్రణాళికలో చేర్చదగిన పథకాలను కూడా రూపొందించాలని ఈ సంఘం సూచించింది.

మొదలియార్ కమిటీ నివేదిక సమర్పణ

ఏడాదికి ఒకసారి దిగుమతి లైసెన్సులు ఇవ్వాలని సూచన

న్యూఢిల్లీ, మార్చి 5

రెండు సంవత్సరాలకొక పర్యాయం దిగుమతుల లైసెన్సులు మంజూరుచేస్తున్న ప్రస్తుతవిధానానికిబదులు సంవత్సరానికొకమారు లైసెన్సులుమంజూరుచేయాలనీ, ఎగుమతులనుఅభివృద్ధి చేయడానికి ముడిపదార్థాలను దిగుమతి చేసుకోవడంలో దేశీయ పరిశ్రమలకు సుమారు రు. 25 కోట్లనుంచీ రు 30 కోట్ల వరకూ రివాల్వింగ్ నిధిని సమకూర్చాలనీ రామస్వామి మొదలియార్ కమిటీ సిఫార్సు చేసినట్లు తెలుస్తున్నది

రామస్వామి మొదలియార్ కమిటీ తన నివేదికను నేడు ప్రభుత్వానికి సమర్పించినది

ఎగుమతులు, దిగుమతులలో ప్రస్తుతం అనుసరిస్తున్న విధానాలను ప్రభుత్వ నిబంధనలను ఈ కమిటీ పరిశీలనలు జరిపింది.

తప్పనిసరిగా ఎగుమతులు చేయాలనే నిర్బంధ విధానాన్ని ప్రవేశపెట్టవలసిన శాసనసంపట్ల ఈ కమిటీ తన వ్యతిరిక్త తను వ్యక్తపరచింది.

ఒక వస్తువును ఎగుమతి చేయడంలో నష్టం వాటిల్లితే ఆ నష్టాన్ని పూడ్చుకొనేందుకు అనువుగా, అదే వస్తువును దేశంలో అమ్మడానికి, కొంతధరను హెచ్చించడానికి ఈ కమిటీ సుముఖత చూపింది

మొదలియార్ కమిటీ సిఫార్సులపై ప్రభుత్వ పరిశీలన

న్యూఢిల్లీ, మార్చి 5

ఎగుమతులు, దిగుమతుల విధానంపై రామస్వామి మొదలియార్ కమిటీ చేసిన సిఫార్సులను పరిశీలించి మార్చి మాసాంతానికల్లా ప్రభుత్వం ఒక నిర్ణయాని కొస్తుందని, ఎగుమతులు, దిగుమతుల సలహా మండలి సంయుక్త సమావేశంలో వెల్లడియింది. ఉభయమండలులలో సంయుక్తంగా సమావేశం జరపడం ఇదే ప్రథమం.

రామస్వామి మొదలియార్ కమిటీ చేసిన సిఫార్సులపై ప్రభుత్వం అతి శ్రద్ధగా పరిశీలన జరుపుతుందనీ కేంద్ర వాణిజ్య, పరిశ్రమలమంత్రి శ్రీ కె. సి. రెడ్డి అన్నారు ఈ పరిశీలనలు జరిగిన అనంతరం ప్రభుత్వనిర్ణయాలను, కమిటీ సిఫార్సులను ప్రకటించడం జరుగుతుందన్నారు

జనపనార, పరిశ్రమ ప్రస్తుతం ఎదుర్కొంటున్న సమస్యలపై పరిశీలన జరిపే నిమిత్తం ప్రజాశాఖా సంఘ సలహాదారు అధ్యక్షతన ఒక సంఘాన్ని నియమించడం జరుగుతుందన్నారు.

ప్రాజెక్టులకు కాకుండా ఇతరబాటికి మిత్ర దేశాలు అరదేస్తున్న రుణాల ద్వారా నానాటికీ అధికమవుతున్న దిగుమతుల వ్యయాన్ని తగ్గించడానికి వీలుకలుగుతుందనీ, భారత ఆర్థిక స్థితిని సమస్థాయిలో నావాడేందుకై ఎగుమతులు కూడా చేయాలని శ్రీ కె. సి. రెడ్డి అన్నారు

విదేశీ మారకం కొరత సమస్యను కట్టుకొనేందుకై వివిధ పరిశ్రమలూ ప్రభుత్వంతో సహకరించాలనీ, దిగుమతులు చేసుకొనే సంస్థలు కూడా ఎగుమతి చేయాలని సూచించారు.

ఇటీవల జెనీవాలో 19 రాజ్యాలు టెక్‌స్టయిల్ వస్త్రంపై కుదుర్చుకోవడం వల్ల హద్దులన్ని పరికిటిస్తూ, దీనివల్ల పారిశ్రామిక దేశాలకు అభివృద్ధి చెందుతున్న దేశాలకుమధ్య పరస్పర అవగాహన ఏర్పడుతుందన్నారు.

అభివృద్ధిచెందుతున్న దేశాలు ఎగుమతులు అధికం చేసుకోవాలనే సూత్రాన్ని అంగీకరించే ప్రాతిపదికపై ఐరోపా ఉమ్మడి మార్కెట్ లో ప్రస్తుతం ఉన్న అనేక సమస్యలు పరిష్కృతమవుతాయని తాను భావిస్తున్నానన్నారు.

పారిశ్రామికరంగంలో భారతదేశం పురోగమిస్తున్నదనీ, 1961 ఏప్రియల్ నుంచీ 1962 జనవరి వరకు 985 పరిశ్రమలకు లైసెన్సులు ఇవ్వడం జరిగినదనీ, వీటిలో న్యూస్‌ప్రింట్ మొదలైన ప్రధాన పరిశ్రమలుకూడా ఉన్నాయన్నారు. 1951 కంటె 1961 వ సంవత్సరానికి పారిశ్రామికోత్పత్తి అధికమైనదనీ ముడిజనుము పంట కూడా వృద్ధిచెందినదనీ కాకపోతే ముడిపత్తి మాత్రం ఇంకా కొరతగానే ఉన్నదన్నారు.

స్టెర్లింగ్ బ్యాలెన్స్ పరిస్థితి కూడా అంతగా మెరుగవలేదని శ్రీ కె. సి. రెడ్డి అన్నారు.

అనేక ప్రజాహిత కార్యక్రమాలలో పాల్గొంటూ, ప్రజలమన్ననలను పొందిన మీరు ధన్యజీవులు. ఇంకా మీరు ప్రజాహిత కార్యక్రమాలలో పాల్గొని ప్రజలకు సేయాతనిస్తూ వుంటారని సూరయ్య కీర్తు భగవంతుడు ఎల్లప్పుడు విజయము చేకూర్చుగాక అని ఆశిస్తూ, మా ధన్యవాదములు అందజేయుచున్నాము.

శ్రీ కె. యస్. నారాయణగారు, సన్మానానికి సమాధానమిస్తూ, సీతాఫల్ మండీలో సిటివసతి ఏర్పాటుకు తాను కాయకష్టులా కృషిచేయగలనని వాగ్దానంచేశారు.

ఎన్నికలలో విజేతలకు సన్మానం

హైదరాబాదు, మార్చి 5

ఎన్నికలలో విజేతలైన శ్రీయుతులు అహమద్ మొహియుద్దీన్, డాక్టర్ మర్రి చెన్నారెడ్డి, గుమూర్తి, కె. యస్. నారాయణ, అరిగె రామస్వామి శ్రీమతి రోడామిస్త్రి గార్లను, సీతాఫల్ మండి యువజన సంఘం వారు నిన్నటిదినం ఘనంగా సన్మానించారు వారు, విజేతలకు ఈ క్రింది సన్మాన పత్రాలను సమర్పించారు.

శ్రీ అహమద్ మొహియుద్దీన్ గారు ఆర్యా!

తమరు 1951 వరకు ప్రభుత్వోగిగాను 1961 నుండి 1952 వరకు లేబరు ఆఫీసునందు కార్యదర్శిగాను సుమారు 27 సంవత్సరములు వీరు ప్రజలకు చేసిన, చేస్తున్న సేవ ఆకుంఠిత త్యాగదీక్ష యిప్పుడు వీరు లోక్‌సభకు దిగ్విజయ-ముగా ఎన్నికైనదే తార్కాణము 1952లో తమరు లోక్‌సభకు హైదరాబాదు నుండి ఎన్నికయి ప్రజానురంజకంగా వివిధ సమస్యలను లోక్‌సభ సభ్యులుగాను పౌర విమాన శాఖ ఉపమంత్రిగాను ప్రజల చిక్కు సమస్యలన్నెన్నింటినో పరిష్కరించి తిరిగి 1962 సంవత్సరములో మా నికంచాగారు నియోజక వర్గమునుండి ఎన్నికగుట మా కెంతో సంతోషమైన విషయము అక్కడంతటి ప్రజలచే ఎన్నుకోబడిన మీరు ప్రతి చిన్న సమస్యను కూడ ప్రజలకు సంబంధించినది, నెరవేరుస్తారని, మరియు కుల, మత వర్గరహిత దృక్పథముతో సంబంధము లేకుండా ఎన్నుకొన్న ప్రజానికానికి మీ యొక్క నిస్వార్థమైన సేవయే కారణము.

శ్రీ డా. మర్రి చెన్నారెడ్డిగారు.

ప్రజా సేవ పరాయణా!

మీరు గొప్పవారిదిడ్డయియుండియు, సాకర్యములు అనుభవించటానికి సకల అక్షణము లమరియున్న వాటిని తులనాడి విద్యార్థి దశనుండి యే జాతీయ వాదులుగా, నైజాం నిరంకుశ పోరాటములోని అందులో ముఖ్యంతర్భాగమైయున్న ఆంధ్ర మహాసభ కార్య కలాపములలో తమరు నిర్వహించిన పాత్ర అద్వితీయము. మీరు ప్రజాసేవలో ఎదురించిన కష్టాలు ప్రతి ఆంధ్రుణ్ణి చికిత్సిని చేయకమానవు. ఎండమావులలో సంచరించిన బాటసారికి కలాశయం దొరకిన సంతోషపడినట్లు నిజమైన ప్రజాసేవ చేయడానికి మానవ సేవే మాధవ సేవయని ఉద్దేశపడే, మీలాంటి వారు విధానసభకు ఎన్నిక కావడం నిజంగా ఆంధ్రులకు ఎండమావులలో జాలాశయం దొరకిందని వచించక తీరదు.

శ్రీ బూర్గుల రామకృష్ణారావుగారి ముఖ్యమంత్రిత్వములో వ్యవసాయశాఖ మాత్యులుగా ఎన్నికై ప్రజా మన్ననలను బడసి ప్రభుత్వ ప్రోద్బలమున విదేశములకేగి అచట మంచి పద్ధతులెన్నో యిచ్చట ప్రవేశపెట్టిన అమాత్య శేఖరా మీరు ఆంధ్ర విధాన సభకు ఎన్నికవడం ముక్కోటి ఆంధ్రులకు ప్రాప్తి వర్షమని చెప్పవచ్చును.

శ్రీ బి. వి గురుమూర్తిగారు!

లోకహితార్థా -

తమరు జాతీయవాదులు. జాతీయ పోరాటములో తాము నిర్వహించిన పాత్ర అద్వితీయము. సికింద్రాబాదు పురపాలక సంఘ అధ్యక్షులుగా తాము ప్రజలకు ఒనర్చిన మంచిపనులు సికింద్రాబాదు ప్రజలు ఎన్నడునూ మరచిపోలేరు అంతేకాకుండా జిల్లా కాంగ్రెస్ అధ్యక్షులుగా విద్యా సంస్థలలో అగ్రగణ్యులుగా సాంఘిక, సామాజిక సేవకులుగా మీరొనర్చిన బహుముఖ ప్రజ్ఞా విశేషములు శ్లాఘనీయము. రెండవ సారి ఆంధ్ర విధాన సభకు ఎన్నిక కావడం మీ సేవానిరతికి చిహ్నం. మా అందరికి ఆనందదాయకము.

శ్రీ కె యస్. నారాయణగారు!

ప్రజాశ్రేయస్కరా -

తాము మధ్యతరగతికి కుటుంబీకులుగా రైల్వే ఉద్యోగియై వుంటూ నైజాం రజాకార్ వ్యతిరేక పోరాటములో ప్రముఖపాత్ర వహించి నిస్వార్థ సేవ, త్యాగ దీక్షకు మీకుమీరే సాటి లేని వారని పించు కున్నారు. కారాగారములో నిర్బంధింపబడి దేశ సేవయే తన ధ్యేయముగా మానవ సేవ యే మాధవ సేవయన్న సత్యాన్ని నిరూపించి ఉద్యోగాన్ని సైతము లెక్కచేయ కుండా ప్రజా సమస్యలపై పాటుపడ్డ మహాను భావా జిల్లా కాంగ్రెస్ హోదాలో అధ్యక్షులుగా ఆంధ్ర ప్రదేశ్ యం. యల్. ఏ. ల కార్యదర్శిగా రైల్వే జోనల్ కమిటీ సభ్యులుగా వుంటూ విద్యారంగములో న్యాయవాద పట్టాను పొంది యిటు కార్యకర్తల తోనూ, అటువున్నత న్యాయాధికారులకు తలమానికముగా మెలగిన ప్రజా ప్రియతమా, వీరు తిరిగి ఆంధ్ర అసెంబ్లీకి ఎన్నికవడం మా కెంతో గర్వకారణం.

శ్రీ అరిగె రామస్వామిగారు!

సాంఘిక సేవానిరతా -

తమరు పరిముఖ సాంఘిక కార్యకర్తగా యుంటూ తమ సేవా నిరతి వల్ల యం. యల్. ఎ., అయి బూర్గుల వారి మంత్రివర్గములో ఉప మంత్రియై నాటినుండి నేటివరకూ తమరు భక్తితో వినయ విధేయతలతో దేశానికి ఒనర్చుచున్న సేవ మరపురానిది.

శ్రీ శ్రీమతి రోడా మిస్త్రిగారు!

స్త్రీ జనాభ్యుదయ సేవామణి.

తమరు స్త్రీ జనాభ్యుదయములోని అనేక ప్రజాహిత కార్యకలాపములలో పాల్గొంటూ, ప్రజలమన్ననలను పొందిన మీరు ధన్యజీవులు. ఇంకా మీరు ప్రజాహిత కార్యక్రమాలలో పాల్గొని ప్రజలకు సేయూతనిస్తూ వుంటారని సూరయ్య కీర్తు భగవంతుడు ఎల్లప్పుడు విజయము చేకూర్చుగాక అని ఆశిస్తూ, మా ధన్యవాదములు అందజేయుచున్నాము.

శ్రీ కె యస్. నారాయణగారు, సన్మానానికి సమాధానమిస్తూ, సీతాఫల్ మండీలో సిటివసతి ఏర్పాటుకు తాను కాయకష్టులా కృషిచేయగలనని వాగ్దానంచేశారు.

ఎన్నికల బాయ్‌కాట్‌కు కాశ్మీర్‌లో ప్రతిపక్షాల నిర్ణయం

నేషనల్ కాన్ఫరెన్స్, పి.యన్ పి. ఇండిపెండెంట్ అభ్యర్థుల ప్రకటన

న్యూఢిల్లీ, మార్చి 5

డెమోక్రాటిక్ నేషనల్ కాన్ఫరెన్స్, ప్రజాసోషలిస్టుపార్టీ మరొక స్వతంత్రఅభ్యర్థి కాశ్మీరులోయలోజరిగే ఎన్నికలలో పాల్గొనకూడదని నిర్ణయించుకున్నట్లు నేడొక సంయుక్త ప్రకటనలో తెలియజేశారు.

అధికారపార్టీ అవలంబించిన ప్రజాస్వామ్య వ్యతిరేక పద్ధతులకు నిరసనగా తామీ చర్య గైకొన్నట్టు వారు పేర్కొన్నారు.

డెమోక్రాటిక్ నేషనల్ పార్టీ కన్వీనర్ గులాం మొహమ్మద్ మాలిక్, పి.యస్.పి. అధ్యక్షుడు పి రీలాల్ కౌల్ ఇండిపెండెంట్ అభ్యర్థిగులాంనబీ గౌర్ సంతకాలు చేసిన ఈ సంయుక్త ప్రకటనలో అధికారపార్టీ విభేదాలను రెచ్చగొడుతున్నదనీ, ప్రాంతీయ, రాష్ట్రీయ తత్వాన్ని పెంపొందించుతున్నదని వారు ఆరోపించారు.

కాశ్మీర్ భద్రతా చట్టంక్రింద ప్రతిపక్షాల ప్రచారంపై ఆంక్షలు విధించుటనుకూడా వారువిమర్శిస్తూ జమ్మూలో ఎన్నికలు ఒక "ఫార్స్"గా తయారైనవని వారు అన్నారు.

డెమోక్రాటిక్ నేషనల్ కాన్ఫరెన్స్ నాలుగుస్థానాలకు, ప్రజాసోషలిస్టుపార్టీ రెండు స్థానాలకు పోటీ చేస్తున్నదనీ, ఇండిపెండెంట్ అభ్యర్థి గులాం నబీ గోహర్‌ను డెమోక్రాటిక్ నేషనల్ కాన్ఫరెన్స్ బలపరుస్తుంది.

పొలాలనుంచి గెంటివేయము

రైతులకు కేరళమంత్రి హామీ

ట్రివేండ్రం, మార్చి 5

కర్షకులను చట్టవిరుద్ధంగా భూములనుంచి బలవంతంగా గెంటివేయడం జరుగకుండ ప్రభుత్వం తగు చర్యలను తీసుకోగలదని కేరళ రెవెన్యూ శాఖామంత్రి నేడు శాసనసభలో హామీ నిచ్చారు.

వారిని బలవంతంగా గెంటివేసే పట్ల కర్షకసంఘం చూస్తూ ఊరుకోబోదని కమ్యూనిస్టు సభ్యురాలు శ్రీమతి కె. ఆర్. గౌరి చేసిన హెచ్చరికపై మంత్రి ఈ హామీనిచ్చారు.

కర్షక సంఘం లాంటి ప్రయివేటు సంఘాలు ఈ విషయంపై ఉద్యమం సాగించవలసిన అవసరం లేదని మంత్రి సమాధానమిచ్చారు.

న్యూఢిల్లీ, మార్చి 5

మైసూర్ లెజిస్లేచరు కాంగ్రెస్ పార్టీ నాయకుని ఎన్నికను నిర్వహించమని అధిష్టాన వర్గం శ్రీ లాల్ బహదూర్ శాస్త్రిని అభ్యర్థించవచ్చని తెలుస్తున్నది ఈనెల 8న ఎన్నిక జరుగనున్నది.

బ్రిటిష్ విమానం చారుణ ప్రమాదం

111మంది వ్యక్తులు చెంది ఉండవచ్చుననివార్త

ఎందోలా, "కమారో" మార్చి 5

గతరాత్రి బ్రిటిష్ విమానమొకటి ఎందోలా సమీపంలో కూలిపోవటంతో, అందులో ఉండిన 111 మంది మరణించినట్టు భావిస్తున్నారు

విమానం తగులబడి పోయిన చోటికి వెంటనే రక్షక దళాలు వెళ్ళాయి. ఆమంటల వెలుతురులోనే విమానంలో ఉండిన వారికోసం వెదుక ప్రయత్నించారు గాని, ఆపేడికి భరించలేక వారు తిరిగి రావలసి వచ్చింది.

ఈ విమానంలో ప్రయాణం చేస్తున్న 101 మందిలోను 64 దక్షిణాఫ్రికాకు, 31 మంది రొడీషియాకు, ఇద్దరు ఎనెక్స్‌కు చెందిన వారు. తక్కినవారి అడ్రసులు తెలియడంలేదు.

జబల్‌పూర్, మార్చి 5

సతీస్‌ఘడ్ ప్రాంతంలో గతశుక్రవారంనాడు బంది పోటులో జరిగిన ఒక గర్షణలో 5 గురు వ్యక్తులు మరణించినట్టు ఇక్కడికి చేరిన వార్తవల్ల తెలుస్తున్నది. మరణించిన వారిలో ఇరువురు పోలీసు కానిస్టేబిల్సు వున్నారు.

విక్టోరియాజలపాతం వద్ద యాత్రికులకు సౌకర్యాలు

శాలిస్బరీ, మార్చి 5

మధ్య ఆఫ్రికాలో సహజ సౌందర్యానికి కేంద్రం అయిన విక్టోరియా ఫాల్స్ ప్రపంచంలోని వివిధ ప్రాంతాల నుంచి వచ్చే యాత్రికుల్ని ఆకర్షిస్తూనే ఉంది. గత మాసంలో విక్టోరియా ఫాల్స్ హోటల్‌లో మొత్తం 1 805 మంది ఉండినారు. యితర విశ్రాంతి విడుదుల్లో ఉన్నవారి సంఖ్య కూడా యీ సంఖ్యలో చేర్చబడింది. గత ఐదేండ్లలో జనవరి నెలలో వచ్చినయాత్రికుల సంఖ్యల్లో యిదే జాస్తి. గత సంవత్సరంకన్న యిదే శాలానికి 852 మంది జాస్తి అయ్యారు. ఏ ఎస్ ఎస్.

సోవియట్ కమ్యూనిస్టు పార్టీ సెంట్రల్ కమిటీ

కృశ్చేవ్‌చే సమావేశం ప్రారంభం

మాస్కో మార్చి 5

వ్యవసాయ ఉత్పత్తిని పెంచడంలో నూతన పద్ధతులను ఉపయోగించవలసిన అవసరాన్ని సోవియట్ ప్రధాని కృశ్చేవ్ నేడు క్రెమ్లిన్ లో జరిగిన కమ్యూనిస్టు పార్టీ కేంద్ర సంఘం సమావేశంలో వివరించినట్టు అధికారప్రకటన వెలువడింది.

సోవియట్ యూనియన్‌లోని వివిధ ప్రాంతాలనుంచి అధికారులు, పరిశోధకులు ప్రవీణులు సుమారు 175 మంది ఈ సమావేశానికి హాజరయ్యారు.

గత నవంబరు నెలలో జరిగిన కమ్యూనిస్టు పార్టీ 22వ సమావేశం చేసినతీర్మానాలను అమలు జరిపే విషయమై ఈ సమావేశంలో చర్చ సాగునని "ప్రావ్దా" పత్రిక ప్రకటించింది.

అంతర్జాతీయ పరిస్థితిని కూడా ఈ సమావేశంలో సమీక్షించవచ్చని తెలుస్తున్నది.

రొడీషియా సమాఖ్యలో ఉద్యోగుల కొరత

శాలిస్బరీ, మార్చి 5

1956 వ సంవత్సరం మేనెల్లో రొడీషియా న్యాసాలాండ్ సమాఖ్యలో పనిచేసిన ఆఫ్రికను ఉద్యోగుల సంఖ్యతో పోల్చిచూస్తే (స్త్రీ పురుషులు కలిపి) గత సంవత్సరం సెప్టెంబరు మాసంలో సంఖ్య చాలా తగ్గిపోయింది. కేంద్ర లెక్కల కార్యాలయంవారు సెప్టెంబరులో జరిపిన కూలీల జనాభా లెక్కల్నిబట్టి యీ విషయం తేలింది. మొదట తేలిన అంకెల్నిబట్టి యీ సమాఖ్యలో 1961 సెప్టెంబర్‌లో ఉన్న ఆఫ్రికా దేశస్థుల (ఉద్యోగాల్లో ఉండేవారు) సంఖ్య 98⁴, 882 1956 మే నెలలో యీ సంఖ్య 1,087,848 —ఏ ఏ ఎస్ ఎస్—

పి. యస్. పి. పార్లమెంటరీ బోర్డు సమావేశం

ఎన్నికల పలితాల పరిశీలన

న్యూఢిల్లీ, మార్చి 5

ప్రజా సోషలిస్టుపార్టీ అధిష్ఠానవర్గం ఈ రోజు ఇక్కడ రెండు గంటలు సమావేశం జరిపి ఎన్నికలలో పార్టీ అధ్యక్షునితోసహా తమ సంస్థ అభ్యర్థులకు జరిగిన పరాజయాన్ని గురించి పరిశీలించింది

పార్టీ అధ్యక్షుడు అశోక్ మెహతా కార్యదర్శి శ్రీ యస్. జి. గోరేతో కలుపుకొని ప్రస్తుత పార్లమెంటులో 19 మంది ఉన్న సభ్యులసంఖ్య నూతనంగా ఏర్పడనున్న పార్లమెంటులో 12 కు తగ్గింది..

ఎన్నికలలో ఓటమికి దారితీసిన కారణాలను గురించి ఈ సమావేశం ఒక నిర్ణయానికి రాలేదు.

బాలికల, స్త్రీల విద్యాభివృద్ధి

నగర సదస్సు సిఫార్సులు

హైదరాబాదు, మార్చి 5

ప్రతిపాత్రికమక, సెకండరీ పాఠశాలలో ఉపాధ్యాయులు విద్యార్థుల తలిదండ్రులతో కూడిన ఒకసంఘం ఏర్పాటు గ్రామ గ్రామంలో ఒక పెద్దమనిషిని "స్కూల్ మదర్"గా నియమించి గ్రామంలో ప్రతియింటితో సంబంధం ఉంచుకోవాలని ఇక్కడ జరిగిన బాలికా మహిళల విద్యాగోష్ఠిలో సూచించారు.

మస్తు రోజులపాటు ఇక్కడ నిర్వహించబడిన ఈ గోష్ఠి విద్యాశాఖచే ఏర్పాటు చేయబడింది.

మాజీ విద్యాశాఖ మంత్రి శ్రీ గోపాల్ రావు ఎక్బోటే, శ్రీమతి అమ్మన్నరాజా, జిల్లా విద్యాశాఖాధికారులు. శిక్షణ కళాశాలల ప్రిన్సిపాల్స్ సెకండరీ, మరియు శిక్షణ పాఠశాలల ప్రధానోపాధ్యాయినులు ఈ గోష్ఠిలో పాల్గొన్నారు.

రాష్ట్రంలో స్త్రీ విద్య మందకొడిగా జరగటానికి కారణం ఉపాధ్యాయినుల కొరత, బాలికలు విద్యాభివృద్ధికి దోహదం చేయటానికి నిర్దిష్టమైన నిష్ఠ పథకాలు లేకపోవడం మరికొన్ని ప్రాంతములు, కొన్ని ప్రాంతములలో పాఠాలు వెనకబడి ఉండటంవలన బాలికలను పాఠశాలలకు పంపకుండుట మొదలగునవి ముఖ్యకారణమని ఈ గోష్ఠి అభిప్రాయం వెలిబుచ్చింది.

మూడవ పంచవర్ష ప్రణాళికాలంలో స్త్రీ విద్యాభివృద్ధికై ప్రత్యేకించబడిన 2,056 లక్షలనుండి కేటాయించిన 681 లక్షల రూపాయలు ఏమాత్రం సరిపోవని ఈగోష్ఠి అభిప్రాయపడింది.

ఉపాధ్యాయులు విద్యార్థుల సంరక్షకుల మధ్య పరస్పర- అవగాహన పెంపొందేందుకు ఉపాధ్యాయ సంరక్షకుల సంఘాలు తోడ్పడగలవనీ నాటి స్థావనతో విద్యార్థుల సంరక్షకులంతా ఈ సంఘ సభ్యులుగా భావింపబడుతారని, ఈ గోష్ఠి సూచించింది.

విద్యయొక్క ఉపయోగాలను గురించి, మహిళలు, బాలికల విద్యాభివృద్ధి కొరకు తగు విధంగా తోడ్పడుటకుగాను స్త్రీలకు బోధించాలని ఈ సమావేశం గ్రామ పంచాయతీలను, ఇతర అభివృద్ధి శాఖలను, విద్యాశాఖను, స్త్రీ సంక్షేమ శాఖను, ఇంకా తదితర సాంఘిక సంక్షేమ శాఖలను కోరింది.

ఉపాధ్యాయులు, గ్రామ సేవకులు, గ్రామ సహాయకులు సహకారంతో "స్కూల్ మదర్" పాఠశాలలో విద్యార్థులను హెచ్చుసంఖ్యను పెంపొందించుటకు ప్రయత్నించాలని వీరు అన్నారు.

మొదట

వ్యాపార సరళి

కొత్తూరు సీతయ్య గుప్త

ఫోన్ 4255

40 కిలోగ్రాముల తూకం

సోమవారం 5-3-196

సన్నబియ్యం పా॥	75-00	90-00
సన్నబియ్యం కొ॥	62-00	72-00
ముతక బి॥	53-00	55-00
అక్కుళ్ళు	56-00	58-00
19 నెం బి॥	57-00	59-00
గొట్టె 24 నెం బి॥	70-00	75-00
యం కె కె బి॥	70-00	72-00
మధురు బి॥	60-00	63-00
డి॥ బి	66-00	67-00
కె॥ 12.	62-00	64-00
తెల్ల జొన్నలు	42-00	45-00
చట్టీ "	41-00	41-50
పచ్చ "	236-00	38-25
పసుపు	115-00	122-00
పెసలు	45-00	49-00
ఎర్ర కందులు	34-00	38-00
మినుములు	64-00	68-00
సెనగలు	47-50	48-00
ఉలవలు	26-50	27-00
శెట్లం	25-00	35-00
మిర్చి	95-00	63-00
చింతపండు	59-00	76-00
ఉల్లిగడ్డ	7-50	13-50
గోధుమలు	63-00	68-00
కుసుమలు	46-00	49-00
నువ్వులు	110-00	130-00
ఆముదాలు	64-00	64-50
పెద్ద ఇలాచి	104-00	105-00
వలుకు	78-00	82-00
పత్తి గింజలు	36-50	37-50
నూనె 10 కి॥ గ్రా॥	19-00	19-12
పెద్ద కందిపప్పు	59-00	60-00
చిన్న కందిపప్పు	52-00	53-00
మినప పప్పు	88-00	92-00
సెనగ పప్పు	69-00	70-00
పెసర పప్పు	58-00	60-00
తిరి సెనగ పప్పు	56-00	70-00
లంక పప్పు కొ॥	47-00	48-00
ధనియాలు కొ॥	65-50	68-00
ఇళాచికాయ	68-00	70-00

దెబ్బడి భూమయ్య నారాయణ

పెండి బంగారం నగల వర్తకులు

నిర్దంబర్ బజార్

ఫోన్ 5260

తేజాపు బంగారం 10 గ్రా॥ లకు	123-50
కిహాన్ మార్కు బిళ్ళ 10 గ్రా॥ లకు	123-75
పెండి 1 కి॥ లో	218-00
10 గ్రాము	2-20
పవరను	95-00

బొంబాయి మార్కెట్

బొంబాయి మార్చి 3

బులియన్	
పెండి రెడి	215-45
వాయిదా	215-70
బంగారం రెడి	122-05
వాయిదా	122-35
పవరన్	97-25

ప్రత్తిరెడి (కింటల్ ధర)

బెంగాల్ దేశీ	229-00	263-00
జబలేపూర్	213-00	219-00
జరిల్లా మార్చి	229-00	256-90
డొయాబ్రోస్	259-00	293-00

నూనెగింజల [వాయిదా]

ఆముదాలు (మా)	172-00
వేరు సెనగ (ఎ)	228-50
అవిశె (మా)	37-62
ప్రత్తి గింజలు (ఎ)	166-50

నూనెగింజలు [రెడి]

వేరు సెనగ పెద్దవి (నిజాం)	47-50
	47-75
కోరమాండల్	49-25
అవిశె (పెద్దవి)	37-62
(చిన్నవి)	36-00
ఆముదాలు (మద్రాసు)	34-37
పెద్దవి)	33-50
వేరు సెనగనూనె రెడి	19-70
అవిశెనూనె రెడి	17-70
ఆముదం మొదటి	15-80
రెండవ రకం	15-40
కొబ్బరి నూనె	25-50
మిరియాలు(,,)	170-00
పాదరసం	21-50
కర్పూరం (రెడి)	20-00
లవంగాలు	285-00
రాగితుక్క	504-00
సీసం	134-00

పాకిస్థాన్ నూతన పార్లమెంటు

తొలి సమావేశం రావల్పిండిలో జరపాలని ప్రభుత్వ నిర్ణయం

కరాచీ, మార్చి 5

నూతన రాజ్యాంగం ప్రకారం ఏర్పడనున్న జాతీయ అసెంబ్లీ తొలి సమావేశం పాకిస్తాన్ తాత్కాలిక రాజధాని నగరమైన రావల్పిండిలో జరుగుతుంది

జాతీయ అసెంబ్లీ కార్యస్థానం ఢాకాగా మారిన నూతన రాజ్యాంగంలో పేర్కొనటం జరిగినప్పటికి ప్రారంభం సమావేశం మాత్రం అంతకుముందే జరిగిన నిర్ణయాల ప్రకారం రావల్పిండిలో ఏర్పాటు అవుతుందని పాకిస్తాన్ విదేశాంగ మంత్రి మంజూరే ఖాదీల్ నిన్న ఇక్కడ ప్రకటించారు

రాజ్యాంగ మండలి సిఫార్సులను అధిగమించటానికి దారితీసిన పరిస్థితులను వివరిస్తూ ప్రభుత్వం కరవ ప్రశ్నాలను ప్రచురించాలని నిర్ణయించినట్లు కూడా ఆయన పేర్కొన్నారు

కృష్ణమేనన్, పాటిల్ ఢిల్లీ చేరిక

న్యూఢిల్లీ మార్చి 5

బొంబాయి నగర పార్లమెంటరీ నియోజక వర్గాలనుంచి లోక్ సభకు ఎన్నికైన కేంద్ర రక్షణ మంత్రి శ్రీ వి కె కృష్ణమేనన్, ఆహార శాఖమంత్రి శ్రీ యస్ కె పాటిల్ నేడు ఢిల్లీకి తిరిగి వచ్చారు కేంద్రమంత్రి శ్రీ కె డి మాలవీయ ఉపమంత్రి శ్రీ కె రఘురామయ్య మరి పెక్కు మంది స్థానిక కాంగ్రెస్ నాయకులు ప్రభుత్వాధికారులు వారికి స్వాగతం ఇచ్చారు

వరంగల్లు హోటల్ వర్కర్సు యూనియన్

వరంగల్లు, మార్చి 5

వరంగల్లు హోటలు వర్కర్సుయూనియన్ సర్వసభ్య సమావేశము గతకొద్ది రోజుల క్రితం జరిగి ఈ క్రింది కార్యవర్గం నూతనసంవత్సరానికి ఏకగ్రీవంగా ఎన్నుకోబడింది అధ్యక్షులు శ్రీ యం సాళ్వపతిగారు ఉపాధ్యక్షులు శ్రీయుతులు రామారావు మరియు గోవిందు కార్యదర్శి శ్రీ శంకరయ్యర్ కోశాధికారి శ్రీ టి కుమారిగారు ఇంకా పందొమ్మిది మంది సభ్యులు కార్యవర్గ సభ్యులుగా ఎన్నుకోబడినారు

మార్చి 8వ తేదీన విడుదల!

జెమినీ వారి

మరాన

దర్శకత్వం	పాటలు	సంగీతం
ఎస్ ఎస్ వాసన్	షకీల్	రవి

నటీనటులు రాజేంద్రకుమార్ ఆశాపరేఖ్ రాజ్‌కుమార్

దెబిక ఆగా లలితాపాపరి కుభాషిణి

ప్రతిరోజు 4 ఆటలు 12-00 3-15, 6-15 9-30

ఆటల సమయాలలో ఎడ్వాన్స్‌బుకింగు గలదు

జమరుద్ హైదరాబాద్ — మినర్వా సికిందరాబాద్

సాదియా - వరంగల్ — న్యూమదన్ - గుల్బర్గా

రీగల్ - లాతూర్ — శారద - నాందెడ్

అశోక్ - నిజామాబాదు — చందకాంత్ - రాయచూర్

ఫిరోజ్‌మహల్ - పర్భని — మెజస్టిక్ - (రాబోయే చిత్రం) బాల్మా

-మహేశ్వరి అండ్ కో రిలీజ్-

శ్రీ పట్టంధానుపిళ్ళకు బాధ తీవ్రమైనదట

పూర్తిగా విశ్రాంతి అవసరమని వైద్యుల సలహా

త్రిచూర్ మార్చి 5

నిన్న ఇక్కడ నల్లజండాల ప్రదర్శనం జరిగిన సందర్భంలో ఎవరో విసిరిన రాయి తగిలి గాయపడ్డ కేరళ ముఖ్యమంత్రి శ్రీ పట్టంధానుపిళ్ళకు నేడు ఎదురు రొమ్ములో నొప్పి అధికమైనదనీ పడమవైపున వాపు కొద్దిగా ఎక్కువైనదని నేడిక్కడ అధికార వర్గాలవారు తెలుపుతున్నారు

శరీర ఉష్ణం రక్తం పోటు నేడు మామూలు పరిస్థితికి వచ్చినవి

జిల్లా వైద్య శాఖాధికారిణి డాక్టర్ మేరిగోమెజ్ నేడు ఉదయం ముఖ్యమంత్రిని పరీక్షించి పూర్తిగా విశ్రాంతి తీసుకోవలసిందిగా సలహా ఇచ్చారు ముఖ్యమంత్రి నేడు తమ కార్యక్రమాలన్నిటినీ రద్దు చేసుకొన్నారు

నిన్న రాత్రిఅంతా ముఖ్యమంత్రి కలతగానే గడిపారనీ ఆయన నతి నేడు విలేకరులతో అన్నారు

కేరళ ఐ జి పి డి ఐ జి తదితర పోలీసు అధికారులు నిన్న రాత్రి ఇక్కడికి వచ్చారు

ఈవాళ మధ్యాహ్నం కేరళ గవర్నర్ శ్రీ వి వి గిరి ఇక్కడకు రానున్నారు

కేరళ అసెంబ్లీలో నిన్నటి సంఘటనపై ఒక కాంగ్రెసు సభ్యుడు ప్రశ్నించగా ఆందోళన చెందవలసిన అగత్యం లేదని హోంమంత్రి శ్రీ షి॥ టి బాకో సమాధానమిచ్చారు

భారతీయ రైతుకు అమెరికన్ వ్యవసాయ పరికరం బహూకరణ

మద్రాసు మార్చి 5

ఇక్కడి జాతీయ వ్యవసాయ ప్రదర్శనలోని అమెరికన్ శాలను సందర్శించిన వారిలో 5 00 000వ వ్యక్తి శ్రీ ముత్తయ్య నాడార్ ఈ తిరునెల్వేలి రైతుకు నిన్న సాయంత్రం కొయ్య స్క్రేపరు (గుంటక)ను బహూకరించారు దీనిని ఎడ్లచేత లాగిస్తారు

47 సంవత్సరాల వయస్సుగల శ్రీ నాడార్ తలవని తలంపుగా వచ్చిన ఈ బహుమానానికి ఆశ్చర్యపడ్డారు. మా పొలంలో రెండు ఎకరాల మేర మెట్టపల్లాలుగా ఉండటంచే వదిలివేశాం ఈ పనిముట్టుతో దానిని చదునుచేసి ఎక్కువ పంటలు పండిస్తాను" అన్నారాయన

30 సంవత్సరాల వ్యవసాయ అనుభవంగల శ్రీ ముత్తయ్యకు ఆ వ్యవసాయ పనిముట్టును ఉపయోగించే కిటుకులు తెలియచేయటానికి ఆట్టే కాలం పటలేదు

తిరునెల్వేలికి 20 మైళ్ళ దూరంలో ఉన్న తన స్వగ్రామం కచినావైలకు తీసుకువెళ్ళి ఉత్తమ వ్యవసాయం కొనసాగించటానికి అది ఎంతో ఉపయోగంగా ఉంటుందని ఆయన భావిస్తున్నారు

తమ ప్రాంతంలో నేల చదును చేసేటందుకూ ఉపయోగించే పరికరానికీ ఆస్క్రేపరుకూ మౌలికంగా ఆట్టే తేడా లేకపోయినా దానిని చాలా అభివృద్ధి చేసి తయారు చేశారని ఆయన అన్నారు

దాని ప్రయోజనాలను గురించి ఆయన మాట్లాడుతూ ప్రస్తుతం ఉపయోగంలో ఉన్న పనిముట్టును లాగటానికి ఎడ్లు అలసిపోతున్నవనీ ఆస్క్రేపర్‌ను సునాయాసంగా లాగగలవనీ తెలియచేశారు తాను 5 ఎకరాలలో వరి పండిస్తున్నానని ఈ కొత్త పరికరంతో ఆ పొలాన్ని రెండు రోజుల్లోనే సాపు చేసి 5 రోజుల శ్రమ వృథా కాకుండా పొదుపు చేయవచ్చునని కూడా చెప్పారు చౌకవెలకు లభించే ఈ పనిముట్టు మూలిగా ఎంతో ఖర్చు కలిసివస్తుంది మేడిని క్రిందికి పైకి తిప్పటం వలన పల్లాలను పూడ్చవచ్చు మెరకలనుతీసివేయవచ్చు అందే మట్టిని సర్దటందుకు పేరే కూలీల అవసరం ఉండదు

నాను ఆ కొత్త పనిముట్టును ఉపయోగించటం చూసి, గ్రామంలోని వారందరూ అలాంటిది చేయించుకోవాలను కుంటారని చెప్పారు శ్రీ ముత్తయ్య నాడార్ తన ఊరులోని కమ్మరికి దానిని తేలికగా తయారు చేయగలడనీ కాని ఎలనిక కొయ్య ఇనుప ముక్కలు దొరకటం ఒక సమస్యకాదని చెప్పారు ఈ లోపుగా దానిని ఉపయోగించుకుంటామని తోటిరైతులు కోరితే తప్పకుండా ఇస్తానని కూడా ఆయన అన్నారు

వ్యవసాయ ప్రదర్శన చూసటందుకు శ్రీ ముత్తయ్య ప్రత్యేకంగా మద్రాసు వచ్చారు అమెరికన్ శాలలో ప్రదర్శించబడిన కోళ్ళ గూడునూ ఎద్దులు సులభంగా లాగగల బుల్-టంగ్ స్కూటరు రెండు-కర్రుల నాగలినీ చూసి ఎంతో మెచ్చుకొన్నారు

అమెరికన్ శాలను ఎడిచి వెళ్తూ ఆయన ఇలా అన్నారు 'పాతకాలపు రైతులు చూచి నేర్చుకోవలసిన వివిధ పనిముట్లనూ విషయాలను ఇందు ప్రదర్శించారు ఇది మా అవసరాలకు ఎంతో పనికి వస్తవి"

రాజకీయపార్టీల పట్టు

జనరల్ నేవిన్ సావధానస్థ వైఖరి

రంగూన్ మార్చి 5

దేశ రాజకీయ నాయకులతోను అల్ప సంఖ్యాక వర్గాల ప్రజలతోను కూడా సామరస్యాన్ని కుదుర్చుకోవాలని బర్మా సైనిక విప్లవమండలి దాని అధ్యక్షుడైన జనరల్ నేవిన్ కాంక్షిస్తున్నట్టు వ్యక్తమైనది

వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధులనూ జనరల్ నేవిన్ నిన్నటి రోజున కలుసుకొని సుమారు రెండున్నర గంటల సేపు ప్రస్తుత పరిస్థితి స్తైర్యంచారు

ఇండియా పరిణామ క్రమంపై సోషలిస్టు దేశాల ప్రభావం

అనివార్యమని తూర్పుజర్మనీ నాయకుని అభిప్రాయం

లీప్‌జిగ్ మార్చి 5

భారతదేశ రాజకీయ పరిణామక్రమంపై సోషలిస్టు దేశాలు నానాటికి పటిష్ఠం కావటం అదే సమయంలో సామ్రాజ్యవాద దేశాలు క్షీణిస్తుండటం "అనేదాని ప్రభావం సోకకమానదని తూర్పుజర్మనీ కమ్యూనిస్టు నాయకుడు వాల్టర్ (ఉల్‌బ్రైట్ నన్న ఇక్కడ ప్రకటించారు లీప్‌జిగ్ వాణిజ్య ప్రదర్శనలలోని ఇండియాస్టాలులో రఘువీర్‌దయాళ్‌తో ముచ్చటిస్తూ ఉల్‌బ్రైట్ పైవిధంగా అన్నారు

భారతదేశ పారిశ్రామికాభివృద్ధి కార్యక్రమం దృష్ట్యా సోషలిస్టు దేశాల నుంచి లభిస్తున్న సహాయం అత్యంత ప్రధానమైనదని ఆయన అన్నారు

నిన్నటికంటె నేడు రేపటికంటె ఇక ముందు ఇండియాపై విదేశాల ఒత్తిడి క్రమంగా తగ్గుతూ ఉండగలదని ఉల్‌బ్రైట్ అన్నారు

ఏడునూతుల కాల్పులపై న్యాయ విచారణ జరపాలి

ప్రభుత్వానికి కమ్యూనిస్టు నాయకుల అభ్యర్థన

హైదరాబాదు, మార్చి 5

చెన్నూరు నియోజకవర్గంలోని ఏడునూతుల గ్రామంలో గతనెల 25 వ తేదీ నాడు జరిగిన పోలీసు కాల్పులపై విచారణ జరిపించ వలసిందిగా రాష్ట్ర ఎగువ సభ ప్రతిపక్ష నాయకుడు శ్రీ మక్దుం మొహిద్దీన్ ప్రభుత్వాన్ని కోరుతూ నేడొక ప్రకటన చేసారు

పోలీసు స్టేషనుపై ప్రజలు దాడి చేయడంవలన కాల్పులు జరిగాయి అనడం తన్ను అభిప్రాయం ప్రజల్లో అట్టి అభిప్రాయం ఏమీలేదు పోలింగువద్ద డ్యూటీలో వున్న పోలీసు చేతనే యీ కాల్పు జరిగిందన్న విషయం గాయాలు తగిలిన ఆ చిన్న పిల్ల సుందర జరిగిన సంగతే అని తెలుపబడింది

శ్రీ మక్దూమ్ మున్నగువారు ఆ గ్రామంలో జరిగిన సంఘటన స్థలానికి వెళ్ళిచూచి పోలింగు సందర్భంలో ఒక్క ఏడునూతుల గ్రామంలో తప్ప దేశంలో మరెక్కడా కాల్పులు జరగలేదని మార్చి 2వ తేదీన ఆ గ్రామం వెళ్ళి మేము చూచాం చనిపోయిన వారి కుటుంబాలను దెబ్బలు తగిలిన వారిని కలుసుకున్నాం ఇంకా ఆ గ్రామంలోని యాభై మంది తో మాట్లాడాము వారంతా యీ దిగువ విధంగా చెప్పారు అని శ్రీ మక్దూం అన్నారు

'ఈ గ్రామంలో పోలింగు ప్రశాంతంగా జరుగుతూంది 1500 ఓట్లకు 1200 ఓట్లకు వేయడం సాయంకాలం 4 గంటలకు పూర్తి కావస్తున్న సమయంలో యీ కాల్పు జరిగింది దీన్ని బట్టి పోలింగు చాలాసరళంగా ప్రశాంతంగా జరిగిపోయిందని తెలుస్తోంది మధ్యాహ్నం 1 గంటకి పోలీసు పాసు యీ గ్రామంవచ్చింది ఎన్నికలలో ఎతి రాజారావుకి సహాయపడుతున్న చన్నబోయిన కొమరయ్యను ముంబ్రెయి పోలీసుస్టేషన్ సబ్ ఇన్‌స్పెక్టరు అరెస్టు చేసారు అతన్ని గ్రామం గుండా తీసుకువెళ్ళి ఆ సబ్ ఇన్‌స్పెక్టరే కొట్టారు మేము కొమరయ్యను కలుసుకొన్నాం అతని ఎడమ తొడమీదవున్న గాయం యిప్పటికి చూడవచ్చు పోలీసులు అతనిని తన్ని అక్కడ విడిచిపెట్టి వెళ్ళిపోయారు తర్వాత నెమ్మదిగా అతను గ్రామం చేరుకున్నాడు

సాయంకాలం 4 గంటలకి ఆ వ్యాన్ తిరిగి యీ గ్రామానికి వచ్చింది ఈ సారి వ్యాన్ పోలింగు స్టేషనుకు దగ్గరగా ఆగింది. కొమరయ్యను ఎందుకు అరెస్టు చేశారని, ఎందుకు కొట్టారని ప్రజలు ఆ సబ్ ఇన్‌స్పెక్టరును అడగ జొచ్చారు అంత వెంటనే పోలింగువద్ద డ్యూటీలో వున్న పోలీసు కాని స్టేబులు-అతను ముంబ్రే పోలీసు స్టేషనుకు సంబంధించిన వాడే-ఒకరి దగ్గరనుండి తుపాకీ తీసుకుని, అర్థం లేకుండా ప్రజలపై కాల్పాడు ఆ కాల్పుకి దూడిగామ రాజయ్య కుదురుపాక రామస్వామికి దెబ్బలు తగిలి, అక్కడే పడిపోయారు వారేగాక యింకో ముగ్గురికి కూడా గాయాలు తగిలాయి అందులో రాజయ్య చెల్లెలు పదకొండు సంవత్సరాల బాలిక కూడా వుంది ఆ పిల్లకు కాలుమీద ఏడు గాయాలు తగిలాయి లంబాడి బాషా అను వానికి మెడ ఎముకమీద గాయం తగిలింది

పైవాటిని బట్టి చూస్తే పోలీసులు వారి ఆత్మ సంరక్షణార్థమై యీ కాల్పులు జరిగినట్టు కనబడదు అందుకు అక్కడ దెబ్బలు తగిలిన పదకొండు సంవత్సరాల పిల్ల, ఆ సందర్భంలో వున్న ప్రజలు చెప్పే మాటలే ప్రత్యక్ష సత్యం ప్రజలు పోలీసులపై దాడి చేయడానికి చిన్న పిల్లలు తీసుకురారు ఆ పిల్లకి దెబ్బలు తగిలాయి ఆ పిల్ల సోదరుడు రాజయ్య అక్కడే చనిపోయాడు

ముంబ్రే పోలీసు స్టేషనుకు చెందిన కానిస్టేబుల్ దీని కంతటా కారణము" అని అందు పేర్కొనబడింది

ఇప్పుడు సబ్‌జిస్ట్రేటుగారు యీ విషయంలో కలుగజేసుకొని సేకరిస్తున్నట్టు ఆ గ్రామంలో తొమ్మిది మందివద్ద వివరాలు సేకరించినట్టు తెలుస్తోంది నీరు చచిపోయిన వారి కుటుంబాలను కలుసుకోలేదు ఇదంతా అయోమయంగా వుంది

Printed by K R Pattabhiram, B A for the Proprietors at the Deccan Chronicle Press 36 Sarojini Dev Road Secunderabad Managing Editor & Publisher K R Nandagopal, LMEE Editor Gora Sastri.

గంటకు రెండువేల కిలోమీటర్ల వేగంతో పయనించే విమానం

మాస్కో మార్చి 5

1970 నాటికల్లా సోవియట్ దేశపు ప్రయాణీకుల జెట్ విమానాలు గంటకు 2,000 కిలోమీటర్ల దొప్పున పయనిస్తూ ఉంటాయని విమానాల డిజైనరు వ్లాదిమీర్ మియషిస్చెట్ 'కోమ్సొమోల్స్కయా ప్రవ్దా'లో 'నేడు వ్రాస్తూ తెలియజేశారు ఈ వేగం ధ్వని వేగం కంటె అధికం

1980 నాటికల్లా సోవియట్ ప్రయాణీకులవిమానాలు గంటకు 2 500-3 000 కిలో మీటర్ల వేగంతో పయనిస్తుంటాయి ప్రతి రోజు సోవియట్ ప్రయాణీకుల విమానాలు 100 000 మంది ప్రయాణీకులను ఒక చోటునుండి మరొక చోటుకి చేరవేస్తాయి

ఇంగ్లీష్‌భాష లిపి సంస్కరణ

తొలి గ్రంథంగా బెర్నార్డ్‌షా రచన ప్రచురణ

లండన్ మార్చి 5

సంస్కరించిన 40 అక్షరాల ఇంగ్లీష్ లిపిలో బెర్నార్డ్‌షా గ్రంథం ఆండ్రోక్లిస్ అండ్ ది లయన్ బ్రిటన్‌లో వచ్చే ఆరునెలల కాలంలో వెలువడుతుంది కొత్త ఇంగ్లీష్ అక్షరాలను రూపొందించేందుకు బెర్నార్డ్‌షా చాలా కృషి చేశారు తన తరువాత ఇంగ్లీష్ లిపి పరిశోధనలను కొనసాగించేందుకు తన ఆస్తిలో కొంత వ్రాసి ఇచ్చారు "పాసెటిక్స్" నిపుణుల పోటీ జరిపి ఈ కొత్త లిపిని రూపొందించారు

ఇప్పుడు ప్రచురించుతున్న వా గ్రంథమును తక్కువ ధరకు అమ్ముతారు మామూలు ఇంగ్లీష్ అక్షరాలలో ఇతివృత్తం ఎడమచేతివైపు పుటలో ఉంటుంది కొత్త లిపిలో పారం కుడిచేతివైపు పుటలో వుంటుంది

లండన్ మార్చి 5

యీ సంవత్సరం దక్షిణ యింగ్లండులోని క్రికెట్ పాఠశాలల్ని సందర్శించడంలో పాల్గొనేందుకు కొలీషియాకు చెందిన 15 మంది క్రికెట్ అబ్బాయిల జట్టు దిఫాన్స్ అనే ది వస్తున్నది

ఇండస్ట్రియల్ సైకాలజీ గ్రంథావిష్కరణం

మద్రాసు, మార్చి 5

మద్రాసులోని అమెరికన్ కాన్సులేట్ జనరల్ డాక్టర్ థామస్ డబ్ల్యు సైమన్స్ ఇండస్ట్రియల్ సైకాలజీ (పారిశ్రామిక తత్వం)గురించి వ్రాసిన ఒక గ్రంథాన్ని ఇటీవల ఆవిష్కరిస్తూ ఈ పుస్తకం యజమానులకు కార్మిక నాయకులకు చాల ఉపయుక్తమైనదన్నారు పారిశ్రామిక నాయకులు తమ పనివారల విషయంలో నూతన దృష్టిని అలవరచుకోటానికి కార్మిక నాయకులు తమ సమస్యలను కొత్త దృక్పథంలో పరిశీలించటానికి ఈగ్రంథం తోడ్పడుతుందన్నారు డాక్టర్ సైమన్స్

యూనివర్సిటీ సెనేటు హాలులో జరిగిన ఈ ఆవిష్కరణ ఉత్సవానికి మద్రాసు యూనివర్సిటీ వైస్-ఛాన్సలర్ డాక్టర్ లక్ష్మణస్వామి మొదలియార్ అధ్యక్షతవహించారు ఈ గ్రంథం పేరు పేపర్సు ఆన్ ఇండస్ట్రియల్ సైకాలజీ సొసైటీ పసింపోజియమ్"

మద్రాసు సైకాలజీ సొసైటీ వారి తొలి ప్రచురణ ఇది

ఈ సంపుటిలో ప్రధాన చర్చనీయాంశం కార్మికుల సమస్యలు అయినప్పటికీ పని చేసేవాళ్ళను చేర్చుకోనే విషయంలోనూ ప్రేరణ సామర్థ్యం విషయాలలోనూ యజమానులకు కూడా ఇది అత్యంత ఉపయుక్తమైనదని అన్నారు డాక్టర్ సైమన్స్

ధికోత్పత్తికి ఆనిక విషయాలు కలిగిరావాలి ఈ సమస్యలన్నీ అతి సంక్లిష్టమైనవి కార్మికుడు ఎంత నిరక్షరకుడి అయినా అతడూ మానవుడే కార్మిక సమస్యల పక్రమ పరిష్కారానికి యిజమానులు పారిశ్రామిక తత్వాన్ని అలవరచుకోవాలి సిద్ధాంతాత్మక ఏర్పాటులద్వారా ఈసంక్లిష్టసమస్యను పరిష్కరించటానికి ఈగ్రంథంలో ఆచరణాత్మక మార్గాలు చూపించబడినవి అన్నారాయన

అయితే ఈ సంపుటిలో సిద్ధాంత సంబంధమైన విషయాలను గురించి నిపుణులకు పనికివచ్చే పార్శ్వములను గురించి మాత్రమే చర్చింపబడింది ఈ సిద్ధాంత పరిశీలనలో అధిక భాగం ఈ దేశాలలో పాశ్చాత్య పండితులు జరిపిన పరిశీలనలను ఆధారంగా చేసుకొని వ్రాయబడినది అన్నారు అయినా ప్రపంచంలో వివిధ దేశాల పరిస్థితుల మధ్య పెద్ద వ్యత్యాసమున్నదని నేను అనుకొను ఒక దేశంలో పరించె విధానాలు మరొక దేశంలో పూర్తిగా పనికి రావనిసే భావించకు మానవ కుటుంబాన్ని పరిశీలించినప్పుడు ఈ విషయం మరింత స్పష్టంగా అవసరం కాగలదు వివిధ దేశాలలో మానవ కుటుంబాల మధ్య బేధాల కంటే పోలికలే ఎక్కువ" అన్నారు డాక్టర్ సైమన్స్

ఇండియాలో పారిశ్రామిక తత్వం పేరిగే కొలదీ భారతీయ పారిశ్రామిక పండితులు భారతీయ పరిస్థితులను గ్రహించి పారిశ్రామిక సిద్ధాంతాలను ఈ పరిస్థితులకు అన్వయింప చేసి, పరిశీలించాలి, అన్నారాయన ఈ విషయంలో మద్రాసు సైకలాజికల్ సొసైటీ తగిన ప్రోత్సాహమిస్తున్నదని ఈ సంపుటి ప్రచురణ ఇందుకు చక్కని నిదర్శనమనీ చెప్పారు

ఈ సంపుటి ద్వారా ఇండియా పారిశ్రామిక తత్వంలో ప్రపంచ స్థాయిని సంతరించుకొన్నది అయితే ఇంతకు ముందుభారతీయ పారిశ్రామిక పండితులు ఈ రంగంలో పరిశీలన జరపలేదని కాదు దీని అర్థం. పారిశ్రామిక తత్వ పరిశీలనకు సంబంధించి ఈ నూతన పరిశీలనను ఇంత శీఘ్రంగా ఇండియా చేయగలగటం ఆశ్చర్యకరం

డాక్టర్ లక్ష్మణస్వామి మొదలియార్ తన అధ్యక్షోపన్యాసంలో ఇండస్ట్రియల్ సైకాలజీ అనేది పారిశ్రామిక సమస్యల పరిశీలనకు గాను పారిశ్రామిక అభివృద్ధి చెందిన దేశాలలో వాడేపది అన్నారు పారిశ్రామిక తత్వంపై జరిగే విద్యల్లోనిలో మానవ సంక్షేమానికి సంబంధించిన వివిధ సమస్యలు చర్చించబడగలవనే ఆ శాఖ వాన్ని డాక్టర్ మొదలియార్ వెల్లడించారు

ఎగుమతి దిగుమతులపై మొదలియార్ కమిటీ సిఫార్సులు

ప్రభుత్వ పరిశీలనలో ఉన్నట్టు అధికార ప్రకటన

న్యూఢిల్లీ, మార్చి 5

ప్రభుత్వ ఎగుమతి దిగుమతి విధానాల విషయాలలో రామస్వామి మొదలియార్ కమిటీ చేసిన సలహాలు పరిశీలన ఈ సలాహాలు త్వరలో ప్రభుత్వం చూచి తగిన నిర్ణయాలకి వస్తుందని కేంద్ర పారిశ్రామిక మంత్రి శ్రీ కె సి రెడ్డి తెలిపారు

త్వరలోనే సలహాసంఘంవారు ఇచ్చిన రిపోర్టును ప్రచురిస్తామని త్వరలోనే వాటి పర్యవసాన నిర్ణయాలను కూడ తెలుస్తామని మంత్రి చెప్పారు

ఇతర దేశాలతో వ్యాపార సంబంధాల గూర్చి జరపవలసిన వ్యాపార ఇబ్బందులను గూర్చి ఆలోచించడానికి గాను త్వరలోనే ప్లానింగు కమిషన్ సలహాదారుని యాజమాన్యమున కమిటీ ఒకదానిని వేయడం జరుగుతుందని శ్రీ రెడ్డి అన్నారు

కొలంబియా ఫెడరేషన్‌లో కటాంగా విలీనానికి యత్నం

రాయ్‌వెలన్‌స్కీతో షోంబే మంతనాలు జరుపుతున్నట్టు లండన్ పత్రికి వెల్లడి

లండన్ మార్చి 5

సర్ రాయ్ వెలన్‌స్కీ నాయకత్వాన ఉన్న రొడీషియా న్యాసాలాండ్ సమాఖ్యలో కటాంగా రాష్ట్రాన్ని విలీనం చేయాలని షంబే సర్వప్రయత్నాలూ ప్రయత్నిస్తున్నారని 'డైలీ టెలిగ్రాఫ్ పత్రిక సోమవారం ప్రకటించినది

ఆమితవాది పత్రిక విలేఖరి ఈ క్రింది వార్తను పంపాడు

ఈ విధంగా సంబంధాలను ఏర్పరుచుకోవాలని ప్రయత్నాలను గురించి సర్ రాయ్ వెలన్‌స్కీ లండన్ నుంచి సాలిస్‌బరీ విమానంలో మేమిరువురం కలసి పయనిస్తుండగా నాతో అన్నారు

'విలీనం విషయం చేరు షంబే చర్చిస్తునే ఉన్నాం ఇది సాధ్యంకావచ్చునని తలంపే ఐక్యరాజ్య సమితికి విపరీతంగా భయం కలిగిస్తున్నది అని వెలన్‌స్కీ అన్నట్టుగా అవిలేఖరి పేర్కొన్నాడు

కువైట్ విముక్తికై యాచన

ఇరాక్ ప్రభుత్వాధినేత జనరల్ కాసిం ప్రకటన

బాగ్దాద్ మార్చి 5

కువైట్‌ను విముక్తి చేయాలనే సంకల్పాన్ని ఇరాక్ ప్రభుత్వాధినేత జనరల్ కాసిం తిరిగి ప్రకటించారు

కువైట్‌లో సామ్రాజ్యవాది విశేషాలను నిర్మూలించాలన్న వేదనం తీసుకొనే చర్యలన్నిటికి లక్ష్యం అని జనరల్ కాసిం ఇద్దరు ఇరాక్ విలేఖరులతో జరిపిన గోష్ఠిలో అన్నట్టుగా బాగ్దాద్ రేడియో నేడు ప్రకటించింది 'మనం సక్రమమైన మార్గంలో ఉన్నాం ఎందుకువైట్‌ను తిరిగి పొందితాము మనం ఈ హక్కును అనుభవించకుండా పడంచంలోని శక్తి అడ్డుకోలేదు" అని కూడా కాసిం అన్నారు

సమైక్య ప్రతిపక్షం ఏర్పాటుకై సుందరయ్య ప్రయత్నం

హైదరాబాదు మార్చి 5

మొన్నటి ఎన్నికలలో గెలుపొందిన ఇండిపెండెంటు అసెంబ్లీ అభ్యర్థులందర్ని సమావేశపరచి, భవిష్యత్కార్యక్రమాలను గూర్చి చర్చించి కమ్యూనిస్టు అభ్యర్థులతోకలిసి, చెప్పుకోతగ్గ ప్రతిపక్షపార్టీని నెలకొల్పాలని ప్రతిపక్ష నాయకులు శ్రీ ఎ సుందరయ్య ప్రయత్నాలుచేస్తున్నారు

పై సమావేశం ప్రస్తుత అసెంబ్లీ ప్రారంభానికి రెండురోజులుముందుగా జరుగుతుందని అనుకుంటున్నారు

వందేమాతరం రామచంద్రరావు మిరహా ఏ యితర పార్టీలలో సంబంధంలేని ఇండిపెండెంటు అభ్యర్థులందరికి ఆహ్వానాలు పంపబడ్డాయిని తెలుస్తోంది

పంటను హెచ్చించే నీటిపారుదల కొత్త పద్ధతి

మాస్కో, మార్చి 5

సోవియట్ ప్రొఫెసర్ నికొలాయ్ పెళినోవ్ సూచించిన కొత్తరకం నీటి పారుదల పద్ధతిని అనుసరిస్తే పంట సూటికి వంద లేదా రెండువందల పాళ్లు పెరుగగలదని తెలుస్తున్నది

ప్రతి పదిరోజుల కొకసారి నీరు పెట్టటం పద్ధతి ప్రస్తుతం సోవియట్ దేశంలో ఉన్నది ఈ పద్ధతికి బదులుగా బాగా పేడిగా ఉన్న సమయంలో ప్రతి రోజూ స్వయం చలనక యంత్రాల ద్వారా మొక్కలపైన నీళ్లు చల్లుతూ ఉండటం మంచిది ప్రొఫెసర్ పెళినోవ్ అంటున్నారు తెయాకు, పత్తి, పొగాకు పంటల్లో యీ పద్ధతి బాగా ఉపయోగ పడుతుంది

సుదీర్ఘ పరిశోధనలు జరిపిన తర్వాత పెళినోవ్ యీ నిర్ణయానికి వచ్చ